# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 309 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, మంగళవారం 23-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




ఉపాధి హామీకి రామ్ రామ్..
50 రోజులకు మించి పని లేదు



మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేయాలో
జగన్‌కు పక్కా ప్లాన్ ఉంది: సజ్జల

## ఉక్రెయిన్‌పై పుతిన్ సంచలన ప్రకటన



వార్షిక మీడియా భేటీలో రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడి

# కొత్త బడ్జెట్‌కు త్వరలో ప్రతిపాదనలు

### ప్రస్తుత ఏడాది ఆదాయ లక్ష్యాల సాధన కష్టమేనా?
### మార్చికి రూ.2.60 లక్షల కోట్ల ఆదాయం!



హైదరాబాద్: వచ్చే ఆర్థిక సంవత్సరం(2026-27) బడ్జెట్ ప్రతిపాదనలపై రాష్ట్ర ఆర్థికశాఖ ద ృష్టి సారించింది. వచ్చే ఫిబ్రవరి లేదా మార్చిలో శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కొత్త బడ్జెట్‌కు ప్రతిపాదనలు పంపాలని అన్నిశాఖలకు త్వరలో ఉత్తర్వులు జారీకానున్నాయి. అవి అందిన తర్వాత శాఖల వారీగా మంత్రులు, కార్యదర్శులతో ఆర్థికశాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు జరిపి బడ్జెట్ కేటాయింపుల అంచనాలపై చర్చించనున్నారు. ప్రస్తుత ఏడాది పన్నుల ద్వారా రూ.1.75 లక్షల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని ఈ ఏడాది(2025-26) బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటివరకు రూ.లక్ష కోట్ల వరకు వచ్చినట్లు అంచనా. మార్చి నాటికి పన్నుల వసూళ్లు బాగా పుంజుకుంటాయని సీనియర్ అధికారులు తెలిపారు. మిగతా..2లో



## ‘కేసీఆర్ ఎలా ఉన్నారు?’..

- పార్లమెంట్‌లో ప్రధానితో భేటీ అయిన బీఆర్ఎస్ ఎంపీలు
- సిరిసిల్ల-కోరుట్ల జాతీయ రహదారి విస్తరణపై వినతిపత్రం
- ప్రధాని ఆసక్తిపై రాజకీయ వర్గాల్లో మొదలైన చర్చ



## 27 లేదా 28 నుంచి అసెంబ్లీ సమావేశాలు?

మూడు రోజులపాటు సమావేశాలు జరిగే అవకాశం

7 ఆర్డినెన్స్‌ల స్థానంలో బిల్లులు ప్రవేశపెట్టనున్న సర్కారు

జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలు ఎలా?

అన్ని రాజకీయ పక్షాల నుంచి అభిప్రాయాల కోసం చర్చ

హైదరాబాద్: ఈనెల 27 లేదా 28వ తేదీన అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం. ఈ సమావేశాలను మూడు రోజులపాటు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలి సింది. ఇందుకోసం సీఎం అధ్యక్షతన ఈనెల 22న అనధికారిక మంత్రివర్గ సమావేశం జరగనున్నట్లు తెలిసింది. సచివాలయంలో మధ్యాహ్నం జరిగే ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల తేదీలను ప్రకటించడంతోపాటు ఎన్ని రోజులు నిర్వహించాలన్న అంశంపై కూడా స్పష్టతనివ్వను న్నట్లు సమాచారం. మిగతా..2లో

### సహజీవనంపై హైకోర్టు కీలక తీర్పు..
## ఎవరికి ఓకే? ఎవరికి కాదు?



సహజీవనంపై అలహాబాద్ హైకోర్టు రెండు కీలక తీర్పులు
అవివాహిత మేజర్లు కలిసి జీవించడం నేరం కాదన్న న్యాయస్థానం
విడాకులు తీసుకోకుండా సహజీవనం చేస్తే చట్టవిరుద్ధమని స్పష్టీకరణ

## 11.49 కోట్ల మందిలో 1.71 కోట్ల పేర్లు తొలగింపు




తమిళనాడు, గుజరాత్ ముసాయిదా
ఓటరు జాబితాపై ఈసీ వెల్లడి

# లక్ష్యం చేరాలంటే వచ్చే మూడు నెలలు కీలకం

### రాష్ట్ర సొంత రాబడి రూ.67,235 కోట్లు
### కిందటి ఆర్థిక సంవత్సరం కన్నా 4% అదనం



అమరావతి: రాష్ట్ర సొంత రాబడి ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబరు 10 వరకు రూ.67,235 కోట్లుగా నమోదైంది. లక్ష్యం రూ.1,34,208 కోట్లలో ఎనిమిది నెలల కాలానికి దాదాపు సగం సాధించినట్లయింది. ప్రస్తుతం డిసెంబరు నెల చివరికి వచ్చింది. ఈ నెల పూర్తయితే మూడు త్రైమాసికాలు ముగిసినట్లే. జనవరి నుంచి మార్చి వరకు చివరి త్రైమాసికంలో సొంత రాబడులు పెరిగేలా చూడాలని ఆర్థిక శాఖ అధికారులు జిల్లా యంత్రాంగాలకు నిర్దేశిస్తున్నారు. ఏ జిల్లాలో ఏ విభాగం నుంచి ఎంత ఆదాయం వచ్చింది.. గతంలో ఎంత ఉంది.. ఎక్కడ నుంచి అధిక ఆదాయం రాబట్టే ఆస్కారం ఉంది.. మిగతా..2లో

## ‘వైనాట్ 175’ అన్నారు... ‘టీమ్ 11’కే పరిమితం అయ్యారు!

- మంగళగిరితో పోటీ... ఎమ్మెల్యే సవాల్‌ను స్వీకరిస్తున్నా
- మంగళగిరితో పోటీ పడతామన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సవాల్ స్వీకరించిన లోకేశ్
- కష్టకాలంలో అండగా నిలిచిన ఆదిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటా
- ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటోంది
- జగన్ బెదిరింపులకు భయపడేది లేదు



అమరావతి: అభివ ృద్ధిలో, పార్టీ బలోపేతం చేసే విషయంలో మంగళగిరి నియోజకవర్గంతో పోటీ పడతామంటూ రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేసిన సవాల్‌ను తాను మనసూర్తిగా స్వీకరిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ప్రేమతో ప్రజల మనసులను గెలుచుకుంటూ, మిగతా..2లో



### అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ..
## రాష్ట్రాభివృద్ధి, రాజకీయాలపై చర్చ

రాష్ట్రంలోని ప్రాజెక్టుల పురోగతి, పెట్టుబడులపై వివరణ

జగన్ పాలనతో దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి

తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురి మధ్య చర్చలు మిగతా..2లో



## సంప్రదాయ వైద్యానికి సముచిత స్థానం దక్కాలి

- శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలవాల్సి ఉంది
- సైన్స్ ద్వారా నమ్మకాన్ని పెంచుకోవాలి. మరింతగా ప్రజాబాహుళ్యంలోకి వెళ్లాలి’
- లైఫ్‌స్టయిల్ విధానాలకు మాత్రమే సంప్రదాయ వైద్య పరిమితమనే నమ్మకం ఒకప్పుడు ఉండేది




## హైదరాబాద్‌లో మారనున్న 3 వేల కాలనీల చిరునామాలు!

- జీహెచ్ఎంసీలో 27 శివారు పురపాలికల విలీనం
- 2053 చదరపు కిలోమీటర్లకు పెరిగిన గ్రేటర్ పరిధి
- డివిజన్ల పునర్విభజనపై త్వరలో తుది గెజిట్ విడుదల
- 2027 జనాభా లెక్కల తర్వాత మరోసారి పునర్విభజన అవకాశం

## ఈసారి బడ్జెట్‌ను ఆదివారం ప్రవేశపెట్టనున్న సీతారామన్!



ఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈసారి బడ్జెట్‌ను ఏ రోజు పార్లమెంటులో ప్రవేశపెడతారన్నది ఆసక్తికరంగా మారింది. 2017 నుంచి కేంద్ర ప్రభుత్వం సాధారణ బడ్జెట్‌ను ఏటా ఫిబ్రవరి 1న ప్రవేశపెడుతోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1- ఆదివారం. ఆనవాయితీని కొనసాగించాలనుకుంటే సీతారామన్ 2026-27 బడ్జెట్‌ను అదే రోజు పార్లమెంటు ముందుకు తీసుకొస్తారు. అది జరిగే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. దీనిపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజును ప్రశ్నించగా.. “ఇలాంటి నిర?యాలను పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ తగిన సమయంలో తీసుకుంటుంది” అని బదులిచ్చారు. 2017కు ముందు- ఏటా ఫిబ్రవరి చివరి రోజున జనరల్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టేవారు. ఇప్పటివరకూ కొవిడ్ మహమ్మారి విజ ృంభణ వంటి కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లోనే పార్లమెంటు ఆదివారం సమావేశమైంది.

అఖండ భూమి



# 'వైనాట్ 175' అన్నారు...'టీమ్ 11'కే పరిమితం అయ్యారు!

మొదటి పేజి తరువాయి

వారితో మమేకమై ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. రాజమండ్రిలోని చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన రాజమండ్రి పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతల సమన్వయ సమావేశంలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన ఆదిరెడ్డి కుటుంబాన్ని జీవితంలో మర్చిపోలేనని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. "చంద్రబాబు గారిని 53 రోజుల పాటు అక్రమంగా ఇదే రాజమండ్రి జైలులో బంధించినప్పుడు ఆదిరెడ్డి కుటుంబం మాకు అండగా నిలిచింది. శాసనసభలో నా తల్లిని అవమానించినట్లే, ఆదిరెడ్డి భవానీ గారిని కూడా అవమానించారు. ఎన్నో ఇబ్బందులు పెట్టినా, జై తెలుగుదేశం నినాదానికే ఆ కుటుంబం కట్టుబడింది. నాడు, నేడు, ఎప్పుడూ టీడీపీ కూడా ఆదిరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తుంది" అని లోకేశ్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును తన కుటుంబ సభ్యుడిలా భావిస్తానని ఆయన స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం ప్రతి హామీని నిలబెట్టుకుంది

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుందని లోకేష్ తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు, తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పింఛను అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గుర్తుచేశారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి హామీలను అమలు చేస్తున్నామని వివరించారు. 150 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేసి 16 వేల ఉపాధ్యాయ పోస్టులు, 6 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశామని చెప్పారు. "ఏపీకి బ్రాండ్ చంద్రబాబు నాయుడు గారే. ఆయన నాయకత్వం వల్లే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలివస్తున్నాయి," అని అన్నారు.

'వైనాట్ 175' అన్నారు... ఇప్పుడు 'టీమ్ 11'కే పరిమితం అయ్యారు!

రాష్ట్రంలో ఓ సైకో ఇంకా అరెస్టులు చేస్తానని బెదిరిస్తున్నాడని, అలాంటి బెదిరింపులకు భయపడేది లేదని లోకేశ్ పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. "53 రోజులు మా నాయకుడిని జైల్లో పెట్టి ఏం సాధించారు? మీ కంటే ముందు చాలా మంది పెద్ద మాటలు మాట్లాడారు, వారి పరిస్థితి ఏమైందో గుర్తుంచుకోవాలి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదు" అని హెచ్చరించారు. 'వై నాట్ 175' అన్నవారు ఇప్పుడు 'టీమ్ 11'కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు.తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుందని, పార్టీని ఎవరూ ఏమీ చేయలేరని అన్నారు. కుప్పం, హిందూపురంలాగే రాజమండ్రిని కూడా టీడీపీకి కంచుకోటగా మార్చాలని, చరిత్ర సృష్టించాలన్నా, తిరగరాయాలన్నా అది టీడీపీతోనే సాధ్యమని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# 11.49 కోట్ల మందిలో 1.71 కోట్ల పేర్లు తొలగింపు

న్యూఢిల్లీ: తమిళనాడు, గుజరాత్‌లలో ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనంతరం 1.71 కోట్ల ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో లేవని ఎన్నికల కమిషన్ తెలిపింది. రెండు రాష్ట్రాల్లో కలిపి మొత్తం ఓటర్లు 11.49 కోట్లు కాగా, వీరిలో 9.78 కోట్ల మంది పేర్లు తాజాగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాలో ఉన్నాయని శుక్రవారం ఈసీ వివరించింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన తమిళనాడులో మొత్తం ఓటర్లు 6.41 కోట్ల మంది కాగా, 84.81 శాతం మంది అంటే, 5.43 కోట్ల మంది బూత్ లెవెల్ అధికారులకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేశారని తెలిపింది. మిగతా సుమారు 97.37 లక్షల పేర్లు తొలగింపునకు గురయ్యాయంది. అదేవిధంగా, గుజరాత్‌లో మొత్తం ఓటర్లు 5.08 కోట్ల మంది కాగా, 85.50 శాతం మంది, 4.34 కోట్ల మంది ఎన్యుమరేషన్ ఫాంలు అందజేసినట్లు ఈసీ వివరించింది. మిగతా 73.74 లక్షల మంది పేర్లు ఓటరు జాబితా ముసాయిదా నుంచి తొలగింపునకు గురయ్యాయని తెలిపింది. 2026 జనవరి 18వ తేదీ వరకు ఓటర్లు తమ అభ్యంతరాలను తెలిపేందుకు అవకాశం ఉందని పేర్కొంది. ఫిబ్రవరి 10వ తేదీ వరకు వీటిని పరిశీలిస్తారంది. ఎస్ఐఆర్ కొనసాగుతున్న పశ్చిమబెంగాల్, రాజస్తాన్, గోవా, పుదుచ్చేరి, లక్షద్వీప్‌లలో ఈ నెల 16వ తేదీన ముసాయిదా జాబితా ప్రకటిస్తామంది. ఇక్కడ మొత్తం 12.32 కోట్ల మంది ఓటర్లు ముసాయిదాలో తమ పేర్లు ఉన్నాయోలేదో చూసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ఓటర్లు ముసాయిదా ఓటరు జాబితాను http://ceo. gujarat.gov.in అనే వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని తెలిపింది.

# కొత్త బడ్జెట్‌కు త్వరలో ప్రతిపాదనలు

మొదటి పేజి తరువాయి

మార్చికి రూ.2.60 లక్షల కోట్ల ఆదాయం!

గతేడాదికన్నా 10 శాతం అదనంగా పన్నుల ఆదాయం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తెలుస్తోంది. 2024-25 బడ్జెట్‌లో పన్నుల ద్వారా రూ.1.64 లక్షల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని లక్ష్యాన్ని పెట్టుకోగా చివరికి రూ.1.40 లక్షల కోట్లు వచ్చింది. ఈ ఏడాది కూడా రూ.లక్షన్నర కోట్లు రావచ్చని అధికార వర్గాలు తెలియజేస్తున్నాయి. వచ్చే ఏడాది బడ్జెట్‌కు పన్నుల ద్వారా ఆదాయ లక్ష్యాలను ప్రభుత్వం మరింత పెంచుతుందా లేక రూ.1.75 లక్షల కోట్లకే పరిమితం చేస్తుందా అనేది పన్నుల వసూళ్ల శాఖలు ఇచ్చే ప్రతిపాదనలను బట్టి తేలనుంది. గ్లోబల్ సమిట్, మూసీ పునరుజ్జీవం, ప్రాంతీయ వలయ రహదారి(ఆర్‌ఆర్‌ఆర్) వంటి వాటితో ప్రధానంగా వచ్చే ఏడాది రియల్ ఎస్టేట్ రంగం మరింత పుంజుకుంటుందని రిజిస్ట్రేషన్లపై ఆదాయం బాగా పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుత ఏడాది పన్నేతర ఆదాయం, కేంద్రం నుంచి గ్రాంట్లు కలిపి రూ.53 వేల కోట్లకు పైగా రావచ్చని బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది. కానీ ఇప్పటివరకు రూ.11 వేల కోట్లలోపే వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కొత్త బడ్జెట్‌లో వీటిని మరింత పెంచాలా లేదా ఇదే స్థాయిలో కొనసాగించాలా అనే చర్చ సాగుతోంది. అన్నిశాఖల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానిస్తామని, అవి అందిన తర్వాత ఆదాయ లక్ష్యాల అంచనాల్లో మార్పులుంటాయని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది బడ్జెట్ అంచనాల ప్రకారం రూ.2.84 లక్షల కోట్ల ఆదాయం రావాలి. కానీ మార్చి నాటికి ఇది రూ.2.60 లక్షల కోట్లకు పరిమితం కావచ్చని, దీన్ని బట్టి కొత్త బడ్జెట్ ప్రతిపాదనలుంటాయని అధికారులు తెలిపారు.

# ఉక్రెయిన్‌పై పుతిన్ సంచలన ప్రకటన

మాస్కో: ఉక్రెయిన్‌లో ఆశించిన సైనిక లక్ష్యాలను సాధిస్తామన్న నమ్మకం తనకు ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం రష్యా బలగాలు యుద్ధక్షేత్రంలో ముందుకు సాగుతున్నాయని ఆయన ప్రకటించారు. ఇప్పటికే వ్యూహాత్మకంగా పైచేయి సాధించాయని, ఈ ఏడాది చివరి నాటికి మరిన్ని ప్రాంతాలను కైవసం చేసుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు. ఉక్రెయిన్‌పైకి దండెత్తి దాదాపు నాలుగేళ్లవుతున్న సందరరేగా ఆయనీ వ్యాఖ్యలు చేశారు. ఆయన వార్షిక మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందరరేగా ఆయన దేశ వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్‌కాల్స్‌కు సైతం నేరుగా లైవ్‌లో సమాధానాలిచ్చారు. ఒకవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ యుద్ధానికి ముగింపు పలికేలా తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్న వేళ పుతిన్ ఏం మాట్లాడుతారా అని పరిశీలకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2022 ఆరంభంలో పెద్ద ఎత్తున దండెత్తి వచ్చిన రష్యా బలగాలను చాలా చిన్నదైన ఉక్రెయిన్ ఆర్మీ సమర్థంగా తిప్పికొట్టగలిగినప్పటికీ, రాన్రానూ అత్యంత భారీ రష్యా ఆర్మీ, అధునాతన ఆయుధ సంపత్తి ముందు తలొంచక తప్పలేదు. రష్యా బలగాలు యుద్ధ క్షేత్రంలో మెరుపు వేగంతో చొచ్చుకుపోలేకున్నా, క్రమంగా పైచేయి సాధిస్తూ ముందుకు సాగుతున్నాయి. దీనిపై పుతిన్ మాట్లాడుతూ.. 'మా బలగాలు యుద్ధక్షేత్రమంతటా ముందుకు వెళ్తున్నాయి. ఒక్కో చోట వేగంగా, మరోచోట నెమ్మదిగా వెళ్తున్నాయి. మొత్తమ్మీద శత్రువు వెనక్కి మరలుతున్నాడు'అని పేర్కొన్నారు. ఈ సంక్షోభానికి మూల కారణాలను పరిష్కరించేందుకు శాంతియుతమైన ఒప్పందం కోసం తాము సిద్ధంగా ఉన్నామన్నారు. స్తంభింపజేసిన రష్యా ఆస్తుల్ని విక్రయించి, ఆ సొమ్మును ఉక్రెయిన్‌కు సాయంగా ఇవ్వాలంటూ పశ్చిమదేశాలు చేస్తున్న ప్రయత్నాలను పుతిన్ తప్పుబట్టారు. దీనిని పశ్చిమ దేశాలు సాగిస్తున్న దోపిడీగా అభివరి?ంచారు. యూరోజోన్‌పై వ్యాపార, పారిశ్రామికవేత్తలపై విశ్వాసాన్ని దెబ్బతీస్తుందన్నారు.

ఉక్రెయిన్‌కు 90 బిలియన్ యూరోల సాయం

ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్‌కు సైనిక, ఆర్థిక అవసరాల కోసం వడ్డీలేని రుణాన్ని అందించడానికి యురోపియన్ యూనియన్ (ఈయూ) నాయకులు అంగీకరించారు. 2026%--%27 సంవత్సరానికి ఉక్రెయిన్‌కు 90 బిలియన్ యూరోల సాయం చేసేందుకు ఈయూ కట్టుబడి ఉందని కౌన్సిల్ అధ్మయక్షుడు ఆంటోనియో కోస్టా తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌లో వెల్లడించారు. ఈ ఒప్పందానికి రావడానికి ఈయూ నాయకులు తీవ్రంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ.. ఈయూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. దేశం ముందున్న బడ్జెట్ లోటును ఇది పూడుస్తుందని, తమ దేశ రక్షణను బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు.

# లక్ష్యం చేరాలంటే వచ్చే మూడు నెలలు కీలకం

మొదటి పేజి తరువాయి

అనే అంశాలను ఆర్థిక శాఖ అధికారులు కలెక్టర్లకు అందుబాటులో ఉంచారు. ఆర్థిక సంవత్సరంలో ప్రతి మూడు నెలలను ఒక సమీక్షగా తీసుకుంటారు. మొత్తం నాలుగు త్రైమాసికాలుగా విశ్లేషిస్తారు. తొలి రెండు త్రైమాసికాల్లో రాష్ట్ర రాబడి కిందటి ఏడాది కన్నా అధికంగానే ఉందని పేర్కొంటున్నారు. నవంబరులో జీఎస్టీ 2.0 ప్రభావం కొంతమేర పడి ఆ వసూళ్లలో 2% మేర తగ్గుదల కనిపించింది. డిసెంబరు ప్రారంభం వరకు ఉన్న లెక్కల ప్రకారం.. గనులు, భూగర్భవనరులు మినహా మిగిలిన అన్ని శాఖల నుంచి రాబడి ఆశించినట్లుగా ఉందని విశ్లేషించారు. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల ఆదాయం ఆశించిన దానికన్నా ఎక్కువ ఉంది. నవంబరు నెలాఖరు వరకు అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం లక్ష్యంతో పోలిస్తే 110% మేర రాబడులు సాధ్యమయ్యాయి.

రిజిస్ట్రేషన్ల రాబడి భేష్

రిజిస్ట్రేషన్ల రాబడి లక్ష్యం కన్నా అధికంగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి నవంబరు నెలాఖరు వరకు రూ.6,508.16 కోట్లు లక్ష్యం కాగా రూ.7,194.33 కోట్లు సాధించింది. కిందటి ఏడాది ఇదే సమయానికి అది రూ.5,465.79 కోట్లు మాత్రమే. మొత్తంగా 31.62% ఆదాయం కిందటి ఏడాది కన్నా అధికంగా లభించింది. రవాణా రంగంలో నవంబరు నెలాఖరు వరకు రూ.3,197.61 కోట్ల రాబడి దక్కింది. కిందటి ఏడాది ఇదే సమయానికి రూ.3,060.49 కోట్లే. అదనంగా 4.48% మేర సాధించారు. అటవీ శాఖ నుంచి అధిక ఆదాయం ఆశించినా వచ్చింది స్వల్పమే.. రూ.400 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం కాగా, కేవలం రూ.38.628 కోట్లు మాత్రమే దక్కింది. ఎర్రచందనం వేలం ద్వారా పెద్ద మొత్తంలో ఆదాయం ఆశించినా.. అందుకు వీలు చిక్కలేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత రాబడి లక్ష్యం: 1,34,208 కోట్లు, ప్రస్తుతం సాధించింది: 67,235 కోట్లు, ఇంకా సాధించాల్సింది: 66,973 కోట్లు, 2024-25 డిసెంబరు 10 వరకు వచ్చింది: 64,688 కోట్లు.

# 27 లేదా 28 నుంచి అసెంబ్లీ సమావేశాలు?

అలాగే జిల్లా పరిషత్ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలన్న అంశంతోపాటు, బీసీ రిజర్వేషన్ల అంశంపై మరోసారి చర్చించనున్నట్లు అధికారవర్గాల సమాచారం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఎలా అమలు చేయాలన్న దానిపై మరోసారి అసెంబ్లీలో చర్చించి.. అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెబుతున్నారు. 42 శాతం రిజర్వేషన్ల అంశం ఇప్పటికే న్యాయస్థానం పరిధిలో ఉన్నందున, తీర్పు వచ్చేవరకు వేచి ఉండటమా..? లేక రాజకీయ పార్టీల నిర్ణయం తీసుకుని జెడ్పీ ఎన్నికల్లో ముందుకు వెళ్లడమా అనే దానిపై చర్చించనున్నారు. కాగా, గత అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత తెచ్చిన మొత్తం ఏడు ఆర్డినెన్స్‌ల స్థానంలో అసెంబ్లీలో ఆయా బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. అందులో రెండు జీహెచ్ఎంసీ చట్ట సవరణలు, అలాగే మున్సిపాలిటీల చట్ట సవరణ, ప్రభుత్వ ఉద్యోగుల నియామకం.. వేతనాల చట్ట సవరణ, కాంట్రాక్టు, పార్ట్‌టైమ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సంబంధించిన సవరణ బిల్లు, తెలంగాణ గూడ్స్ అండ్ సర్వీసెస్ బిల్లు, ప్రైవేట్ యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లులను అసెంబ్లీలో చర్చించి ఆమోదించనున్నారు. ప్రభుత్వం తాజాగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల పాలక మండళ్లను రద్దు చేసిన నేపథ్యంలో సోమవారం జరిగే అనధికార మంత్రివర్గ సమావేశంలో వీటికి ఎన్నికల నిర్వహణపై కూడా చర్చించనున్నట్లు తెలిసింది.

## కర్ణాటకలో విందు రాజకీయాలు..

# ఒకే రోజు రెండు చోట్ల భేటీ

బెళగావి,: బెళగావిలోని ప్రజా పనుల శాఖ మంత్రి సతీశ్ నివాసంలో గురువారం రాత్రి సీనియర్ మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు కొందరు పాల్గొన్న విందు సమావేశానికి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హాజరు కావడంతో రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై మళ్లీ ఊహాగానాలు జోరందుకున్నాయి. ఈ విందు సమావేశంలో సీనియర్ మంత్రులు పరమేశ్వర, మహదేవప్ప, జమీర్ అహ్మద్ ఖాన్, ఎంసీ సుధాకర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే ఏఎస్ పొన్నన్న తదితరులు పాల్గొన్నట్లు తెలిసింది. విందులో పాల్గొన్న వారంతా సిద్ధరామయ్యకు పార్టీలో అత్యంత సన్నిహితులుగా పేరు పొందారు. ముఖ్యమంత్రి న్యాయ సలహాదారు, ఎమ్మెల్యే ఏఎస్ పొన్నన్న విలేకరుల వద్ద స్పందిస్తూ ఇది చాలా సాధారణ సమావేశమేనని చెప్పారు. అయితే ఈ విందు సమావేశం తర్వాత అదే రోజు రాత్రి బెళగావిలోని ఓ హోటల్‌లో మరో సమావేశం జరగడం విశేషం. జార్కిహోళి ఆతిథ్యమిచ్చిన ఈ విందు సమావేశంలో 30 మందికిపైగా భావ సారూప్యం ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి సిద్ధరామయ్య హాజరు కానప్పటికీ ఆయన కుమారుడు, ఎమ్మెల్సీ యతీంద్రతోపాటు మరో విధేయుడు ఎమ్మెల్యే కేఎన్ రాజన్న పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మార్పు జరగవచ్చని ఊహాగానాలు సాగుతున్న నేపథ్యంలో వరుసగా రెండు విందు సమావేశాలు జరగడం చర్చనీయాంశంగా మారింది.

సీఎంగా నేనే కొనసాగుతా: సిద్ధూ

తనకు, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు మధ్య రెండున్నరేండ్ల అధికార పంపకం ఒప్పందం ఉన్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారం తోసిపుచ్చారు. ముఖ్యమంత్రిగా తానే ఐదేండ్ల పాటు కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు.

సీఎంకు, నాకూ మధ్య అవగాహన: డీకేఎస్

రాష్ట్రంలో నాయకత్వం మార్పుపై సూటిగా జవాబివ్వడానికి నిరాకరించిన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కాంగ్రెస్ అధిషా'నం జోక్యంతో తాను, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఓ అవగాహనకు వచ్చామని, తామిద్దరం దానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. పార్టీ హైకమాండ్ నిర?యం మేరకు సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ఉన్నారని, ఆయన పదవీకాలంపై తాను ఎన్నడూ ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదని డీకేఎస్ స్పష్టం చేశారు.

# ఆర్థిక పరిస్థితులపై ఆర్బీఐ చర్చ

హైదరాబాద్, డిసెంబర్ 19: దేశ, విదేశీ ఆర్థిక పరిస్థితులపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కేంద్ర బోర్డు చర్చించింది. ఇక్కడ ఆర్బీఐ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల 620వ సమావేశం జరిగింది. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో ఈ మీటింగ్ నడిచింది. ఈ సందరరేగా ప్రస్తుతం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న ఆర్థిక విపత్కర పరిస్థితులు, సవాళ్లపై చర్చ చేపట్టారు. అలాగే కొన్ని సెంట్రల్ ఆఫీస్ విభాగాల కార్యకలాపాలు, గత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను దేశీయ బ్యాంకింగ్ ప్రగతి, తీరుతెన్నుల డ్రాఫ్ట్ రిపోర్టును సమీక్షించారు. కాగా, బ్యాంకుల కోసం రిస్క్ ఆధారిత డిపాజిట్ ఇన్సూరెన్స్ విధివిధానాలను బోర్డు ఆమోదించినట్టు ఆర్బీఐ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశానికి ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్లు టీ రవి శంకర్, స్వామినాథన్ జే, పూనమ్ గుప్తా, శిరీష్ చంద్ర ముర్ము హాజరయ్యారు. సెంట్రల్ బోర్డు డైరెక్టర్లుగా ఉన్న ఆర్థిక సేవల శాఖ కార్యదర్శి నాగరాజు మద్దిరాల, సతీష్ కే మరాటే, రేవతి అయ్యర్, పంకజ్ రమణ్‌భాయ్ పటేల్, రవీంద్ర హెచ్ ధోలాకియాలు హాజరయ్యారు.

## తిరుమల పరకామణి కేసు..

# హైకోర్టు కీలక సూచనలు

తిరుపతి: తిరుమల శ్రీ వేంకటేశ్వర ఆలయంలోని పరకామణి (కానుకల లెక్కింపు) విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశించింది. కానుకల లెక్కింపులో అవినీతి, చోరీలు, నిధుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అత్యాధునిక యంత్రాలను ఉపయోగించి మానవ ప్రమేయాన్ని తగ్గించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. పరకామణిలో సంస్కరణలను రెండు దశల్లో చేపట్టాలని హైకోర్టు నిర్దేశించింది. తక్షణ చర్యల్లో భాగంగా హుండీల సీలింగ్, రవాణా, లెక్కింపు ప్రక్రియల్లో భద్రతాపరమైన మార్పులపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఇక శాశ్వత ప్రణాళికలో భాగంగా కానుకల వర్గీకరణ, విదేశీ కరెన్సీ గుర్తింపు, విలువైన లోహాలు, రాళ్లను వేరు చేయడం కోసం ఏఐ ఆధారిత సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. ఇందుకోసం సాంకేతిక నిపుణులను నియమించుకోవాలని, అవసరమైతే ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులైన నిపుణుల సహాయం తీసుకోవాలని పేర్కొంది. ఈ శాశ్వత ప్రణాళికపై ఎనిమిది వారాల్లోపు ముసాయిదాను కోర్టుకు సమర్పించాలని గడువు విధించింది. భక్తులు హుండీలో సమర్పించే కానుకలు వారి విశ్వాసానికి ప్రతీక అని, వాటిని కాపాడాల్సిన నైతిక, ధార్మిక బాధ్యత టీటీడీ ధర్మకర్తల మండలిపై ఉందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

## గాజాలో శాంతి దళాలు..

# పాకిస్థాన్ నిర్ణయాన్ని స్వాగతించిన అమెరికా

ఢిల్లీ: గాజాలో యుద్ధం ముగిసిన తర్వాత శాంతిభద్రతల పరిరక్షణకు అంతర్జాతీయ స్థిరీకరణ దళాన్ని ఏర్పాటు చేసేందుకు అమెరికా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ దళంలో భాగస్వామి అయ్యేందుకు పాకిస్థాన్ సుముఖత వ్యక్తం చేయడంపై అమెరికా కృతజ్ఞతలు తెలిపింది. ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నందుకు పాకిస్థాన్‌కు ఎంతో రుణపడి ఉంటామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయంపై పాకిస్థాన్‌తో పాటు ఇతర దేశాలతో చర్చలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయని తెలిపారు. "ఈ దళంలో చేరాలనుకుంటున్న దేశాలు, వాటి విధివిధానాలు, నిధుల సమీకరణ, అధికార పరిధి వంటి అంశాలపై స్పష్టత కోరుతున్నాయి. ఈ విషయాలపై మేము వారికి పూర్తి వివరాలు అందించాల్సి ఉంది" అని రూబియో వివరించారు.

## ఉపాధి హామీకి రామ్ రామ్.. 50 రోజులకు మించి పని లేదు

మహాత్మా గాంధీ పేరును తొలగించి జీ రాంజీ పేరుతో ఉపాధి హామీకి రామ్ రామ్ చెబుతోందని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క విమర్శించారు.అణగారిన వర్గాలపై జరుగుతున్న ఈ దాడిని కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించదని, కూలీల ఉపాధి హక్కును కాపాడుకునేందుకు కలసి కట్టుగా పోరాడుతామని, రాజకీయాలకు అతీతంగా అందరూ ఉపాధి హామీ పరిరక్షణ పోరాటంలో పాలుపంచుకోవాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలను నిరసిస్తూ ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క విజ్ఞప్తి చేశారు. నిరసన కార్యక్రమాల్లో కార్మికులు, కర్షకులు, కూలీలు, సర్పంచులు, ప్రజాస్వామ్యవాదులు ప్రగతిశీల శక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో ఆమె పిలుపునిచ్చారు.

## మళ్లీ అధికారంలోకి వస్తే

## ఏం చేయాలో జగన్‌కు పక్కా ప్లాన్ ఉంది: సజ్జల

వైసీపీ అధినేత జగన్ తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఎంత మేలు చేయాలో అంతా చేశారని, మళ్లీ అధికారంలోకి రాగానే చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ఆయనకు స్పష్టమైన ప్రణాళిక ఉందని ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లిలో జరిగిన జగన్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, అనంతరం మీడియాతో మాట్లాడారు.అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలు జగన్ వెంటే ఉంటారని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. "ప్రజలకు మేలు చేసేది జగన్ ఒక్కరేనని కోట్లాది మంది నమ్ముతున్నారు. అందుకే తన ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు చేశారు. ఏదో ఆశించి ఆయన సహాయం చేయరు.

## సహజీవనంపై హైకోర్టు కీలక తీర్పు..

# ఎవరికి ఓకే? ఎవరికి కాదు?

ఢిల్లీ: దేశంలో సహజీవనం (లివ్-ఇన్ రిలేషన్‌షిప్)పై జరుగుతున్న చర్చకు మరింత స్పష్టతనిస్తూ అలహాబాద్ హైకోర్టు రెండు కీలక తీర్పులను వెలువరించింది. అవివాహితులైన మేజర్లు కలిసి జీవించడం చట్టవిరుద్ధం కాదని, వారి ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తేల్చిచెప్పింది. అదే సమయంలో, మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండా మరొకరితో సహజీవనం చేయడం నేరమని, అటువంటి వారికి రక్షణ కల్పించలేమని స్పష్టం చేసింది. జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వేర్వేరు తీర్పులను ఇచ్చింది. తమ కుటుంబ సభ్యుల నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరుతూ సహజీవనం చేస్తున్న 12 మంది అవివాహిత మహిళలు వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం, వారికి తక్షణమే భద్రత కల్పించాలని సంబంధిత జిల్లాల పోలీసు అధికారులను ఆదేశించింది. ఈ సందరరేగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. "సహజీవనం అనే భావన అందరికీ ఆమోదయోగ్యం కాకపోవచ్చు, కానీ దాన్ని చట్టవ్యతిరేకమని చెప్పలేం. మేజర్లయిన ఇద్దరు వ్యక్తులు కలిసి జీవించాలని నిర్ణయించుకున్నప్పుడు వారి నిర్ణయాన్ని ప్రశ్నించడం కోర్టుల పని కాదు. వివాహం చేసుకోలేదన్న కారణంతో రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును నిరాకరించలేం" అని ధర్మాసనం పేర్కొంది. సహజీవనాన్ని మన సమాజం ఇంకా పూర్తిగా ఆమోదించలేదని, కొందరికి ఇది అనైతికంగా అనిపించవచ్చని కోర్టు అంగీకరించింది. అయితే, పాశ్చాత్య భావాలను స్వీకరించడానికి భారతదేశం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, లివ్-ఇన్ రిలేషన్‌షిప్ కూడా అలాంటిదేనని వ్యాఖ్యానించింది.

వివాహితులకు రక్షణ నిరాకరణ

మరోవైపు, ఇదే అంశంపై దాఖలైన మరో పిటిషన్‌పై జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ ధర్మాసనం భిన్నమైన తీర్పు ఇచ్చింది. ఇప్పటికే వివాహమై భార్య ఉన్న ఓ వ్యక్తి, మరో మహిళతో సహజీవనం చేస్తూ తనకు రక్షణ కల్పించాలని కోర్టును ఆశ్రయించాడు. ఈ అభ్యర్థనను న్యాయస్థానం తోసిపుచ్చింది. "వ్యక్తిగత స్వేఛ్ఛ సంపూర్ణమైనదేమీ కాదు. మొదటి భార్యకు ఉన్న చట్టబద్ధమైన హక్కులను కాలరాయలేరు. ఆమెకు విడాకులు ఇవ్వకుండా మరొకరితో సహజీవనం చేయడం చట్టవిరుద్ధం. ఇలాంటి పరిస్థితుల్లో పోలీసు రక్షణ కల్పించలేం" అని కోర్టు స్పష్టం చేసింది. ఈ రెండు తీర్పుల ద్వారా సహజీవనం విషయంలో చట్టపరమైన పరిధులను అలహాబాద్ హైకోర్టు స్పష్టంగా నిర్దేశించింది.

# 'కేసీఆర్ ఎలా ఉన్నారు?'..

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ఆరోగ్యంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా ఆరా తీశారు. తనను కలిసిన బీఆర్ఎస్ ఎంపీలతో "కేసీఆర్ ఎలా ఉన్నారు? ఆరోగ్యం ఎలా ఉంది? జాగ్రత్తగా చూసుకోమని చెప్పండి. ఈ మాట నేను ప్రత్యేకంగా చెప్పానని ఆయనకు తెలియజేయండి" అని మోదీ సూచించారు. శుక్రవారం పార్లమెంట్‌లోని ప్రధాని కార్యాలయంలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్‌రావు ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందరరేగా సిరిసిల్ల వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి-365బిని వేములవాడ మీదుగా కోరుట్ల వరకు పొడిగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ అంశాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే కేంద్రం దృష్టికి తెచ్చారని, గతంలో కేంద్ర మంత్రి ఒకరు హామీ ఇచ్చారని వారు ప్రధానికి గుర్తుచేశారు. ఈ రహదారి విస్తరణతో వేములవాడ క్షేత్రానికి ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతుందని వివరించారు. ఈ క్రమంలో మిడ్ మానేరుపై ధవళేశ్వరం తరహాలో రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి నిర్మించాలని, మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే ప్రాజెక్టు పనుల్లో సహకరించాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలన్నీ విన్న తర్వాత ప్రధాని మోదీ.. కేసీఆర్ బాగోగుల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.

# సంప్రదాయ వైద్యానికి సముచిత స్థానం దక్కాలి

న్యూఢిల్లీ: సంప్రదాయ వైద్యానికి సరైన గుర్తింపు ఇప్పటికీ లభించలేదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ఈ వైద్య విధానం తన పరిధిని మరింతగా విస్తరించుకోవాలంటే, శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలవాల్సి ఉందని చెప్పారు. సంప్రదాయ వైద్యంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ప్రధాని ప్రసంగించారు. డిజిటల్ సాంకేతికతను వాడుకుంటూ పరిశోధనలను మరింతగా విస్తరించుకుంటూ సంప్రదాయ వైద్యం తన పరిధిని పెంచుకోవాలని సూచించారు. లైఫ్‌స్టయిల్ విధానాలకు మాత్రమే సంప్రదాయ వైద్య పరిమితమనే నమ్మకం ఒకప్పుడు ఉండేది. ఈ ఆలోచనాధోరణిలో వేగంగా మార్పువచ్చింది. క్లిష్టమైన సందర్భాల్లో సైతం సంప్రదాయ వైద్య విధానాలు నేడు ప్రభావవంతంగా ఉంటున్నాయి. ఇదే దృక్పథం భారత్‌లోనూ ఉంది'అని ప్రధాని మోదీ చెప్పారు. 'ఒకప్పుడు ప్రపంచంలోని అత్యధిక ప్రాంతంలో సంప్రదాయ వైద్యానికే పెద్దపీట వేసేవారు. అయినప్పటికీ, దీనికి దక్కాల్సిన స్థానం ఇప్పటికీ దక్కలేదు. సైన్స్ ద్వారా నమ్మకాన్ని పెంచుకోవాలి. మరింతగా ప్రజాబాహుళ్యంలోకి వెళ్లాలి'అని అన్నారు. భారతీయ సంప్రదాయ వైద్య విధానాల్లో కీలకంగా ఉన్న అశ్వగంధకు కోవిడ్ మహమ్మారి సమయంలో అంతర్జాతీయంగా డిమాండ్ వచ్చిందన్నారు. భారత వైద్య నిపుణులు అమూల్యమైన పరిశోధనలు, సాధించిన ప్రమాణాల ఫలితంగా అశ్వగంధకు సముచిత స్థానం దక్కిందని వివరించారు. ఇలాంటి మూలికలకు ప్రపంచ ఆరోగ్య రంగంలోభాగంగా మారేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రకటించారు. సంప్రదాయ వైద్యానికి అంగీకార యోగ్యతను కల్పించడం దేశాల బాధ్యతని మోదీ పేర్కొన్నారు. ఈ సందరరేగా ఆయన మై ఆయుష్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ పోర్టల్(ఎంఏఐఎస్‌పీ)ని ప్రారంభించారు. ఆయుష్ ఉత్పత్తులు, సేవల నాణ్యతను నిర్ధారించే ఆయుష్ మార్క్‌ను ఆవిష్కరించారు. అశ్వగంధపై తపాలా స్టాంపును విడుదల చేశారు. డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయెసుస్, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, ప్రతాప్‌రావ్ జాదవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ..

# రాష్ట్రాభివృద్ధి, రాజకీయాలపై చర్చ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో కీలక సమావేశం నిర్వహించారు. నిన్న రాత్రి ఢిల్లీలోని తాజ్ హోటల్‌లో వీరిద్దరి భేటీ జరిగింది. రాష్ట్రానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాజెక్టుల ప్రస్తుత పురోగతిని చంద్రబాబు అమిత్ షాకు వివరించారు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సుకు అదుతేమైన స్పందన వచ్చిందని, లక్షల కోట్ల రూపాయల విలువైన అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయని తెలిపారు. గత జగన్ ప్రభుత్వ విధ్వంసక పాలన కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా కుదేలైందని, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కేంద్రం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకుముందు తాను కలిసిన పలువురు కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల వివరాలను కూడా చంద్రబాబు అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. ఈ భేటీలో రాష్ట్రాభివృద్ధి అంశాలతో పాటు, రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలపై కూడా ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు సమాచారం.

## హైదరాబాద్‌లో మారనున్న

# 3 వేల కాలనీల చిరునామాలు!

హైదరాబాద్: హైదరాబాద్ మహానగరం స్వరూపం మరోసారి మారబోతోంది. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, ఏకరూప పాలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శివారులోని 20 మున్సిపాలిటీలు, 7 నగర పాలక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో విలీనం చేసింది. ఈ విలీనం కారణంగా సుమారు 3 వేల కాలనీల చిరునామాలు మారనున్నాయి. అంతేకాకుండా, 100కు పైగా కొత్త డివిజన్లు ఏర్పాటయ్యాయి. ఈ విలీనంతో జీహెచ్ఎంసీ విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. గతంలో 650 చదరపు కిలోమీటర్లుగా ఉన్న గ్రేటర్ పరిధి ఇప్పుడు 2053 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. దీనికి సంబంధించి ప్రభుత్వం డిసెంబర్ 1న ఆర్డినెన్స్ జారీ చేసింది. ఈ విలీన ప్రక్రియ, డివిజన్ల పునర్విభజనను జీహెచ్ఎంసీ అధికారులు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహకారంతో పూర్తి చేశారు. కొత్త డివిజన్ల ఏర్పాటు, వాటి హద్దులపై ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను, ఫిర్యాదులను అధికారులు పరిశీలించారు. శివరాంపల్లిని సులేమాన్‌నగర్‌లో కలపడం వంటి పలు అంశాలపై వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని హద్దుల్లో మార్పులు చేశారు. దీనికి సంబంధించిన తుది నివేదికను సోమవారం ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఆ తర్వాత ప్రభుత్వం ఫైనల్ గెజిట్‌ను విడుదల చేస్తుంది. అయితే, ఇంత పెద్ద నగరాన్ని ఒకే గొడుగు కింద పాలించడంపై ప్రభుత్వం పునరాలోచనలో ఉంది.

# తుబాడు సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.



**చిలకలూరిపేట డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండలం తుబాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గుమల్లి సాంబయ్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని కేక్ కటింగ్ చేసి ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చంద్రబాబు ప్రభుత్వమే సూపర్-6 సహా,పలు పథకాలు అందిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థం వీడి, సమాజహితం, రాష్ట్రక్షేమం కోరుకోవాలని, అదే ఏసుక్రీస్తు మనకు చూపిన సన్మార్గమని ప్రత్తిపాటి హితవుపలికారు. వ్యక్తిగత విద్వేషాలు, వైషమ్యాలు, పరనిందల్ని ప్రభువు మెచ్చడన్నారు. క్రీస్తుబోధనలు ఆచరణలో పాటిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆ కరుణామయునికి ఇచ్చే గొప్పకానుకని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, డీఎం హరిగోపాల్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, గ్రామ నాయకులు గాదె రాయపు రెడ్డి, దగ్గుమల్లి వెంకటేశ్వర్లు, షేక్ యాసిన్, రాజు, వాసుమల్ల మారియ కుమారు, వెంకయ్య గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**జి.మాడుగుల, డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** జి. మాడుగుల మండలం సోలభం పంచాయతీ పరిధిలోని మధురుమామిడిలో ఉన్న ఎస్.టి. థామస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ స్టీపెన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సోలభం సర్పంచ్ హనుమంతరావు, మాజీ ఎంపీపీ ఎం. వెంకట గంగరాజు హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ సందేశాన్ని పంచుకున్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన క్రిస్మస్ ప్రత్యేక నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగం, సేవ భావనకు ప్రతీక అని, యేసుక్రీస్తు బోధించిన శాంతి, సోదరభావం ప్రతి ఒక్కరూ ఆచరించాలని అతిథులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేయడం, అలాగే పేద విద్యార్థులకు దుస్తులను స్థానిక విలేకరులు అందజేశారు. మహిళలకు చీరలు పంపిణీ చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మానవత్వం, సనుభూతి, సమాజ సేవ పట్ల ఆసక్తిని పెంపొందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో తెదేపా నాయకులు కె.కళ్యాణం, ఆర్.కొండబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.

# దోమలపై సమరం ప్రారంభించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి.

పురపాలకులకు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ డిమాండ్.



**చిలకలూరిపేట డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** పురపాలక సంఘ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కాలువలలో స్తంభించి పోయిన మురుగు నీరు కారణంగా ప్రతి కాలువ దోమలకు నిలయంగా మారి ప్రజలను హింసిస్తూ తీవ్ర అనారోగ్యం పాలవడానికి కారణం అవుతున్నందున తక్షణమే పురపాలకులు స్పందించి దోమలపై సమరం కార్యక్రమాన్ని ప్రారంభించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ డిమాండ్ చేశారు. కాలువల పరిశుభ్రత కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కాలువలలో మురుగునీరు ఎక్కడ నిలువ ఉండకుండా ప్రవహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. .మురుగు నీటి పారుదల సౌకర్యానికి ఆటంకం కల్పించే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలు జ్వరాలు, జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారితో కిటకిటలాడుతున్నాయని పేదలు మధ్య తరగతి వారు అనారోగ్యం కారణంగా తట్టుకోలేని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదనతో అన్నారు. ఈ పరిస్థితుల్లో పేదవాడి ఆరోగ్యానికి భద్రత కల్పించవలసిన పాలకులు తక్షణమే స్పందించి దోమల నిర్మూలనకు చేపట్టవలసిన కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పక్షాలు, వ్యాపార సంఘాలు, ప్రజా సంఘాల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు, సలహాలు, సహకారం తీసుకోవాలని పురపాలకుల కు విజ్ఞప్తి చేశారు. దోమలపై సమరం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా చిలకలూరిపేట పురపాలక సంఘం రాష్ట్ర పురపాలక సంఘాలకు ఆదర్శప్రాయంగా నిలిచే విధంగావ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మాల జాతి దివంగత నేత కీ.శే .పి.వి. రావు గారి 20 వ వర్ధంతి వేడుక...జై భీమ్.. జై మాల

మాల మహానాడు తాలూకా అధ్యక్షుడు పబ్బతి. శివప్రసాద్ ఆధ్వర్యంలో..



**నందికొట్కూరు డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలోని మాల మహానాడు ఆఫీసులో మాల మహానాడు తాలూకా అధ్యక్షుడు పబ్బతి. శివప్రసాద్ ఆధ్వర్యంలో మాల మహానాడు వ్యవస్థాపకుడు, దివంగత నేత కీ. శే. పి.వి రావు 20 వ వర్ధంతి వేడుక సందర్భంగా ఆయనకు ఘనమైన నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మాల మహానాడు తాలూకా అధ్యక్షులు పబ్బతి.శివ ప్రసాద్ మాట్లాడుతూ మహానేత పి. వి.రావు మాల జాతి కోసం మరియు బడుగు బలహీన వర్గాల కోసం ఆయన ఎంతో కృషి చేశారని ఆయన సేవలు పోరాటం ఎన్నటికీ మరువలేనివి అని ఆయన గురించి ఎంత మాట్లాడినా తక్కువే అని ఆయనకు జాతి పట్ల ఎంతో చిత్తశుద్ధి ఉంది. కాబట్టి చివరకు ఆయన ప్రాణాలు సహితం జాతి కోసం అర్పించిన మహా త్యాగ పురుషుడని మాల జాతి ఉన్నన్నాళ్ళు ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. అని ఆయన ఆశయాలను ఎప్పుడైతే ముందుకు తీసుకొని పోయి ఆయన ఆశయాలు సాధించిన నాడే దివంగత నేత పి.వి రావుకు ఘనమైన నివాళులర్పించి నట్లు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు తాలూకా ఉపాధ్యక్షులు పుల్లన్న, మాల మహానాడు నాయకులు తాటిపాటి అయ్యన్న, చెన్ను పాత్రికేయులు డక్క. జంబులయ్య, ఉష నాళం, కూన. నాగన్న, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# జి.మాడుగుల ఎస్సైగా సాయిరాం పడాల్.



**జి.మాడుగుల, డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** జి. మాడుగుల పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా సాయిరాం పడాల్ సోమవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు జి. మాడుగుల ఎస్సైగా విధులు నిర్వహించిన షణ్ముఖరావు బదిలీపై మన్యం జిల్లా, పార్వతీపురానికి వెళ్లారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న ఎస్సై షణ్ముఖరావును, అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సాయిరాం పడాల్‌ను స్థానిక కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, పోలీసు శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు. షణ్ముఖరావు తన సేవాకాలంలో మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వర్తించినందుకు ఆయన సేవలను పలువురు ప్రశంసించారు. నూతన ఎస్సై సాయిరాం పడాల్ మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా పరిరక్షించడమే తన ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే నేరాలను అరికట్టడం సులభమవుతుందన్నారు. గిరిజన ప్రాంతానికి సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, చట్ట వ్యవస్థల అమలులో రాజీ లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కళ్యాణం, కొండబాబు, నారాయణరాజు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

దేవనకొండలో వామపక్షాల ఆధ్వర్యంలో ర్యాలీ, తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా




**దేవనకొండ డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఎం జిల్లా నాయకులు బి. వీరశేఖర్ లు డిమాండ్ చేశారు. సోమవారం దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ,సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసరావు అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైందని పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ఆరోపించారు. యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన చట్టాన్ని రద్దుచేసి వి.బి.జి.రామ్.జి అనే కొత్త బిల్లును పార్లమెంట్లో ఆమోదించిందని ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగిందేమీ లేదని పేర్కొన్నారు. సగటు వేతనం 240 కి తగ్గించిందని గత యూపీఏ ప్రభుత్వంలో చట్టాన్ని తెచ్చినప్పుడు కేంద్రం 90% నిధులు రాష్ట్రాలు 10% నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే మోడీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచే విధంగా అడుగులు వేస్తుందని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజల ముందు బయట పెట్టకుండా ప్రజలు, మేధావులు, పౌర సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు,వివిధ రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదం తెలిపారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం తాసిల్దార్ సుదర్శనం కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు అశోక్, యూసుఫ్, నాగేష్ భాష,మహబూబ్బాషా, బజారి, సుధాకర్, లోకయ్య, కండప్ప, శేఖర్, కృష్ణ, రాజశేఖర్, వీరాంజి, భాస్కరు, శ్రీనివాసులు, శంకర్, నాగరాజు, అనుమప్ప, రామాంజనేయులు, బిసన్న, నరసింహులు, లోకేష్, రమేష్, నాగేంద్ర, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ల్యాడ్ నిధులు విడుదలయ్యి 3 యేండ్లు,కానీ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం అలసత్వంతో శిధిలావ్యవస్థలో యానాం హిందూస్మశాన వాటిక






**యానం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ సుమారు 3 సంవత్సరాల క్రితం యానాం హిందూ స్మశానవాటిక శిధిలా వ్యవస్థలో ఉండటంతో ఎమ్మెల్యే ల్యాండ్ నిధులు 3 సంవత్సరాల క్రితమే సుమారు 18 లక్షల రూపాయల నిధులను విడుదల చేయడం జరిగినది. కానీ యానం మున్సిపల్ అధికారుల అలసత్వం మరియు నిర్లక్ష్యంతో యానం హిందూస్మశాన వాటిక శిధిలా వ్యవస్థలో చేరుకుంది... శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ని యానం ప్రజలు తప్పుడుగా భావించాలనే దురుద్దేశంతో మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారా?? అంటే వ్యవహరిస్తున్నా రని చెప్పుకోవచ్చు.. వివరాలలోకి వెళితే ప్రధానంగా యానం టైడల్ లాక్ వద్ద ఉన్న హిందూ స్మశానవాటిక లో దహనసంస్కారాలు వేద్దామంటే విరిగిపోయిన బెడ్లలో శవదహన సంస్కారాలు చేసే పరిస్థితి నెలకొంది దహన సంస్కారాలు చేసిన తర్వాత స్నానాలు చేయడానికి కూడా నీళ్ల సదుపాయం లేదని ఆవేదన వ్యక్తం చేశారు...యానాం నియోజకవర్గంలో సుమారు 80 వేల జనాభా అందుకు తగ్గట్టు యానాం హిందూ స్మశానవాటిక లేక పోవడంతో యానాం ప్రజలు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు... రోజురోజుకు పెరుగుతున్న జనాభాతో పాటు అందుకు తగ్గట్టు ప్రజలకు సామాజిక అవసరాల కోసం యానాం హిందూ స్మశాన వాటికలో ఏర్పాట్లను చేయడంలో యానాం మున్సిపల్ అధికారులు వైఫల్యం చెందారు.యానాం హిందూస్మశాన వాటికలో ఎక్కడపడితే అక్కడ అంత్యక్రియలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది,హిందూ స్మశాన వాటికలో మున్సిపల్ అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ అధికారులకు ఉన్నతాధికారులకు గతంలో ఎన్నిఫిర్యాదులు చేసినా నిద్రపోతున్నారని యానాం ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో యానాం మున్సిపల్ కమిషనర్ కి మరియు ప్రాంతీయ పరిపాలన అధికారికి ఫిర్యాదు చేసినా సరే ఫిర్యాదును ఫిర్యాదుగానే చూశారు తప్ప ఇది ప్రజాసమస్యగా చూడని పనికిమాలిన అధికారులు యానంలో ఉన్నారని పలువురు ప్రజలు తెలిపారు.. యానాం హిందూ స్మశానవాటికలో సమస్యలతో హిందువులకు ఇబ్బందులు ఎదుర్కోవడం తప్పడం లేదని శవాన్ని కాల్చడానికి విరిగిపోయిన బెడ్లలో శవాన్ని కాల్చలేక ఆరుబయటనే పుల్లలు పేర్చి శవాన్ని కాల్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, శవదహనం కోసం ఏర్పాటు చేసిన నాలుగు బెడ్లు నిరుపయోగంగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ స్మశాన వాటికపై మున్సిపల్ అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేసినప్పటికీ ఎవరూ పట్టించుకోవటం లేదని యానం నియోజకవర్గ ప్రజలపై ఎందుకు ఈ వివక్ష చూపుతున్నారని మున్సిపల్ అధికారులపై మండి పడుతున్న యానాం ప్రజలు...ఇదే విధంగా అధికారులు ఉన్నట్లయితే యానాం ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయం మరియు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట అంత్యక్రియలు చేయవలసి వస్తుందంటున్న యానాం ప్రజలు.... కొత్తగా ప్రాంతీయ పరిపాలన అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్ తక్షణం స్పందించి యుద్ధప్రాతిపదికన కొత్తబెడ్లు మరియు నీళ్ల సదుపాయం ఏర్పాటు చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు..

# మరణం అంచులవరకు తీసుకెళ్లిన అసుర పాలన జగన్ ది : ప్రత్తిపాటి

మరోసారి అధికారమిస్తే 30 ఏళ్లు ముందుకు కాదు..

నేరుగా రాతియుగానికేనని ప్రజల మనోగతం : ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** జగన్ మళ్లీ వస్తే అన్న ఆలోచన సజ్జలకు చెప్పడానికి ఇంపుగా ఉన్నా.. రాష్ట్ర ప్రజలకు మాత్రం వెన్నులో నుంచి జలదరింపు, దేశానికి యావగింపుగా ఉంది. అసలు ఆ ఊహే రాష్ట్రప్రజలతో పాటు భారతీయులకే భయంకరంగా ఉంది. కారణం జాతీయ, అంతర్జాతీయ స్థాయికి పాకిన జగన్ నేరచరిత్రే.. ఆర్థిక విధ్వంసమే. అధికారంలో ఉన్నప్పుడు అనుకూలంగా సన్నాయి నొక్కులు నొక్కిన సజ్జల.... ఇప్పుడేమో దింపుడు కళ్లం గిమ్మిక్కులు ప్లే చేస్తున్నాడు. 5 ఏళ్లలో 15-20 ఏళ్ల అభివృద్ధి జరిగిందని చెబుతున్న అది ఎక్కుడుందో, ఎలా ఉందో ప్రజలకు చెప్పాలి. ఆ అభివృద్ధి వైసీపీ శ్రేణులకు.. తనకు.. తనకుటుంబానికా అనేది కూడా స్పష్టత ఇవ్వాలి. మరోసారి అధికారమిస్తే 30 ఏళ్లు ముందుకు కాదు.. నేరుగా రాతియుగానికేనని ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ వాస్తవం సజ్జలకు, వైసీపీనేతలకు ఇంకా అర్థం కాకపోవడం బాధాకరం.



ప్రజలపై పన్నుల భారం.. అవినీతి, దోపిడీల స్వైరవిహారం....

5 కోట్ల ప్రజల్ని ఐదేళ్లలో మరణం అంచులవరకు తీసుకెళ్లిన అసుర పాలన జగన్ ది. ఒక్క ఛాన్స్ కే అమరావతి అడవిగా మారితే, పోలవరం గోదారి పాలైంది. సంక్షేమం, అభివృద్ధి నేతిబీరలో నెయ్యి చందంగా మారాయి. ప్రజలపై పన్నుల భారం... అవినీతి..దోపిడీల స్వైరవిహారమే మిగిలింది. అత్యాచారాలు.. రైతుఆత్మహత్యల్లో ఏపీది అగ్రస్థానం.. పారిశ్రామిక ప్రగతిలో ప్రజలకు మిగిలింది భరించలేని అవమానభారం. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల ప్రగతి సున్నా.. రాష్ట్రం ఇమేజ్ డ్యామేజ్ లో మాత్రం దేశానికే మిన్నగా నిలిచిన దౌర్భాగ్యపు పాలన జగన్ ది.

**హానికారక మద్యం,గంజాయి..**

మాదకద్రవ్యాలు అంగడి సరుకుగా మారి... ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తుంటే..జగన్ ఖజానా నిండగా....వైసీపీనేతలకు నిత్యం పండుగ. ప్రభుత్వ.. ప్రైవేట్ భూములు, ఇసుక, గ్రావెల్, క్వార్జ్, సహా రాష్ట్ర ఖనిజసంపద లూటీ... ప్రజల్ని చేశారు, అప్పులు, వడ్డీల చెల్లింపులో మేటిగా నిలిపారు జగన్ అండ్ కో." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇళ్లు లేని పేదల సొంతింటి కల నిజం చేస్తాం : ప్రత్తిపాటి

ఏసుక్రీస్తు మార్గంలో ముఖ్యమంత్రి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు.

కుటుంబాల కోసం ప్రార్థించినట్టే మేలుచేస్తున్నకూటమిప్రభుత్వం కోసం ప్రార్థించండి.

దివ్య శాంతి నిలయం దైవజనులు నందమూరి క్రీస్టర్ ఆధ్వర్యంలో టిడ్కో గృహసముదాయాల వద్ద నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి.

**చిలకలూరిపేట డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** మానవాళి జీవితాల్లోని చీకట్లు తొలగించి, వెలుగులు నింపేందుకే ప్రభువు దేవుని దూతగా భూమిపైకి వచ్చాడని, ఆయన జననమే మనందరికీ గొప్ప పండుగని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లా రావు తెలిపారు. స్థానిక టిడ్కో గృహ సముదాయం.. 52 ఎకరాల విస్తీర్ణంలోని ఎన్టీఆర్ నగర్ లో, దైవజనులు నందమూరి క్రీస్టర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఘనంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి.. క్రైస్తవ సమాజాన్ని, స్థానికుల్ని ఉద్దేశించి ప్రసంగించారు.

**జీసస్ మార్గంలో చంద్రబాబు పేదలజీవితాల్లో**




**వెలుగులు ..**

కూటమిప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమానికి విశేష కృషి చేస్తోందని, పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. ఇళ్లు లేని పేదలకు మార్చినాటికి టిడ్కో గృహాలు కేటాయిస్తామని, అర్హులైన వారు తమ వివరాల దరఖాస్తుల్ని మున్సిపల్ ఛైర్మన్ కు అందించాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. చిలకలూరిపేటలో నేనుండగా పేదలెవరూ తమకు ఇల్లు లేదని బాధపడటానికి వీల్లేదని, వారి సొంతింటి కలను కూటమి ప్రభుత్వంలోనే నిజం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ




జీసస్ చూపిన మార్గంలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు శ్రమిస్తున్నాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రతి క్రైస్తవ సోదరుడు..సోదరి తమ కుటుంబాలు, జీవితాలకోసం ప్రార్థించినట్టే, కూటమిప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలోఉండేలా కరుణామయుడిని ప్రార్థించాలన్నారు. విశ్వప్రభువు దూతగా క్రైస్తవుల సంతోషం కోసం పాస్టర్ క్రీస్టర్ నిత్యం ప్రార్థిస్తున్నారని, ఆయన అందిస్తున్న సేవల్ని అందరూ గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.




# ఏజెన్సీలో అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం ఎక్కడ?

ముడుపుల మాయలో నిర్వీర్యమవుతున్న 1/70 చట్టం





**రంపచోడవరంనియోజకవర్గం, డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ కట్టడాల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతుండగా, వాటిని అరికట్టాల్సిన రెవెన్యూ%-%పంచాయతీ అధికారులు మూడ్రోజుల హడావుడితో సరిపెట్టుకుని చేతులు దులుపుకుంటున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం వై రామవరం మండలంలో పర్యటించిన ఆయన, 1/70 చట్టానికి విరుద్ధంగా నిర్మాణంలో ఉన్న పలు అక్రమ కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ కట్టడాల తొలగింపును అధికారులు కేవలం "మూడు రోజుల ముచ్చట"గా మార్చేశారని విమర్శించారు. పద్ధతిగా అక్రమ కట్టడాలను గుర్తించి, ముడుపులు అందిన తర్వాత చర్యలను నిలిపివేస్తున్నారనే ఆరోపణలు చేశారు. ఫిబ్రవరిలో జిల్లా కలెక్టర్ జారీ చేసిన అక్రమ కట్టడాల తొలగింపు సర్కులర్‌కు ఏమైంది? అని ఆయన ప్రశ్నించారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులు చేయాల్సిన పనులను కూడా ఆదివాసి సంఘాలే చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కట్టడాలను గుర్తించి ఆధారాలతో సహా ఫిర్యాదు చేసిన వెంటనే తాత్కాలికంగా నిర్మాణాలను ఆపుతున్న అధికారులు, అనంతరం మంతనాలు%-%ముడుపుల తర్వాత వాటిని పూర్తిగా విస్మరిస్తున్నారని మండిపడ్డారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని నాన్‌ట్రైబల్స్ ఏజెన్సీ నిబంధనలను, ముఖ్యంగా 1/70 చట్టాన్ని తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలను విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. గతంలో మారేడుమిల్లి, రంపచోడవరం వంటి కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఉక్కుపాదం మోపినట్టు చూపించి, ఏజెన్సీ వ్యాప్తంగా గుర్తించిన అక్రమ కట్టడాలను తొలగించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. సమాచార హక్కు చట్టం ద్వారా వై రామవరం మండలంలో సుమారు 120 అక్రమ కట్టడాలను గుర్తించినట్లు రెవెన్యూ అధికారులు జాబితా చూపించినప్పటికీ, ఇప్పటివరకు వాటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన నిలదీశారు. గతంలో ఆదివాసి సంఘాల ఫిర్యాదులతో నిలిపివేసిన అక్రమ కట్టడాలు మళ్లీ యథావిధిగా కొనసాగుతున్నాయని, ఇవన్నీ అధికారులకు తెలియకుండానే జరుగుతున్నాయా? అంటూ ప్రశ్నించారు. ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ అక్రమ కట్టడాలు కొనసాగుతున్నా, వైరామవరం రెవెన్యూ మరియు పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులపై ఎల్.టి.ఆర్.చట్టంలోని సెక్షన్ 6(ఎ)(1) ప్రకారం, అలాగే 1/70 చట్టం (1978 సవరణ)లోని సెక్షన్ 3(5) ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కుంజా శ్రీను డిమాండ్ చేశారు.

# కొత్త నాయకత్వం సమన్వయంతో పనిచేసి పార్టీ మైలేజ్ పెంచాలి : ప్రత్తిపాటి

మాజీమంత్రి ప్రత్తిపాటితో మర్యాదపూర్వకంగా సమావేశమైన నరసరావు పార్లమెంట్ టీడీపీ నూతన అధ్యక్షలుషేక్ జాన్ సైదా సన్మానించి పలు సూచనలు చేసిన మాజీమంత్రి.

రాష్ట్రంలో లోక్ సభ అధ్యక్షుడిగా ఎంపికైన ఏకైక మైనారిటీ నాయకుడు జాన్ సైదా : ప్రత్తిపాటి






**చిలకలూరిపేట డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** లోక్ సభ నియోజకవర్గాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎంపికలో టీడీపీ అధినాయకత్వం నిర్ణయం.. అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ ప్రాంతీయ సమీకరణలు, సామాజిక వర్గాల్లో సమతూకం పాటించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులుగా నియమితులైన షేక్ జాన్ సైదా సోమవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటిని స్థానిక క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు కలిసేందుకు వచ్చిన నూతన నాయకుల్ని ఘనంగా సత్కరించిన ప్రత్తిపాటి.. నియోజకవర్గ పార్టీశ్రేణుల్ని పేరుపేరునా వారికి పరిచయం చేసి, విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

**సోషల్ ఇంజనీరింగ్ కు ప్రాధాన్యత ఇచ్చారు.**

జనాభా ప్రాతిపదికన అన్నివర్గాలకు ప్రాముఖ్యత ఇస్తూ సోషల్ ఇంజనీరింగ్ కు ప్రాధాన్యత ఇచ్చి అనుభవం, యువరక్తం మేళవింపుతో అభ్యర్థుల్ని ఎంపిక చేయడం పార్టీ బలోపేతానికి, ప్రజాకర్షణ పెంపున కు తోడ్పడుతుందన్నారు. రాష్ట్రంలో లోక్ సభ అధ్యక్షుడిగా ఎన్నికైన ఒకే ఒక మైనారిటీ నాయకుడు జాన్ సైదా అన్న ప్రత్తిపాటి.. పల్నాడుజిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ముస్లిం మైనారిటీల ప్రాబల్యం అధికంగా ఉండటం కూడా అందుకు ఒక కారణమన్నారు. ప్రధాన కార్యదర్శిగా రాజకీయ నేపథ్యమున్న సీనియర్ నాయకుడు నల్లపాటి రాముని నియమించడం పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుందన్నారు. ఇద్దరు నాయకులు సమన్వయంతో కూటమి ప్రభుత్వ పనితీరు, సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి టీడీపీ మైలేజ్ పెంచాలని ప్రత్తిపాటి సూచించారు. వారిద్దరికీ టీడీపీ తరుపున అన్నివిధాల అండగా ఉండి సహకరిస్తామని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు.

**టీడీపీ ముస్లింల పక్షమని చెప్పేందుకు నాకు అప్పగించిన బాధ్యతలే నిదర్శనం : జాన్ సైదా**

నా ఎంపికకు కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల శాసనసభ్యులు, మాజీమంత్రులు. కీలక నేతలతో పాటు, పార్టీ కేడర్ సుసమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాను. టీడీపీ ముస్లింల పక్షాన ఉంటుందని, మైనారిటీలకు అండగా నిలిచి, వారి సంక్షేమానికి పాటుపడుతుందని చెప్పేందుకు తనకు అప్పగించిన బాధ్యతలే నిదర్శనం. సీనియర్ నాయకుల సూచనలు, సలహాలతో యువనేతల సమన్వయంతో పార్టీని పార్లమెంట్ వ్యాప్తంగా అన్ని వర్గాలకు చేరువ చేసేందుకు, ఓటు బ్యాంకు పెంచేందుకు శాయశక్తులా కృషి చేస్తాను, అని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గా నియమితులైన జాన్ సైదా తెలిపారు. విలేకరుల సమావేశంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, అబ్దుల్ మజీద్,టీడీపీ నాయకులు , పెదకూరపాడు నియోజకవర్గం టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో నాన్‌ట్రైబల్ అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలి



**రంపచోడవరం, డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్‌ట్రైబల్స్ అక్రమ కట్టడాలు, ఆదివాసీల భూముల కబ్జాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, వీటిపై వెంటనే ఎల్.టి.ఆర్ కేసులు నమోదు చేసి క్రిమినల్ చర్యలు చేపట్టాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిని కలిసి ఆయన ఫిర్యాదు అందజేశారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నాన్‌ట్రైబల్స్ అక్రమంగా చేపడుతున్న కట్టడాలు, ఆదివాసీల భూములపై జరుగుతున్న కబ్జాలపై ఇప్పటికే పలు దరఖాస్తులు ఇచ్చినా, అవి బుట్టదాఖలవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న అక్రమ కట్టడంపై పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎల్.టి.ఆర్. కేసు నమోదు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. అదేవిధంగా అడ్డతీగల మండలంలో ఆదివాసి సెటిల్‌మెంట్ భూములను నాన్‌ట్రైబల్స్ కబ్జా చేసి, అసలైన ఆదివాసి భూ వారసులను భూముల్లోకి రానీయకుండా అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. ఈ అంశాలన్నింటిపై సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రాజెక్ట్ అధికారిని ఆయన కోరారు. అనంతరం జరిగిన సమావేశంలో కుంజ శ్రీను మాట్లాడుతూ, ఏజెన్సీలో ఎల్.టి.ఆర్. చట్టం నీరుగారుతోందని, పంచాయతీ మరియు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల ఏజెన్సీ చట్టాల అసలైన ఉద్దేశమే పక్కదారి పడుతోందని తీవ్ర విమర్శలు చేశారు. ఆదివాసీల రక్షణ కోసం రూపొందించిన చట్టాలను నాన్‌ట్రైబల్స్‌కు అనుకూలంగా మార్చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 1/70 చట్టం ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీలకు రక్షణ కవచమని, అలాంటి గుండెకాయలాంటి చట్టాన్ని సమర్థంగా అమలు చేయకపోవడం వల్ల ఆదివాసీల భూ హక్కులు హరించబడుతున్నాయని అన్నారు. ఏజెన్సీలో రెవెన్యూ, పంచాయతీ వ్యవస్థలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం అత్యవసరమని, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు, మంత్రివర్గం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టాన్ని, పీసా చట్టాన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో పటిష్టంగా అమలు చేయాలని, నాన్‌ట్రైబల్ అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆదివాసీ భూ అక్రమాలపై ఏమాత్రం ఉపేక్ష లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు 5జీ మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం... ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే..

అంగన్వాడీ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం... ఎమ్మెల్యే గిత్త జయసూర్య..



**నందికొట్కూరు డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఆధునిక సాంకేతిక సదుపాయాలు అందించారు. కూటమి ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం మంజూరు చేసిన 5జీ మొబైల్ ఫోన్లను 287 మంది అంగన్వాడీ కార్యకర్తలకు, 12 మంది సూపర్‌వైజర్లకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే సేవలు మరింత మెరుగవుతాయని ఆయన అన్నారు. పిల్లల పోషణ వివరాలు, బరువు, ఎత్తు కొలతలు వంటి సమాచారాన్ని సులభంగా నమోదు చేయడంతో పాటు బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన తదితర యాప్‌లను వినియోగించి విధులను వేగవంతంగా నిర్వహించవచ్చన్నారు. అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం చొరవ చూపుతుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు.

# దివంగత శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ రావు కు కౌన్సిల్ సమావేశంలో ఘన నివాళి..





**చిలకలూరిపేట డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని ఘనంగానిర్వహించారు. అయితే, ఈ సమావేశం ప్రారంభానికి ముందు ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ సి హెచ్, రమణారావు మృతికి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు మరియు అధికారులు నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అందరూ కలిసి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు మాట్లాడుతూ రమణారావు సేవలను కొనియాడారు. రమణారావు అత్యంత నిబద్ధత గల అధికారి అని, మున్సిపాలిటీ అభివృద్ధిలో మరియు పారిశుధ్య నిర్వహణలో ఆయన పాత్ర మరవలేనిదని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం పురపాలక సంఘానికి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం కౌన్సిల్ సభ్యులు మరియు అధికారులు రమణారావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సంతాప కార్యక్రమం ముగిసిన తర్వాత సభ బడ్జెట్ అంశాలపై చర్చను కొనసాగించింది.

# యేరుషలేము ప్రార్ధన మందిరం క్రిస్మస్ వేదిక లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళిరాజు







**ప్రత్తిపాడు డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామం లో యేరుషలేము ప్రార్ధన మందిరం లో జరుగుచున్న సంఘం పెద్దలు ఆహ్వానం మేరకు క్రిస్మస్ వేదికలో పాల్గొని కేక్ కటింగ్ చేసి ప్రారంభించి క్రిస్మస్ ఖర్చు నిమిత్తం 5000 రూపాయలు విరాళాలు అందజేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయిగారు,కాకినాడ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ బిషప్.డా ఇమ్మానుయేల్ మాసా సంఘ దైవజనులు జె,ఫిలిప్ కుమార్ గారు,సంఘ కార్యవర్గం ప్రెసిడెంట్ బూరా నాని బాబు సెక్రెటరీ ఆరుగుళ్ళ లోవరాజు ట్రెజరీ పలివెల శ్రీను సంఘ పెద్దలు:-కాపరపు బుజ్జిబాబు దేవదానం కొల్లి సుబ్బారావు వార్డు మెంబర్:-జెడ్డా శ్రీను బూర తాతాజీ శ్రీమంతుల జోగిబాబు బూర రాజా దూలపల్లి మనీష్ సంఘం పెద్దలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కొత్తమల్లంపేట నుంచి అమ్మపేటకు 50 లక్షలతో తారు రోడ్డు పనులకు శంకుస్థాపన



**గొలుగొండ డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో 50 లక్షలతో కొత్తమల్లంపేట నుంచి అమ్మపేటకు తారు రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు అడిగర్ల నానిబాబు, చోద్యం కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ చిటికెల సాంబమూర్తి, లిప్పలపాలెం ఆయుకట్టు నీటి సంఘం అధ్యక్షులు గొల్లు సత్యనారాయణ, చోద్యం కో ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు కొల్లాన కొండలరావు, అమ్మపేట సర్పంచ్ నిద్ర దేముడు నాయుడు, అమ్మపేట మాజీ సర్పంచ్ గొర్లి రవి కుమార్ గింజర్తి మాజీ సర్పంచ్ గెడ్డం సత్తిబాబు, డీ ఈ ఆర్ సత్యనారాయణ,లింగంపేట టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ మరిస రమణ,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు.

# రెయిన్బో హైస్కూల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




**యర్రగొండపాలెం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని రెయిన్బో హై స్కూల్లో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు రెయిన్బో హై స్కూల్ చైర్మన్,ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్,ప్రధానోపాధ్యాయురాలు దొంతా నిఖిలా కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖ అధికారులు పి ఆంజనేయులు,మల్లు నాయకులు హాజరయ్యారు. సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ ఉత్తమ సమాజానికి క్రీస్తు బోధనలు దోహదం చేస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, కరుణ, జాలి, దయ కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలైన వారికి బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమా లు ఆకట్టుకున్నాయి. వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దొంతా నిఖిలా కిరణ్, ఏవో కొమ్ము రవి తో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పారావు ను పరామర్శించిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హాస్పిటల్ నుండి చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కొయ్యూరు మండలం డౌనూరు ఎంపీటీసీ సభ్యుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావును పాడేరు శాసన సభ్యులు వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు సోమవారం పరామర్శించారు. బి జరిగిన ప్రమాదానికి గల కారణాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిరిజిన అప్పారావు త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం కొంతమేర ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు పొట్టిక పోతురాజు, రాష్ట్ర ఐటీ విభాగ కార్యదర్శి నీలపు సూరిబాబు, నాయకులు రామ్మూర్తి, తదితరులు ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని తన కారులో డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలింపు.



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం డౌనూరు ఘాట్ వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయడపడిన చింతపల్లి మండలం జాజులపాలెం గ్రామానికి చెందిన సత్యనారాయణ ను,ఆ మార్గంలో వెళ్తున్న ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు బి వెంటనే కారు దిగి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అక్కడి నుండే 108తో పాటు స్థానిక అంబులెన్స్ లకు ఫోన్ చేసారు. కానీ అంబులెన్స్ లు అందుబాటులో లేదు. దీంతో అతడికి సపర్యలు చేసి తన వాహనంలో డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు. క్షతగాత్రుడికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు. తన కళ్ళెదుట ఏదైనా ప్రమాదం జరిగితే తనకెందుకులే అని వెళ్ళిపోకుండా ప్రమాదాన్ని చూసి చలించి మానవతా దృక్పథంతో స్పందించి తానే సొంతంగా తన వాహనంలో ఎక్కించి ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు కల్పించడంపై స్థానికులు ఎమ్మెల్యేను ప్రశంసించారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గంగవరం గ్రామానికి తారు రోడ్డు మంజూరు మహాప్రభో!





**డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** గంగవరం గిరిజనులు ఆందోళన కొయ్యూరు మండలం కొమ్మిక పంచాయతీలో గల మారుమూల గంగవరం గ్రామానికి తారు రోడ్డు లేక నానా అవస్థలు పడుతున్నామని ఆదివాసి గిరిజనలు , ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు కావస్తున్న మా గిరిజన బ్రతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ఉందన్నారు , అనేక ప్రభుత్వాలు వస్తున్నాయి. ఎంతోమంది ప్రజాప్రతినిదిలు వస్తున్నారు, కానీ మా గ్రామానికి తారు రోడ్డు వెయ్యలేకపోతున్నారని , రహదారి సౌకర్యం లేక గర్భిణీలు బాలింతలు అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు డోలు మోతలతో మూసుకొని వెళ్లవలసి వస్తుందన్నారు , కొన్నిసార్లు అడవి మధ్యలో గర్భిణీలు ప్రసవ వేదనతో ప్రశవి%శీ%చడం జరుగుతుందని అలాంటి సమయాల్లో తల్లి బిడ్డలు ప్రాణాలు పోయే ప్రమాదంలో పడుతున్నారన్నారు ,దీంతో గ్రామస్తులు అంత ఏకమై ఒక్కొక్క ఇంటికి 30 వేల రూపాయలు చొప్పున సమకూర్చుకొని సుమారు 8 లక్షల రూపాయలతో సొంత నిధులతో శ్రమదానముతో మట్టిరోడ్డు వేసుకోవడం జరిగిందని అన్నారు, ఎన్నిసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ,మా గ్రామం వైపు కన్ను ఎత్తి చూడటం లేదని, ఎలక్షన్ లో ఓట్లు కోసం మీ గ్రామానికి రోడ్లు వేస్తాం అభివృద్ధి చేస్తాం అని చెప్పి, గ్రామస్తులు తీసుకుని వెళ్లి ఓట్లు వేయించుకుంటున్నారు , గెలిచిన తర్వాత ఆ ప్రజాప్రతినిధులు మా గ్రామాన్ని మర్చిపోతున్నారు , గిరిజనులు తలరాతల మార్చే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అటవీ బాట కార్యక్రమంలో ఇప్పుడైనా మా గంగవరం గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేయగలరని కోరుచున్నాము అని గంగవరం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కూటమి ప్రభుత్వంలోనైనా సమస్య పరిష్కారం అవుతుందో లేదో వేచి చూడాల్సిందే.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలి

బి వి జి రామ్ జి బిల్లు కొత్త చట్టాన్ని రద్దు చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వియ్యపు నానాజీ డిమాండ్



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించి గాంధీ పేరుతోనే ఆ పథకాన్ని కొనసాగించాలని అల్లూరి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వియ్యపు నానాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో అంతాడ పంచాయతీ మునసలి గ్రామంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన చేపట్టారు ఈ సందర్భంగా వియ్యపు నానాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి ఉపాధి హామీ పథకం జీవనాధారం అని అలాంటిది దానిని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లును తీసుకొచ్చిందన్నారు. వామ పక్షాలు బిల్లును వ్యతిరేకించిన బలవంతముగా కేంద్ర ప్రభుత్వం ఆమోదం ముద్ర వేశారని ఆరోపించారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడంతోపాటు ఉపాధి హామీ హక్కును దెబ్బ తీసే కొత్త చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఉల్లి సూరిబాబు మాట్లాడుతూ వామపక్షాలు వ్యతిరేకిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఉపాధి హామీ పథకం బిల్లుపై చీమకుట్టినట్లయినా లేదని అన్నారు. ఈ సంఘటనపై టిడిపి జనసేన పార్టీలు కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన బివిజి రాంజీ బిల్లు 2025 చట్టాన్ని తొలగించి గాంధీ పేరును యధావిధిగా కొనసాగే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు ఉల్లి సత్యనారాయణ, ఇరవాడ దేముడు మాజీ సర్పంచ్ గుమ్మ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకరంగా నీరుగార్చే కుట్రలను ఖండించండి

సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అప్పల నరసయ్య



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** వామపక్షాల రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు సిపిఐ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాడేరు మండలం పాడేరు ఐటీడీఏ రేకుల కోలనీ గ్రామంలో నిరసన కార్యక్రమం ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి అప్పలనరసయ్య, సిపిఐ పార్టీ జిల్లా సమితి కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ : గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు కనీస ఉపాధిని కల్పించేందుకు ఏర్పాటు చేసిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకరం గా నీరుగార్చే కుట్రలను ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు. ఆదివాసీ ప్రజలు, పేదలకు జరుగుతున్న అన్యాయాలపై సమగ్రమైన వివరాలతో ఆయన విమర్శించారు. 2005 సంవత్సరం వామపక్ష ఉద్య మాల ఒత్తిడితో తీసుకొచ్చిన ఈ చట్టాన్ని కేంద్రం సాధారణ సంక్షేమ పథకంగా మార్చే ప్రయాత్నాలు చేయడాన్ని ఆయన ఖండించారు. వ్యవసాయ సం క్షోభంలో కనీసం 200 పనిదినాలు కల్పించాలని రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో ఈ చట్టం అమలు లోపాలను ఎత్తిచూపుతూ అల్లూరి జిల్లాలోని ఆదివాసీలు, పేద వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న అన్యాయాలను ఆయన వివరిం చారు. ఆదివాసీ ప్రాంతాల్లో వ్యవసాయం అటవీ ఉత్పత్తులపై ఆధారపడిన పేదలకు చట్టం జీవనా ధారమణి, మోదీ ప్రభుత్వం భూస్వాములు,పెత్తం దార్ల ఒత్తిళ్లుకు తలొగ్గి ఉపాధి పథకాన్ని దీన్ని నీరుగార్చుతుందని ఆయన విమర్శించారు. అదేవిధంగా పాడేరు ఐటీడీఏ రేకుల కోలన్ని గ్రామ ఉపాధి హామీ కూలీలకు సంవత్సరం నుండి ఉపాధి హామీ డబ్బులు పడలేదని, తక్షణమే బకాయి డబ్బులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సీపీ ఎం జిల్లా కమిటీ సభ సభ్యుడు దాసు, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు చంటిబాబు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చిన్నారావు, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు కృష్ణ, ఉపాధి కూలీలు మచ్చమ్మ, దేవి, కాసులమ్మ, తదితరలు పాల్గొన్నారు.

# నారా లోకేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జ్ మాండ్ర.. శివానందరెడ్డి



**నందికొట్కూరు డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారిని హైదరాబాదులోని వారి స్వగృహం నందు కలిసి నియోజకవర్గ సమస్యలపై చర్చించిన నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డిగారు. ఈకార్యక్రమంలో మాండ్ర శివానందరెడ్డిగారు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠాశాలను మోడల్ స్కూల్ తరహాలో అభివృద్ధి పరచి ప్రభుత్వ పాఠాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టాలని, అలాగే తంగడంచ సీడ్ పార్కును అభివృద్ధి పరచాలని, మిద్దూరు ఎత్తిపోతల పథకం ఏర్పాటు గురించి చర్చించడం జరిగినది. దీనిపై మంత్రివర్యులు సానుకూలంగా స్పందించడం జరిగినది.

# 14 గ్రామాలకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలి

గొందిపాడును నూతన పంచాయతీ ఏర్పాటు చేయాలని తీర్మానం.




**జి మాడుగుల డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా,జి మాడుగుల మండలం, సొలభం పంచాయతీలో సోమవారం గ్రామ సభ లో ప్రత్యేక పంచాయితీ విభజనపై గ్రామాపంచాయతీ సర్పంచ్ ఐసరం హనుమంతరావు ఆధ్వర్యం లో తీర్మానం చేశారు.గొందిపాడు సచివాలయంలో సుమారు 14 గ్రామాలకు ప్రత్యేక పంచాయితీ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విన్నవించుకున్నారు. 14 గ్రామాలకు సుమారు 2,200 మంది జనాభా కలిగి ఉండటం తో ప్రత్యేక పంచాయతీ ప్రకటించాలని కోరారు. ఈ మేరకు సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుకు ఎటువంటి అభ్యంతరం లేకపోవడంతో గొందిపాడును పంచాయితీ ఏర్పాటు కు సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు సమక్షంలో తీర్మనించడం జరిగింది . ఈ కార్యక్రమానికి , ఎంపిటిసి కె. చిన్నారావు, సెక్రెటరీ, చిన్నం నాయుడు, ఎస్ కొండలరావు, మాజీ ఎంపిటిసి, ఎల్ బాలయ్య దొర, కే చిన్నయ్య దొర, మరియు వార్డ్ మెంబర్లు. మరి గ్రామ ప్రజలు భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు



**యర్రగొండపాలెం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా ముద్ర హైస్కూల్ నందు ఈ రోజు ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామనుజన్ జన్మదిన వేడుకలు జరపడం జరిగింది. ఈ వేడుకలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి అయిన పి. ఆంజనేయులు డైరెక్టర్ శనగ నాగార్జున రెడ్డి ,కరస్పాండెంట్ శనగ సుబ్బారెడ్డి , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అన్నా రవి కుమార్ లెక్కల మాంత్రికుడు రామానుజన్ ని స్మరించుకుంటూ పూలమాల వేసి,విద్యార్థులకు సందేశాన్ని ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అయిన పి. ఆంజనేయులు,డైరెక్టర్ శనగ నాగార్జున రెడ్డి ,కరస్పాండెంట్ శనగ సుబ్బారెడ్డి , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అన్నా రవి కుమార్ , ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

అఖండ భూమి

మంగళవారం 23 - 12 - 2025

## బావ వరం గ్రామంలో హిందూ సమ్మేళనం

**ముఖ్యఅతిథిగా యోగి సిద్ధరామయ్య**

**విశిష్ట అతిథిగా పాలచర్ల నాగేంద్ర చౌదరి**





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం భావవరం గ్రామంలో దుర్గమ్మ వారి గుడి వద్ద నరేంద్ర పట్నం ఉపమండలం హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగి సిద్ధరామయ్య, విశిష్ట అతిథిగా భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు, ముఖ్య వర్తగా డాక్టర్ తిరుపతిరావు, హాజరయ్యారు. ఈ సందర్భంగా గడప లోపల కులం, గడప దాటితే హిందువులం అనే నినాదంతో ఈ హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామని సనాతన ధర్మం, గోసంరక్షణ, హిందూ సంస్కృతి సంప్రదాయం కాపాడటమే లక్ష్యంగా హిందువులందరూ పనిచేయాలని ప్రతి ఒక్కరూ భగవద్గీత, ఇతిహాసాలను చదవాలని పాలచర్ల నాగేంద్ర చౌదరి పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందువులందరికీ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒక మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆయన అభిమాన గణం అభినందనీయులు.. సూర్య ఉపాసకులు విక్రమాదిత్య

**అన్నా క్యాంటీన్ లో ఉచిత అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**







**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఎన్టీఆర్ స్మారక మంత్రి వద్ద గత నాలుగున్నర సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత కాట్రావులపల్లి గ్రామానికి చెందిన సుంకర రమాదేవి జ్ఞాపకార్థం వారి భర్త మాజీ సర్పంచ్ సీతారామయ్య ఆర్థిక సహాయంతో నిర్వహించిన అన్న క్యాంటీన్ కు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, హైదరాబాద్ నుండి సూర్య ఉపాసకులు విక్రమాదిత్య హాజరై పేదలకు అన్నదానం చేశారు. ముందుగా ఎన్టీఆర్ స్మారక మందిరం లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఎన్టీఆర్ ఫోటో ఎగ్జిబిషన్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తో కలిసి విక్రమాదిత్య తిలకించారు. ఈ సందర్భంగా విక్రమాదిత్య మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగాఒక మహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను ఈ సందర్భంగా అభినందిస్తున్నానని ఎన్టీఆర్ పేదవారి ఆకలితో ఉండకూడదని కోరుకునే వారు అని వారి ఆకాంక్షను ఇక్కడ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, వారి అనుచర గణం, పాలచర్ల నాగేంద్ర చౌదరి వీరందరూ కలిసి ఉచిత భోజనం ప్రతి సోమవారం 500 మందికి ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తున్న వీరందరినీ అభినందించవలసిన విషయం అని అన్నం పరబ్రహ్మ స్వరూపం అది అందరికీ అందించాలి అనే కార్యక్రమం తీసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఒక గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తిని ఆయన కొని ఆడారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, తిరుమల శ్రీనివాస్, పాలచర్ల నాగేంద్ర చౌదరి, సుంక విల్లి రాజు, వేములకొండ జోగారావు, బోండా రాజేష్, దుర్గపు ప్రకాష్, అడబాల సత్తిబాబు, ఎండి కాజా, సాంబతుల చంద్రశేఖర్, నాగిరెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి... సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం)

**రెండో రోజు కొనసాగిన పల్స్ పోలియో కార్యక్రమం**



**కాకినాడ జిల్లా గండేపల్లి డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** సున్నా నుంచి ఐదేళ్ల పిల్లలకు పోలియో మహమ్మారి దరి చేరకుండా ఉండేందుకు వీలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యల్లమిల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లివీరవెంకటసత్యనారాయణ (య ల్లమిల్లి సీఎం) విజ్ఞప్తి చేశారు.పోలియో చుక్కలు కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం రెండో రోజు కూడా కొనసాగాయి. ఏఎన్ఎం ఉష ఆధ్వర్యంలో యల్లమిల్లి హైస్కూల్లో ఏర్పాటుచేసిన పోలియో బూత్ లో సోమవారం ఆయన టిడిపి నేతలతో కలిసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.పిల్లల తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సున్నా నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని పోలియో మహమ్మారి నుండి భావి భారత చిన్నారులు అందర్నీ కాపాడాలని ప్రభుత్వం మూడు రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగిస్తుందని మంగళవారం కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు.

## రామసముద్రం జెడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో గణిత జయంతి



**పుల్లల చెరువు డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం రామసముద్రం జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవము శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ముందుగా శ్రీనివాస రామాను చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు గణితం గురించి విద్యార్థులకు వివరిస్తూ ఒకప్పుడు లెక్కలు అంటే విద్యార్థుల్లో భయం ఉండేది. నేడు సులువుగా అర్థం అయ్యేలా బోధన సాగుతోంది. ఎక్కువ మందికి గణితంపై మక్కువ పెరిగింది. మిగిలిన సబ్జెక్టుల కంటే గణితంపై దృష్టి పెడుతున్నారు. ప్రభుత్వం కూడా గణితం సబ్జెక్టును అందరూ సులవులుగా అర్థం చేసుకునేలా పాఠ్య పుస్తకాలను మార్పు చేసింది. ప్రత్యేకంగా గణితం కోసం కొన్ని పాఠశాలల్లో ప్రయోగశాలలు ఏర్పాటు చేశారు. కాగా పిల్లలు గణితం పరిశీలన ద్వారా లెక్కించడం, కొలతలు తీసుకోవడం, సరి చూడటం, అంచనా వేయడం , ప్రయోగాలు చేయడం గురించి 8వ తరగతి వరకూ నేర్చుకుంటున్నారు. 9వ తగరతి నుంచి 12వ తరగతి వరకూ ఆల్జీబ్రా, జామెట్రీ, త్రికోణిమితి గురించి వివరంగా విద్యార్థులకు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ రమేష్ బాబు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు అత్యధిక ప్రాధాన్యతే టీడీపీ లక్ష్యం: ఎమ్మెల్యే గిత్త జయసూర్య..




**నందికొట్కూరు డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడమే తెలుగుదేశం పార్టీ ప్రధాన ఉద్దేశమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య సోమవారం అన్నారు. అందుకు నిదర్శనంగా కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలిగా గుడిసె కృష్ణమ్మను, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలిగా గౌరు చరితమ్మలను నియమించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో మహిళల సంక్షేమానికి అనేక ఉపయోగకరమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఎన్నికైన ఇరువురు జిల్లా అధ్యక్షురాళ్లకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధి హామీ పథకాన్ని క్రమబద్ధీకరణ తగదు

**సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా...**




**నందికొట్కూరు డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా నిర్వహించడం చేస్తూ గ్రామీణ పేదలు ,కష్ట జీవులు ఉపాధిని దెబ్బతీయడానికి చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రఘురామూర్తులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.లిస్థానిక నందికొట్కరు పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ఉపాధి కూలీలతో కలిసి సిపిఐ మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందిలిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచేందుకే మహాత్మా గాంధీ పేరు తొలగింపు అని ఇది జాతిపితను అవమానించడమేనని వారున్నారు గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి మహాత్మా గాంధీ పేరుని కొనసాగించాలని మోడీ ప్రభుత్వం చట్టాలు ,పథకాల పేర్ల మార్పుపై పెట్టే శ్రద్ధ దేశ ప్రగతి పై పెట్టాలన్నారు పథకాల పేర్ల మార్పు వల్ల అనవసర ఖర్చు తప్ప ప్రయోజనం లేదన్నారు ఉపాధి హామీ చట్టం ద్వారా ఏళ్ల తరబడి వ్యవసాయ కూలీలు ,కష్ట జీవులు గ్రామీణ కార్మికులు చేతివృత్తిదారులు ఉపాధి పొందుతున్నారు ఇది వారికి చట్టబద్ధమైన హక్కుగా మారింది కేంద్రం ఇటువంటి చట్టానికి పేరు మార్చి నిధుల కొరత ద్వారా నిర్వీర్యం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలపై కష్టజీవులు వ్యవసాయపులు ఆందోళననెలకొందన్నారు వారు తెలిపారు గతంలో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దానికి వికసిత్ భారత్– గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ ("వి.భి–జి రామ్ జీ") పథకాన్ని తీసుకొచ్చి గ్రామీణ పేదలను రోడ్డున పడేసిన చేశారు ఈ కొత్త పథకం గ్రామీణ పేదలు వ్యవసాయ కూలీల శ్రమను కార్పొరేట్లకు దోచుకునేందుకు ఉపయోగపడుతుందని ఇప్పుడు ఈ ఉపాధి పథకం కేంద్రం గాయ దర్శనం మారిందని తెలిపారు తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు కలాం మౌలాలి రాముడు జగదీష్ జయమ్మ రవి శ్రీలత శ్రీనివాసులు తదితరులున్నారు.

## సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ గ్రామీణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం



**నందికొట్కూరు డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మండలం ఎం.పి.డీ.వో ఏ.పీ.వో గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం లిబరేషన్ పార్టీ.జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు. మాట్లాడుతూ. భారతదేశంలో 2004 ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కమ్యూనిస్టు పది వామపక్ష పార్టీలు అన్ని రాష్ట్రాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని వంద రోజులు పని కల్పించాలని ధరలకు అనుగుణంగా కూలిని ఇవ్వాలని డిమాండ్ చేసి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలో . జాతీయ గ్రామీణ ఉపాధి అని పథకాన్ని అమలు చేయడం జరిగింది. ఈ పథకము వలన కూలీలు ఇతర రాష్ట్రాలకు.వలసలు వెళ్లకుండా పనులు చేసే అవకాశం ఉందన్నారు ఈ పనుల వలన రైతులకు కుంటలు చెరువులు కాలువలకు మరమ్మతులు చేయడానికి పూడికలు తీయడానికి ఉపయోగపడుతుందని ఈ పథకం గ్రామీణ ప్రాంత రైతు కూలీలకు ఉపయోగపడుతుందని దీని అమలు చేయడం జరిగింది అన్నారు అయితే ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని మున్సిపాలిటీ పట్టణాల్లో రద్దు చేసింది అన్నారు దీనివలన మున్సిపాలిటి లో ఉన్నటువంటి కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు మరి ఇప్పుడు ఈ పథకాన్ని మార్పు చేసి ఈ పథకానికి తూట్లు పొడిచే విధంగా పేరు మార్పు చేసి ఈ పథకాన్ని ఎత్తివేయడాకి ప్రయత్నిస్తుంని అందువలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాత విధానాన్ని కొనసాగించాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి అని పథకాన్ని పాత విధానాన్ని కొనసాగించాలనీ రోజువారి కూలీ 600 రూపాయలు మరియు 200 పని దినాలు కల్పించి పెండింగ్ లో ఉన్న ఉపాధి బిల్లులను తక్షణమే చెల్లించాలి ఉపాధి హామీ పని దగ్గర ప్రమాదం జరిగిన కుటుంబానికి ప్రభుత్వం 20 లక్షలు ఇవ్వాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చెరుకు చెర్ల గాబ్రెల్ మండల రామకృష్ణ. ఎస్ బి బి .ఎస్ ముత్తు జాబి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు









**పుల్లల చెరువు డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల పరిధిలో కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, పాటల పోటీలుతో పాటు విద్యార్థుల చేత జామితీయ ఆకారులు, టాలెంట్ టెస్టలు, పాటల పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థుల చేత మ్యాట్స్.ప్లీజ్ చెప్పించడం జరిగింది. టాలెంట్ టెస్ట్ రెస్పాన్ స్విచ్ లలో -ప్రథమం, ద్వితీయం వచ్చిన వారికి, బహుమతలు– ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు . పాటల పాటలతో ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకి గణిత జయంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ భారత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22ని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం ప్రకటించింది . భారత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ 125వ జయంతిని పురస్కరించుకుని మద్రాస్ విశ్వవిద్యాలయంలో 26 డిసెంబర్ 2011న ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ దీనిని ప్రవేశపెట్టారు . ఈ సందర్భంగా ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 2012ని జాతీయ గణిత సంవత్సరంగా జరుపుకుంటామని ప్రకటించారు. అప్పటి నుండి, భారతదేశ జాతీయ గణిత దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22 న దేశవ్యాప్తంగా పాఠశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో అనేక విద్యా కార్యక్రమాలతో జరుపుకుంటున్నారు. 2017 లో , ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరులోని కుప్పంలో రామానుజన్ గణిత ఉద్యానవనం ప్రారంభించడంతో ఈ రోజు ప్రాముఖ్యత పెరిగింది . దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటారు. మనిషి జీవితంలో లెక్కల ప్రమేయం లేకుండా ఒక్క రోజు కూడా గడవదు అనడంలో అతిశయోక్తి లేదు. పుట్టిన తేదీలు, ఇంటి బడ్జెట్, టైం మేనేజ్‌మెంట్, కూడికలు, తీసివేతలు, వెచ్చింపులూ ఇలా ఎన్నో విధాలా లెక్కలు మన జీవితంలో భాగమైపోయాయి. అలాగే కాంపిటేటివ్ ప్రపంచంలో నెగ్గాలన్నా లెక్కలు కీలకం. ఈ సబ్జెక్టును సాధన ద్వారా సులువుగా నేర్చుకోవచ్చునని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. డిసెంబరు 22న జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకునరు.. అలాగే కేజీబీవీ బాలికల విద్యాలయ గణితం ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ మనిషి జీవితంలో లెక్కల ప్రమేయం లేకుండా ఒక్క రోజు కూడా గడవదు అనడంలో అతిశయోక్తి లేదు. పుట్టిన తేదీలు, ఇంటి బడ్జెట్, టైం మేనేజ్‌మెంట్, కూడికలు, తీసివేతలు, వెచ్చింపులూ ఇలా ఎన్నో విధాలా లెక్కలు మన జీవితంలో భాగమైపోయాయి. అలాగే కాంపిటేటివ్ ప్రపంచంలో నెగ్గాలన్నా లెక్కలు కీలకం. ఈ సబ్జెక్టును సాధన ద్వారా సులువుగా నేర్చుకోవచ్చునని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. డిసెంబరు 22న జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకుని ప్రత్యేక కథ ఎప్పుడో అంతమైపోయిన జీవుల వయసు మొదలుకుని రాబోయే గ్రహణాల వరకు తెలుసుకోవాలంటే లెక్కలతోనే సాధ్యం. మన ఇంటి నుంచి వెళ్లబోయే ఊరికి దూరమెంత?.. దుకాణం నుంచి తెచ్చిన సరుకు బరువెంత? హిమాలయాల ఎత్తు ఎంత? అగాథాల లోతు ఎంత? ఇలా ఎన్నో అంశాలు లెక్కలు లేకపోతే లేనట్టే. ఇంత కీలకమైన సబ్జెక్టును వంటబట్టించుకుంటే ఆ విద్యార్థికి భవిష్యత్‌లో ఇక తిరుగే ఉండదని లెక్కల మాస్టార్లు చెబుతుంటారు. మనకున్న అపూర్వ గణిత మేధావులలో ఒకరైన శ్రీనివాస రామానుజన్ జయంతి డిసెంబరు 22ను జాతీయ గణిత దినోత్సవంగా పాటిస్తున్నాం. రామానుజన్ చిన్న వయసు నుంచే కష్టాలకు ఎదురీది పట్టుదలతో గణితం నేర్చుకుని ఆపై అధ్యయనం చేశారు. అనేక కొత్త అంశాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి ఉపాధ్యాయినీలు విద్యార్థులు పాల్గొన్నారు...

# కలెక్టరేట్ పీజీఆర్ ఎస్ లో 240 అర్జీలు స్వీకరించడం జరిగింది

**గ్రీవెన్స్‌లను ఎస్ ఎల్ ఎ గడువులోపే పరిష్కరించాలి**

**జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్**





**రాజమహేంద్రవరం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** గ్రీవెన్స్‌లను ఆర్థిక సంబంధిత పిర్యాదులు మరియు ఆర్థికేతర పిర్యాదులుగా విభజించడం జరిగిందని, గ్రీవెన్స్‌లో అందే ప్రతి అర్జీని నిర్దేశిత %బాూ% గడువును మించకుండా పరిష్కరించాల్సిందే అని ఇంచార్జి జిల్లా కలెక్టర్ / జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ పిజి ఆర్ ఎస్ హాల్ లో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ, ఆర్థిక సంబంధిత పిర్యాదుల పరిష్కారంలో కొంత ఆలస్యం జరిగినా సహించవచ్చుని, అయితే ఆర్థికేతర పిర్యాదులు మాత్రం తప్పనిసరిగా %బాూ% గడువులోపే పరిష్కరించాలి అని అధికారులను ఆదేశించారు. పోలీస్, ఏపీ ఈపీడీసీఎల్, రెవెన్యూ, సర్వే, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, రిజిస్ట్రేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్, ఐసిడిఎస్ శాఖల్లో %బాూ% గడువును మించి పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్స్‌లు ఎందుకు ఉన్నాయో సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. పెండెన్సీని తగ్గిస్తూ, అన్ని అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలని మేఘా స్వరూప్ స్పష్టం చేశారు. ఎండార్స్‌మెంట్‌ను స్పష్టంగా, సరైన విధంగా ఇవ్వాలని, సమస్యను పూర్తిగా అధ్యయనం చేసి క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల హెచ్‌ఓడీలు ప్రత్యేక దృష్టి సారించినప్పుడే గ్రీవెన్స్‌లకు నాణ్యమైన, సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

స్వీకరించిన కొన్ని అర్జీలు: గోపాలపురం మండలం రాజంపాలెం గ్రామంలోని చూపుడు కొండ ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉందని, దానిని స్వాధీనం చేసుకోవాలని స్థానిక గ్రామస్థుడు మద్దాల వెంకట రమణ అర్జీ అందజేశారు. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన ఇంటి శ్రీను, కనుపూరు గ్రామంలో తన వ్యవసాయ భూమి రీ-సర్వేలో తక్కువగా నమోదు చేయడం జరిగిందని, సరిచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రంగంపేటకు చెందిన పెందుర్తి లక్ష్మీ, వ్యవసాయ ఆధునీకరణ కోసం సబ్సిడీపై ట్రాక్టర్ కొనుగోలు చేసినప్పటికీ ఇప్పటివరకు సబ్సిడీ విడుదల కాలేదని అర్జీ అందజేశారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 240 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. శాఖల వారీగా పరిశీలిస్తే రెవెన్యూ శాఖకు 106, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు 68, హోమ్ శాఖకు 16, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ శాఖకు 9, మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ల శాఖకు 5, పరిశ్రమలు మరియు వాణిజ్యం, వ్యవసాయం మరియు సహకారం, మానవ వనరులు (పాఠశాల విద్య) శాఖలకు తలో 3 చొప్పున, ఆరోగ్యం, వైద్యం మరియు కుటుంబ సంక్షేమం, హౌసింగ్, వినియోగదారుల వ్యవహారాలు%-%ఆహారం%-%పౌర సరఫరాలు శాఖలకు తలో 2 చొప్పున, అలాగే శక్తి శాఖకు 1 దరఖాస్తు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, ఎస్డీసీ కే. భాస్కర్ రెడ్డి, వి. భాగ్యవతి, సిపివో ఎల్ అప్పల కొండ, డీఎస్పీ విద్య, డిడిఓ వి. శాంతామణి, డీఎస్వో వి. పార్వతి, డీఐపీఆర్వో కే. లక్ష్మీ నారాయణ, డీఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్. మూర్తి, జిల్లా సర్వే అధికారి బి. లక్ష్మీ నారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.



# హరేకృష్ణ తత్వానికి కొత్త వెలుగు విష్ణు భక్తుడు పూసలయ్య

**యానం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** యానాం శివారు గాడిమొగ గ్రామానికి చెందిన పూసలయ్య ఒక అపూర్వమైన విష్ణు భక్తుడిగా నేడు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. చదువుకోడానికి ఆ పల్లెలో సౌకర్యాల లోపాలు ఉన్నప్పటికీ శ్రమించి వాటిని లెక్కచేయకుండా పట్టుదలతో కఠిన శ్రమతో విద్యాభ్యాసం చేసి పి.హెచ్.డి పూర్తిచేశారు.అనంతరం సమీపంలోని రిలయన్స్ సంస్థలో ఉద్యోగం పొందారు, ప్రతిభ ఉన్నవాడు ఎప్పుడూ ఒకే చోట నిలవలేడన్నట్లుగా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆయన గల్ఫ్ దేశాలకు వెళ్లి ఉన్నత స్థాయికి ఎదిగారు.అక్కడ సంపాదన పెరిగినా భౌతిక సుఖాలకే పరిమితం కాకుండా హరేరామ%-%హరేకృష్ణ తత్వాన్ని పూర్తిగా ఆచరణలో పెట్టారు. స్వగ్రామమైన గాడిమొగ గ్రామమును మర్చిపోని పూసలయ్య గ్రామంలో చిన్నగా ఒక శ్రీకృష్ణ మందిరాన్ని నిర్మించారు,ఆయన చేసిన ఆధ్యాత్మిక సేవ ఫలితంగా నేడు గ్రామంలో ఎంతో మంది ప్రజలు విష్ణు భక్తులుగా మారారు.ప్రతి ఇంట్లో రాధా%-%కృష్ణుల చిత్రాలు దర్శనమిస్తుండగా, సంప్రదాయ దుస్తులు అయిన ధోతీ ధరించి, కృష్ణ నామ తిలకంతో గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో తిరుగుతూ కనిపిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ ఉన్న చాలా ఇళ్లల్లో భగవద్గీత ఉండటం విశేషం.ఇటీవల పూసలయ్య తమ స్వంత ఖర్చుతో గ్రామంలో ఒక దివ్య భవ్యమైన శ్రీకృష్ణ మందిరాన్ని నిర్మించారు,ఆదివారం ఆ మందిరం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి పలువురు పీఠాధిపతులు, యానాం ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలు,భక్తులు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భౌతిక విజయం సాధించిన తర్వాత కూడా ఆధ్యాత్మిక సేవకు అంకితమవడం ఒకగ్రామం మొత్తం జీవన విధానాన్నే మార్చడం పూసలయ్య విశిష్టతయని గాడిమొగ గ్రామం నేడు భక్తి,సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా మారిందంటే అందుకు ఆయన సేవలే ప్రధాన కారణమని గ్రామస్తులు పూసలయ్యను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రముఖ రంగస్థల కళాకారుడు సలాది సత్యకృష్ణ కు మెమెంటో ఇచ్చి సత్కరించడం జరిగినది.

# మహాత్మా నిన్ను మరొకసారి చంపేశారు

మమ్మల్ని క్షమించు

మోదీ గద్దె దిగే వరకు మా పోరాటం ఆగదు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు

వికసిత్ భారత్ జి రామ్ జి బిల్లును రద్దు చేయాలని సీపీఐ

బీకేఎంయూ అర్ధనగ్న ప్రదర్శన

కాకినాడ లో మోకాళ్లతో గాంధీ బొమ్మ వద్ద నిరసన





**కాకినాడ, డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పేరు మార్చడంపై నిరసిస్తూ సోమవారం సాయంత్రం స్థానిక గాంధీ బొమ్మ వద్ద మోకాళ్ళతో నిరసన చేపట్టారు అంతక ముందు రామారావు పేట సెంటర్ నుండి పార్క్ వరకు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు ఉప్పు సత్యాగ్రహ నేత, కుల మతాలకతీతంగా తన ఊపిరి వరకు ప్రజల కోసమే పనిచేసిన మహానుభావుడు అడుగుజాడల్లో నడవవలసిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆయన ఆనవాల్లు లేకుండా చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి, నిధులు ఎగ్గొడ్డానికే కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నింది. అందులో భాగంగానే ఆ మహాత్ముని పేరు తొలగించి తొలగించి వికజిత్ భారత్ జి రామ్ జి కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తుందని, ఆ మహాత్మా గాంధీ ఏం తప్పు చేశాడని పేరు మారుస్తున్నారని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలంతా చేయడానికి పని లేక, తినడానికి తిండి లేక సొంత ఊర్లు ఖాళీ చేసి వలసలు వెళ్లే పరిస్థితి దావరించిందని, అటువంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి దొరుకుతుంది అని సంతృప్తిపడేలోపే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే కూలీలకు పనులు లేకుండా పస్తులు ఉండే పరిస్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తుందని ఆయన అన్నారు, వాడదాటకముందు వాడ మల్లన్న వాడు దాటిన తర్వాత బోడి మల్లన్న చందంగా ప్రభుత్వం తయారయిందని కొత్త ఉపాధి పరిస్థితి దేవుడేరుగని, కూలీలు ఉపాధి ఎగ్గొట్టేందుకే పేరు మార్పు అని, నిధులు నిలుపుదల చేయుటకు ఈ కుట్ర అని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలను బతకనివ్వండి అని, అర్ధాకులకు గురి చేయొద్దని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరును కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వమే నిధులు మంజూరు చేయాలని మధు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ది రెడ్ల సత్యనారాయణ, బొబ్బిలి శ్రీనివాసరావు, సాకా రామకృష్ణ, సభ్యులు కె.వి రామయ్య, ఆనంద్ రావు, మధు, బొబ్బిలి ఈశ్వరరావు, బంగారు రాజేష్, మీసాల చక్రవర్తి, నిమ్మకాయలేశ్వరరావు, బంగారు హరికృష్ణ, కుమారి, నాగమణి కొండ తదితరులు మహిళలు పాల్గొన్నారు.

# శివారు ప్రాంతాల అభివృద్ధే మా ధ్యేయం

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

- 49వ డివిజన్‌లో రూ. 22 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం



**రాజమహేంద్రవరం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** నగరంలోని శివారు ప్రాంతాల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా తాను పని చేస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 49వ డివిజన్ సుబ్బారావు నగర్ %-%2లోని మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల వద్ద రూ. 22 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ అభివృద్ధి పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి శ్రీకారం చుట్టారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత పాలకుల్లా కాకుండా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రజా ఉపయోగకరమైన పనులు మాత్రమే చేయడం జరుగుతోంది. గత పాలకులు రోడ్లకు మధ్యలో డివైడర్లు కట్టి రాళ్లు అంటించి రోడ్లను ఇరుకు చేశారని, తాను ప్రజలు సంచరించే ప్రాంతాలు, ఎక్కువగా ప్రజలు నివసించే ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరుగుతోందన్నారు. నగర శివారు ప్రాంతాలైన 45, 46, 47, 48, 49 డివిజన్లల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. నగరంలో ప్రస్తుతం జరుగుతున్న, అలాగే జరిగిన అభివృద్ధి పనులు అన్నీ కలిపి సుమారు రూ. 290 కోట్ల పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు, వారి శారీరక వ్యాయామం కోసం నగరంలోని ప్రతి పార్కును అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. పుష్కరాల నాటికి నగరం ఒక సుందరంగా, పర్యాటక నగరంగా మారబోతోందన్నారు. ఆ దిశగానే ప్రభుత్వం కూడా ప్రణాళికలు చేస్తోందన్నారు. దానిలో భాగంగానే 2027లో జరగబోయే పుష్కరాల నేపథ్యంలో నగరంలోని పలు ప్రముఖ ప్రాచీన దేవాలయాల అభివృద్ధికి సుమారు రూ. 10 కోట్ల రూపాయాలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేయడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఒక నూతన అధ్యయనాన్ని ప్రారంభించిన సందర్భంగా 141 కాండిడేట్స్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు




స్టైపెండరీ కేడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల (ఎస్ సి టి పి సి) 9 నెలల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన... తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్






**రాజమహేంద్రవరం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ఈ శిక్షణా కాలాన్ని చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో పూర్తి చేసుకోవాలి.ప్రతి ఒక్కరూ హెల్పింగ్ నేచర్ను అలవర్చుకోవాలి. పోలీస్ డిపార్ట్మెంట్లో వచ్చే 30 సంవత్సరాలు మీరు రాష్ట్రానికి సేవ చెయ్యాలి....తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్., గారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ గారికి 4%ష్ట్ర% బెటాలియన్ కమాండెంట్ శ్రీ పి. సత్తిబాబు గారు మరియు ఇతర పోలీసు అధికారులు ఘన స్వాగతం పలికినారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి స్టైపెండరీ కేడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల (%ూజూజ%) 9 నెలల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల ను ఉద్దేశించి మాట్లాడుతూ... మీరందరూ గవర్నమెంట్ ఉద్యోగం సాధించడం గర్వ కారణమని, 9 నెలల పాటు సాగే ట్రైనింగ్ ను ఎంజాయ్ చేస్తూ, ఎటువంటి నెగిటివ్ థింకింగ్ లేకుండా క్రమశిక్షణతో పూర్తి చేయాలని అన్నారు. దుర అలవాట్ల జోలికి పోవద్దని, సమాజంలో ఉన్న కష్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, వాటి పట్ల మానవత్వంతో స్పందించి సహాయం చేయాలని సూచించారు. నక్సలైజాన్ని పూర్తిగా రూపుమాపడంలో ఏపీఎస్పీ(%ూూూ%) పాత్ర కీలకం అన్నారు. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల గురించి, డిపార్ట్మెంట్లో తన అనుభవాలను గురించి జిల్లా ఎస్పీ గారు వివరించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ గారు మాట్లాడుతూ...పోలీస్ శిక్షణ అనేది కేవలం శారీరకంగా కాకుండా మానసికంగా, నైతికంగా బాధ్యతాయుతమైన పోలీస్ సిబ్బందిని తయారు చేసే ప్రక్రియ అని పేర్కొన్నారు. శిక్షణార్థులకు శిక్షణా కేంద్రంలో సురక్షితమైన, క్రమబద్ధమైన, ప్రేరణాత్మక వాతావరణం కల్పించామని అన్నారు. మీ 9 నెలలు శిక్షణ అనంతరం పరీక్షల్లో 50% మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారికి మాత్రమే పోలీస్ కానిస్టేబుల్ గా అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాజమహేంద్రవరం 4%ష్ట్ర% బెటాలియన్ కి ట్రైనింగ్ నిమిత్తం వచ్చిన 141 మందిని ఉత్తమ పోలీస్ కానిస్టేబుళ్లుగా తీర్చిదిద్దుతామని మరియు సమాజంలో శాంతి భద్రతలు కాపాడడంలో, సైబర్ నేరాలు అరికట్టడంలో మెరుగైన శిక్షణను అందిస్తామని ఈ శిక్షణా కేంద్ర ప్రిన్సిపాల్ గా హామీ ఇస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) శ్రీ యల్. చెంచి రెడ్డి గారు, ట్రైనింగ్ అడిషనల్ కమాండెంట్ (%×/ఎ%) శ్రీ వి.వి. వి. సత్యనారాయణ గారు, అసిస్టెంట్ కమాండెంట్ ట్రైనింగ్ శ్రీ టి. నాగ శ్రీనివాస్ గారు, ఆర్ ఐ శ్రీ కె. నరసింహారావు గారు, ఆర్ ఐ (యూనిట్ లైసెనింగ్ ఆఫీసర్) శ్రీ జల్లు శ్రీనివాసరావు గారు, ఇన్స్పెక్టర్ (బొమ్మూరు) శ్రీ కాశి విశ్వనాథం గారు, ఇన్స్పెక్టర్ (డి టి సి) శ్రీ ఆర్ సుబ్రహ్మణ్యేశ్వర రావు గారు, ఇతర ఆర్ ఐ లు, ఆర్ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నానో యూరియా, నానో డి ఏ పి ఉపయోగాలపై రైతులకు శిక్షణ



**యర్రగొండపాలెం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ శాఖ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ప్రకాశం జిల్లా వారి సౌజన్యంతో మండలంలోని ఆమని గుడిపాడు రైతు సేవ కేంద్రం పరిధిలో నానో యూరియా మరియు నానో డీఏపీ ఉపయోగాల గురించి రైతులకు క్షేత్రస్థాయిలో డెమో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ, నానో యూరియా నానో డిఏపి పిచికారి చేయడం వలన మొక్కకు నేరుగా పోషకాలు అంది అధిక దిగుబడి పొందవచ్చు, నానో కణాల పరిమాణం వలన 80 శాతం కంటే ఎక్కువ నత్రజని మొక్కకు అంది వృధా తగ్గుతుంది. నేల గాలి మరియు భూమి కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు, ఆకులపై నేరుగా పిచికారి చేయడం వలన మొక్కకు నేరుగా పోషకాలు అందుతాయి, వరి, పత్తి, మిరప మరియు అన్ని కూరగాయ పంటలలో వాడుకోవచ్చు. నీటి వినియోగాన్ని తగ్గించవచ్చు, ఎకరానికి 500%ఎశ్రీ% నానో ఏరియా మరియు 500 %ఎశ్రీ% నానో డి ఏ పి పిచికారి చేసుకోవాలి అని రైతులకు సూచించారు. అనంతరం రైతుకు ఒక ఎకరాకు నానో యూరియా మరియు నానో డి ఎ పి బాటిల్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# యానంలో పలువురి న్యాయవాదులను కలిసిన ప్రముఖ న్యాయవాది షేక్ ఇస్మాయిల్.





**యానం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ న్యాయవాది పేదప్రజలకు ఆపదవస్తే నేనున్నానంటూ ముందుండే మహెూన్నత వ్యక్తి షేక్ ఇస్మాయిల్ బార్ కౌన్సిల్ ఎలక్షన్ లో పోటీ చేయడం జరుగుచున్నది.ప్రచార నిమిత్తం ఆయన సోమవారం యానంలో పలువురు న్యాయవాదులు మాజేటి నటరాజన్, కమిడి విజయ్ కుమార్,సలాది దుర్గా శ్రీనివాసరావు,ఎస్.ఎం తాజుద్దీన్ భాషా,ఎస్.ఎ ఖాదర్,ఉషారాణి,పి. ఆదినారాయణమూర్తి, ఐ.రామకృష్ణ తదితరులను కలిసి వారియొక్క ప్రధమ ఓటును ఆయనకి వేసి ఆయనను బలపరచాలని కోరారు.

# ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వ్యాపారుల తూనికలు కొలతల అవగాహన కార్యక్రమం



**చెరుకుపల్లి ,డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని నగలు దుకాణాల్లో తూనికలు, కొలతలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా ఉండాలని అసిస్టెంట్ కంట్రోలర్ పి లిల్లీ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చెరుకుపల్లి సంత బజారు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వ్యాపారుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా ఈనెల 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు రోజుకు ఒక విభాగంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ బి రామదాసు అన్నారు. షాపింగ్ మాల్స్, రైల్వే- బస్టాండ్ క్యాంటీన్లు, కిరాణా -ఆయిల్ మిల్స్, సంతలు ,పెట్రోల్ బంకులు, తదితర విభాగాలపై అవగాహన కల్పిస్తున్నట్లు మరో అధికారి కే నాగేశ్వరావు తెలిపారు . గోల్డ్ విక్రయ షాపుల్లో తూనికలు- కొలతలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ అనుమతి ధ్రువీకరణ పత్రాలతో కలిగి ఉండాలని, వినియోగదారునికి నగదు చెల్లింపు రసీదు స్పష్టంగా ఉండాలని, కొనుగోలు అమ్మకాలు సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని ఉండాలని తెలిపినట్లు ఆయా అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే వినియోగదారుల అవగాహన సదస్సులు అంటే ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఉండాలే కానీ కేవలం నగలు విక్రయ వ్యాపారస్తులుకు మాత్రమే అవగాహన కల్పించడమేమిటి...? అంటే నగలు విక్రయించే వ్యాపారులు అవగాహన లేకుండా అంత పెద్ద వ్యాపారాలు నిర్వహిస్తున్నారా....? అని వినియోగదారులు వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుల అవగాహన కార్యక్రమం అంటేనే పదిమందికి తెలిసే విధంగా ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించమని సూచించినప్పటికీ అధికారులు ప్రజానీకానికి ఏ విధమైన సమాచారం లేకుండా కేవలం వ్యాపారస్తుల వరకు మాత్రమే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అది కూడా సత్రంలో రెండవ అంతస్థులో నామమాత్రంగా కొద్దిసేపు మాత్రమే నిర్వహించి ముగించటం విశేషం. ఈ విధంగా చడీ చప్పుడు లేకుండా వ్యాపారస్తులకు మాత్రమే అవగాహన కార్యక్రమాలు పేరుతో ముగించేస్తే ఇక సామాన్య వినియోగదారులకి ప్రభుత్వ నియమ నిబంధనల పైన అవగాహన ఏమాత్రం కలుగుతుందని మహిళా వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఎందుకంటే ముఖ్యంగా బంగారం కొనుగోలు చేసేది నోటికి 90 శాతం మంది మహిళలే కావున. రోజురోజుకు బంగారం కొనుగోలు -విక్రయాలు పెరుగుతున్న కొద్దీ వినియోగదారులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల పైన ఎంతైనా ఉంది. ఇటువంటి కార్యక్రమాలను బహిరంగంగా నిర్వహిస్తే ఎంతోమంది వినియోగదారులకు మేలు చేకూరుతుందని, అవగాహన కలిగి నాణ్యమైన విక్రయాలను జరపటమే కాకుండా ప్రభుత్వానికి టాక్స్ రూపంలో ఆదాయం కూడా పెరుగు ఎందుకు దావతుపడుతుందని వినియోగదారులు, విద్యావంతులు వ్యక్తం చేస్తున్నారు. ఇకముందైన జాతీయ స్థాయిలో జరిగే ఇటువంటి కార్యక్రమాలను ప్రజలందరికీ అవగాహన కలిగే విధంగా నిర్వహించాలని వినియోగదారులు కోరుతున్నారు. అంతేకాకుండా ఇంతటి విలువైన వ్యాపారాల్లో ఏమైనా అవకతవకలు జరిగితే ప్రభుత్వం దృష్టికి తక్షణమే తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకునే విధంగా టోల్ ఫ్రీ నెంబర్లను కూడా వినియోగదారులకు తెలియజేసినట్లు అవుతుందని ప్రజానీకం వ్యక్తం చేస్తుంది.

# సోమరాజు మాస్టారు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సత్యప్రభ



**శంఖవరం: డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం కి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పెన్షనర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఉద్దగిరి సోమరాజు మాస్టారు ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరామర్శించారు. సోమరాజు మాస్టారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను జరిగిన ఘటన అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. సోమరాజు మాస్టారుకి మా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని ఆయన మృతి తీరని లోటు అని అన్నారు. సోమరాజు మాస్టారు ఏలేశ్వరం చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుండి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుకునేలా చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లంపకలోవ సొసైటీ చైర్మన్ వరుపుల రామకృష్ణ టిడిపి కౌన్సిలర్ బొదిరెడ్డి గోపి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా సీతారామంజనేయ భజన మండలి, అనంతపురం వారిచే భజన కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శివశంభో, ఈశ్వరభూతానం, పరమేశ్వరా నీకు పరిహాసమా, కైలాసగిరివాస, అమ్మలగన్నఅమ్మ, మహాదేవ శంభో, శంకరా శివశంకరా, ఎవరికి ఎవరయ్యా ఈశ్వరా, చాలదా ఈ జన్మ చాలదా మొదలైన పలు భక్తీగీతాలు, అష్టకాలు మొదలైన వాటిని రామాంజులరెడ్డి, నాగప్ప, చలమారెడ్డి, గోపాల్, రామచంద్రారెడ్డి, తిరుమలరెడ్డి, భాస్కరరెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు ఆలాపిస్తున్నారు. ఈ కార్యక్రమానికి తబలా సహకారాన్ని నారాయణ, హార్మోనిస్టు సహకారాన్ని రామారావు అందించనున్నారు. కాగా శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కానిర్వహించబడుతున్నాయిర్యక్రమాలు

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల అంగన్వాడి టీచర్స్ కు 5g సేవల కొరకు స్మార్ట్ ఫోన్లు అందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**శ్రీశైలం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం నియోజకవర్గంవేల్పనూరు నందు ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల అంగన్వాడీ టీచర్స్ కు ప్రభుత్వ ఆన్లైన్ సేవలు నిర్వహించేందుకు ఆధునిక 5%+% స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జెమిల్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు







**రౌతులపూడి డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** వై. ఎస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రౌతులపూడి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరన్ని ప్రత్తిపాడు నియోజకవర్గం కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబ ప్రారంభించారు.జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్వచ్ఛంధం గా రక్తం దానం చేసిన వారి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు మరియు పళ్ళు అందజేశారు.అనంతరం వృద్ధులకు దుప్పట్లు ,రగ్గులు అందజేశారు. గిరిబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అశేష ప్రజలు పండుగ వాతావరణంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నారని గతంలో ఏ నాయకుడు కి ఈ స్థాయి వేడుక జరిగిన సందర్భంలేదని గిరిబాబు అన్నారు. అనంతరం జననేత జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకని ఒక పండుగగా భావించి ఎంతో ఉత్సాహంతో పాల్గున్న ప్రతిఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివకుమారి జడ్పిటిసి లక్ష్మణ్ మూర్తి రౌతులపూడి వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు సిహెచ్ సత్యనారాయణ రౌతులపూడి ఉప సర్పంచ్ భాస్కర్ బాబు మాజీ డిసిసిబి డైరెక్టర్ పులి మధు గంగవరం సర్పంచ్ వెంకటరమణ రాజవరం సర్పంచ్ తిరుమల వెంకన్న దొర వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ఆలమూరు జనార్ధన స్వామివారి ఆలయానికి పోటెత్తిన భక్త జనం



**ఆలమూరు, డిసెంబర్ 22(అఖండ భూమి న్యూస్):** నారద ప్రతిష్టిత నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయానికి భక్తజనం పోటెత్తారు. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులందరికీ ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఈఓ బి. నరేంద్ర కుమార్ సాదర స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు స్వామివారి దర్శనానంతరం వారందరికీ తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయ వైశిష్టాన్ని, క్షేత్ర మహిమను వివరించారు.

## రితికా ఫౌండేషన్ బెస్ట్ నంది అవార్డు 2025 అందుకున్న ఆకొండి,ఆణివిళ్ళ.




**కాట్రేనికోన డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన గ్రామానికి చెందిన అన్నా చెల్లెలు అయిన ఆకొండి నాగ రవీంద్ర జోగయ్య శాస్త్రికి వాస్తు,జ్యోతిషం, సాహితీ, సామాజిక సేవలకు గాను, ఆకొండి వారి ఆడపడుచు అయిన డా. ఆణివిళ్ళ శ్రీవాణి సుబ్బలక్ష్మికి తెలుగులో ప్రాచీన సాహిత్య పరిశోధనలో ఇటీవల డాక్టరేట్ తీసుకున్న సందర్భంగా రితికా ఫౌడేషన్ వారు ద్వారకా తిరుమలలో దుశ్శాలువతో ఘనంగా సత్కరించి బెస్ట్ నంది పురస్కారం అందజేసారు. ఈ సందర్భంగా ఫ్రెండ్లీ క్లబ్ సభ్యులు గ్రంధి నానాజీ, తాతపూడి లక్ష్మీ నారాయణ మూర్తి, ఆకొండి ఉమామహేష్, సుంకర పవిత్ర, సుంకర బుజ్జి,చల్లా గోపి, రాధాకృష్ణ తాతపూడి కృష్ణ, ఆణివిళ్ళ ఉషా కిరణ్, యోగీరామ్, సూర్య కామేశ్వర రావు, ఫణికాంత్ మరియు పత్రికా విలేఖరులు, మిత్రులు, బంధువులు పలువురు అభినందించారు.

అఖండ భూమి

మంగళవారం 23 - 12 - 2025

## పెనుమల్లలో యూరియా కేంద్రం ప్రారంభం



**కాత్రేనికోన డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** పెనుమల్ల,లక్ష్మీవాడ సచివాలయం పరిధిలోసోమవారం యూరియా కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులకు అందుబాటులో యూరియా కేంద్రం ఉంటుందని కూటమి నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు చెల్లి సురేష్, నడింపల్లిసుబ్బరాజు పిఏసిఎస్ అధ్యక్షులు వంగవాసు చీకరుమిల్లి చక్రధర్ కాంద్రేగుల సత్య ప్రసాద్ కొండేటి చినబాబు చీకురుమిల్లి అబ్బాస్, మట్ట రమేష్,అగ్రికల్చర్ అసిస్టెంట్ మనోజ రైతులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు గొల్లపల్లి కృషితో మొంథా తుఫాన్

నష్టపరిహారంగా ప్రతీ రేషన్ కార్డుకు 3000 రూపాయలు మంజూరు.



**యానం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** యానం నియోజకవర్గంలో మొంథా తుఫాన్ నష్టపరిహారంగా యానం నియోజవర్గ లో ఉన్న 15,483 రేషన్ కార్డుదారులకు 3,000 రూపాయలు నష్టపరిహారంగా మొత్తం 4,64, 49,000 రూపాయలు తమతమ ఖాతాలలో ప్రభుత్వ ఉద్యోగుల కార్డులకు మినహాయించి జమచేయబడు తుందని యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గవర్నర్ కైలాష్ నాదన్ ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలిపిన గొల్లపల్లి.

## శ్రీశైల దేవస్థానం శ్రీ స్వామి అమ్మవార్ల హుండీ లెక్కింపు



**శ్రీశైలం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** శ్రీ స్వామి అమ్మవార్ల హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి మొత్తం రూ. 4,89,38,741/- నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 27 రోజులలో 25.11.2025నుండి22.12.2025 వరకు సమర్పించడం జరిగింది. అదేవిధంగా 570 %-% యుఎస్ఏ డాలర్లు, 47,సింగపూరు డాలర్లు, 20, సౌది అరేబియా రియాల్స్, 30- యు.ఏ.ఈ దిర్హమ్స్, 80, ఆస్ట్రేలియా డాలర్లు, 15 ఇంగ్లాడ్ పౌండ్స్, 25, కెనడా డాలర్లు, 14 %-% మలేషియా రింగిట్స్, 3, కత్తార్ రియాల్స్, 05 %-%న్యూజిలాండ్ డాలర్లు, 500 సౌత్ ఆఫ్రికా రాండ్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. కాగా అప్రైజర్ హాజరు కాని కారణంగా బంగారు, వెండి లెక్కించబడలేదు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు. అని శ్రీశైల దేవస్థానం కార్య నిర్వహణ అధికారియం శ్రీనివాసులు తెలిపారు

## చొప్పెల్ల లోని మూలపుంత ను సర్వే చేయించండి,ఎంఆర్వో,పంచాయతీ సెక్రటరీ లకు వినతిపత్రం ఇచ్చిన రైతులు



**ఆలమూరు, డిసెంబర్ 22(అఖండ భూమి న్యూస్):**మండల పరిధిలోని చొప్పెల్ల లోని మూలపుంత ను సర్వే చేయించండని సోమవారం నాడు సర్వే కొరకు ఆలమూరు వెళ్లి ఎమ్మార్వో కె జె ప్రకాష్ బాబు వార్కి, చొప్పెల్లలో పంచాయతీ సెక్రటరీ ఆర్ వెంకట లక్ష్మి దేవి కి ఆ పుంత పరిధిలోని అనేక మంది రైతులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఎంఆర్వో వారు తక్షణమే స్పందించి సర్వే కొరకు స్థానిక చొప్పెల్ల విఆర్వో, సచివాలయ సర్వేయర్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగినదని రైతులు తెలియజేసి రైతుల సమస్యపై వెంటనే స్పందించిన ఎంఆర్వో వారికి వారు ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రైతులు మద్దిరెడ్డి బాల, అడబాల ఆదినారాయణ, పల్ల దేవదాసు,మురకుండ బుల్లియ్య,పల్ల శ్రీనివాస్, పల్ల వెంకట్రావు,తిర్నాతి వెంకన్న,రాయుడు వెంకన్న,యర్రంశెట్టి ఏసుదాసు తదితరులు ఉన్నారు.

## పెద్దాపురం శ్రీ రాజా వత్సవాయి బుచ్చిసీతయ్యమ్మ జగపతి బహుదూర్ మహారాణి సత్రం ట్రస్ట్ బోర్డు నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా





**ప్రత్తిపాడు డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** పెద్దాపురంలో శ్రీ రాజా వత్సవాయి బుచ్చిసీతయ్యమ్మ జగపతి బహుదూర్ మహారాణి సత్రం ట్రస్ట్ బోర్డు నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార మహొత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరై, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ట్రస్ట్ బోర్డు పాలకవర్గ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. శ్రీ రాజా వత్సవాయి బుచ్చిసీతయ్యమ్మ జగపతి బహుదూర్ మహారాణి చేసిన సేవలు చిరస్మరణీయము అన్నారు.. ధర్మం, దానం, సేవా భావంతో సమాజ హితానికి అంకితమైన వారి జీవిత ప్రస్థానం నేటి తరానికి ఆదర్శమము అన్నారు.. మహారాణి ఆశయాలను కొనసాగిస్తూ సత్రం అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆమె సూచించారు.

## ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు





**అల్లూరి జిల్లా అనంతగిరి డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** మండలం లో ఆశ్రమ ఉన్నత పాఠశాలలు శివలింగాపురం, పెద్దబిడ్డ,అనంతగిరి బాలికల-2 లో జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా మండలం లో ఆశ్రమ పాఠశాలలో నందు ఈ రోజు ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామనుజన్ జన్మదిన వేడుకలు జరపడం జరిగింది. ఈ వేడుకలో మూడు ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్. సుబ్బారావు, డి కోగేశ్వరావు, బి మంగమ్మ, అలాగే ఆయా పాఠశాల లెక్కలు మాస్టర్ ఉపాధ్యాయులు, లెక్కల మాంత్రికుడు రామానుజన్ ని స్మరించుకుంటూ పూలమాల వేసి,విద్యార్థులకు సందేశాన్ని ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,కె వి ఎస్ ఎస్ రాజు ఎస్. రాంగోపాల్, జి కొండబాబు, పి నాగేశ్వరావు, కె సింహాద్రి, వి అప్పలనాయుడు, కొర్రా రాంచద్రారావు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా





**డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రెంఈడోసారి నియమితులైన శ్రీ జ్యోతుల నవీన్ కుమార్ ని ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా మర్యాదపూర్వకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నియోజవర్గానికి చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే నవీన్ కుమార్ కి శాలువా కప్పి సత్కరించి, జ్ఞాపికలు బహుకరించి, హృదయపూర్వక అభినందనలు తెలిపారు.. ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో పార్టీ అత్యంత కష్టకాలాన్ని ఎదుర్కొన్నప్పటికీ, జిల్లా స్థాయిలో తెలుగుదేశం పార్టీని క్రమశిక్షణతో, ప్రతిష్టాత్మకంగా ముందుకు నడిపించిన నాయకుడు జ్యోతుల నవీన్ కుమార్ ని ప్రశంసించారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు అపూర్వమని, అలాంటి నాయకుడికి జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి అవకాశం రావడం తగిన గౌరవమేనని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.. జిల్లా అధ్యక్షుడిగా మరోసారి బాధ్యతలు స్వీకరించిన నవీన్ కుమార్ పార్టీని మరింత బలోపేతం చేసి, ముందుకు తీసుకు వెళ్తారని ఆశిస్తున్నాను ఆమె అన్నారు...కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# గణిత దినోత్సవ వేడుకలు

ప్రతీ పాఠశాలలో ఒక శ్రీనివాస రామానుజన్ తయారు కావాలి

మండల విద్యాశాఖాధికారులు యర్రగొండపాలెం

**యర్రగొండపాలెం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** మండలం లోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నతపాఠశాల , యాపిల్ మరియు ముద్ర పాఠశాలలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంజనేయులు మల్లూనాయక్ లు ముఖ్య అతిధులుగా హాజరై కార్యక్రమాలు ప్రారంభించారు. శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ తమిళనాట జన్మించి భారతదేశానికి ఎంతో ప్రతిష్ట చేకూర్చిన గణిత మేధావి అనీ , 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరనీ ,గణిత శాస్త్రములో ఆర్యభట్ట, భాస్కరాచార్యులు తరువాత భారత దేశానికి గొప్ప పేరు తెచ్చిన మేధావి శ్రీనివాస రామానుజన్ అనీ అటువంటి మేధావిని స్మరించుకుని ,ఆయన జయంతి సందర్భంగా ఆయనజీవిత చరిత్రను తెలుసుకోవడం , విద్యార్థులకు తెలియచేయటం మన విధి అనీ అనీ తెలిపారు. ప్రతీ పాఠశాలలో కూడా చిన్నారులు చాలా ఉత్సాహంగా నేర్చుకుంటారనీ అలాంటి చిన్నారుల మెదళ్లుకు పదునుపెట్టి శాస్త్రీయ దృక్పధంతో బోధన జరిపితే ప్రతీ పాఠశాలలో కూడా శ్రీనివాస రామానుజన్ లను తయారు చేయవచ్చన్నారు.శ్రీనివాస రామానుజన్ తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు జిల్లా కుంభకోణం దగ్గర ఈరోడ్ లో నిరుపేద బ్రాహ్మణ దంపతులకు 1887 డిసెంబర్ 22న జన్మించారు.శ్రీనివాస రామానుజన్ 1892 లో కుంభకోణంలోని ఒక వీధిబడిలో ప్రాథమిక విద్యను ప్రారంభించారు.ఆయన తన పదవ ఏట ప్రాథమిక విద్యలో ఎంతో తెలివైన వాడి గా పేరు తెచ్చుకున్నారు. ఎటువంటి లెక్కన అయినా చిటికెలో చేసే రామానుజన్ ,పెద్ద సంఖ్యలో ని గుణకార ,బాగా హారాలను మెదడులోనే చేసి ఉపాధ్యాయులను అబ్బురపరిచే వారు మరో యంఇఓ శ్రీ మల్లూ నాయక్ గారు మాట్లాడుతూ 2012 సంవత్సరంలో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజు డిసెంబర్ 22 ను జాతీయ గణిత దినోత్సవం గా ప్రకటించారన్నారు.%+ూ% వై పాలెం %ఎవీ% ఖాసీం గారు మాట్లాడుతూ ఇది చాలా మంచి కార్యక్రమం అనీ విద్యార్థి దశ నుండే ఇలాంటి కార్యక్రమాలు చేయటంతో వారిలో ఆలోచనా విధానంలో మార్పులతో శాస్త్రీయ దృక్పథం పెంపొందించబడుతుందనీ మంచి ప్రాజెక్టులు తయారుచేయించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల వై పాలెం ఉపాధ్యాయులను అభినందించారు.జిహెచ్ యస్ వై పాలెం, మరియు జడ్ పి హెచ్ యస్ వీరభద్రాపురం లయందు విద్యార్థులు గణిత ప్రక్రియలు , ఫార్ములాలతో కూడిన చక్కని, గణిత ప్రదర్శనలు,రంగవల్లులతో , యాపిల్ మరియు ముద్ర పాఠశాలలలో గణిత మోడల్స్ ,త్రిమితీయాలు చక్కని ప్రదర్శనతో ఆకట్టుకున్నాయి.విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు ఆలోచించే విధంగా వున్నాయనీ కార్యక్రమాలు చక్కగా నిర్వహించినందులకు ఉపాధ్యాయులను %వీజూ% లు అభినందించారు.గణిత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బాపూజీ సుబ్బారెడ్డి మరియు యంఇఓ లు బహుమతులు అందజేశారు.గణిత ఉపాధ్యాయులను పూలదండ శాలువాలతో సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు సోమశేఖర్, వెంకట రాములు అన్సారీ, రేణుక, బాద్రయ్య సుబ్బాయమ్మ పాల్గొన్నారు.







## కాకినాడ జిల్లాలో టిడిపి ఎమ్మెల్యేలకు, ఇన్చార్జిలకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు కృతజ్ఞతా పర్యటన నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్ కాకినాడ జిల్లాలోని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలను కలిసి కృతజ్ఞతలు తెలియజేసేందుకు సోమవారం 80 కార్లతో ర్యాలీగా కృతజ్ఞతా పర్యటన నిర్వహించారు. ముందుగా ఇర్రిపాకలో తన తండ్రి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసి పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరంఅన్నవరం వెళ్లి శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు తేటగుంట క్యాంప్ ఆఫీస్ లో కలిసి ఘనంగా సత్కరించి ఫోటో ఫ్రేమ్ అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభను, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పను, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబును, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసి ఫోటో ఫ్రేమ్స్ జ్ఞాపికగా అందించారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ నేను రెండోసారి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడానికి సహకరించిన కాకినాడ జిల్లా టిడిపి నేతలు అందరిని కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసేందుకు ఈరోజు కృతజ్ఞతా పర్యటన నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల టిడిపి నాయకులు, జగ్గంపేట నియోజకవర్గంలోని టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌లో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ఉత్తర భారతం నుంచి వీస్తున్న శీతల గాలుల ప్రభావంతో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే చాలా తక్కువగా. నమోదవుతున్నాయి...

తెలంగాణ వాతావరణం: చలి పంజా..

తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు 'కోల్డ్ వేవ్' (చలిగాలులు) కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

సింగిల్ డిజిట్ నమోదు: మీరు చెప్పినట్లుగానే ఆదిలాబాద్, పటాన్‌చెరు, మెదక్ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 7ెసి - 8ెసి మధ్య రికార్డవుతున్నాయి.

హైదరాబాద్: నగరంలో కనిష్ట ఉష్ణోగ్రత 11ెసి- 13ెసి గా ఉండగా, శివారు ప్రాంతాల్లో 9ెసికు పడిపోయింది.

జాగ్రత్త: ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు కారణంగా విజిబిలిటీ తక్కువగా ఉంటుంది.

ముఖ్యమైన సూచనలు

ప్రయాణాలు: ఉదయం 9 గంటల వరకు పొగమంచు ఎక్కువగా ఉంటుంది, కాబట్టి హైవేలపై ప్రయాణించే వారు జాగ్రత్తగా ఉండాలి.

ఆరోగ్యం: ఆస్తమా, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు మరియు చిన్న పిల్లలు తెల్లవారుజామున బయటకు రాకపోవడం మంచిది.

ఏజెన్సీ ప్రాంతాలు: అరకు, లంబసింగి వెళ్లే పర్యాటకులు తగినన్ని ఉన్ని దుస్తులు (**Warm clothes**) వెంట ఉంచుకోవాలి.

## గురుమూర్తిని పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**యర్రగొండపాలెం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని కుందంపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒంటేరు గురుమూర్తికి ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదానికి గురైయి యర్రగొండపాలెం పట్టణంలోని ఉదయ్ రవీంద్ర హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి గురుమూర్తిని పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దు పార్టీ అండగా ఉంటుందన్నారు. గురుమూర్తి కుటుంబాన్ని పరామర్శించి ఎలాంటి అవసరం వచ్చిన నేరుగా నాకు చెప్పమని ధైర్యాన్ని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ ఉడుముల అరుణ రెడ్డి, యర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలా రెడ్డి,పెద్దారవీడు మండల పార్టీ అధ్యక్షులు పాలిరెడ్డి కృష్ణారెడ్డి,సర్పంచ్ అరుణ బాయి,నాయకులు ఓబుల్ రెడ్డి,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశాల కోసం ఆహ్వానం

**రాజపేట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సి, ఎస్టి, బిసి, జనరల్ గురుకులాలలో ప్రవేశం కొరకు నోటిఫికేషన్ విడుదల అయ్యింది. ఐదవ తరగతి వరకు బ్యాక్లాగ్ సీతలో అడ్మిషన్ల కొరకు అన్ని గురుకులాలకు కలిపి కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించి, సీట్లను భర్తీ చేయనున్నారు. డిసెంబర్ 12 నుండి వచ్చి జనవరి 21 వరకు 100 రూపాయలు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సెట్ కన్వీనర్, ఎస్సీ గురుకుల కార్యదర్శి కృష్ణ ఆదిత్య చెప్పారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 22 వరకు ఎంపిక చేసిన జిల్లా కేంద్రాలలో పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తుదారులు అప్లికేషన్ తో పాటు ఒక ఫోన్ నెంబర్ మాత్రమే అంగీకరిస్తామని అన్నారు. దరఖాస్తు సమయంలో అభ్యర్థి ఫోటో బదులు మరొకరు ఫోటో పెట్టి అప్లోడ్ చేస్తే, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దరఖాస్తుల ఎంపికలు ఉమ్మడి జిల్లాను పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. శ్రీ గురుకుల 83 పాఠశాలలకు 6640 సీట్లు. బీసీ గురుకుల 294 పాఠశాలలకు 28,680 సీట్లు. ఎస్సీ గురుకుల 235 పాఠశాలలకు 18,700 సీట్లు ఉన్నాయని అన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టి, జనరల్ పాఠశాలలో ఐదవ తరగతిలో దరఖాస్తు కోసం మొత్తం సుమారు 55వేల సీట్లు ఉన్నాయని చెప్పారు. గత ఏడాది 1.60 లక్షల దరఖాస్తులు వచ్చాయని గుర్తు చేశారు. గురుకులాలలో సీట్లకు బాగా డిమాండ్ ఉందని అన్నారు. ప్రతి ఏటా దరఖాస్తు చేసుకుంటున్నా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని వివరించారు. ఉచిత విద్య, వసతి, పుస్తకాలతో పాటు డైట్, కాస్మోటిక్ చార్జీలు చెల్లిస్తూ ఉండడం, ఉత్తీర్ణత కూడా 90 శాతానికి పైగా నమోదు కావడంతో ఈ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు పోటీ పడుతున్నారని అన్నారు. ఎంసెట్, క్యాట్, ఐసెట్, ఐఐటి, జేఈఈ వంటి పోటీ పరీక్షలు సైతం గురుకులాలలో చదివే విద్యార్థులకు ప్రైవేటు కళాశాలలకు దీటుగా శిక్షణ ఇస్తుండడంతో ఆదరణ మరింత పెరుగుతుందని జోనల్ అధికారి విద్యారాణి, భువనగిరి జిల్లా సమన్వయ అధికారి పి సుధాకర్ లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉద్యోగ భవిష్యత్తు కోసం గురుకులాలలో చేరాలని సూచించారు....

# విద్యార్థులను తీర్చిదిద్దే నిలయంగా ఎస్వీఎన్ పాఠశాల....











### ప్రభుత్వ విప్ బీర్ల వెల్లడి....

**యాదగిరిగుట్ట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీర్చిదిద్దిన ఎస్వీఎన్ పాఠశాల మరింత అభివృద్ధి చెంది, ఎంతోమందికి మార్గం చూపాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని ఎస్వీఎన్ పాఠశాల 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన త్రిలుమినా వేడుకలను ఆయన ప్రారంభించారు. ముందుగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్వీఎన్ లో ఆదర్శవంతమైన విద్యాబోధన ద్వారా ఎంతోమందికి మార్గం చూపారని అన్నారు, పేద పిల్లలను అక్కున చేర్చుకున్న ఎస్వీఎన్ పాఠశాల యాజమాన్యం, అధ్యాపక సిబ్బందిని కొనియాడారు. ఎస్వీఎన్ పాఠశాలతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎస్వీఎన్ పాఠశాలను తన సొంత పాఠశాలగా భావిస్తానని అన్నారు. గత మూడు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, క్రమశిక్షణకు మారుపేరుగా నిలవడం అభినందనీయం అని కొనియాడారు. పాఠశాల పురోభివృద్ధికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తన వంతుగా అన్ని రకాల సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. అవసరమైన చోట ప్రభుత్వ పరంగా తగిన సాయం అందేలా చూస్తానని చెప్పారు. విద్యా రంగంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ దూసుకుపోతున్న ఈ సంస్థ అభివృద్ధిలో తాను ఎల్లప్పుడూ భాగస్వామిగా ఉంటానని స్పష్టం చేశారు.

**ఉత్సాహంగా సాగిన వేడుకలు**

1995లో గొట్టిపర్తి భాస్కర్ దార్శనికతతో ప్రారంభమైన ఈ సంస్థ, ప్రస్తుతం ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి, డైరెక్టర్ వృతిక్ ఆధ్వర్యంలో అద్భుతంగా రాణిస్తోందని అతిథులు కొనియాడారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. డిసెంబర్ 31 వరకు కొనసాగే ఈ త్రిలుమినా ఉత్సవాల్లో అకడమిక్ ఎగ్జిబిషన్, క్రీడా పోటీలు మరియు పూర్వ విద్యార్థుల సమ్మేళనం వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు......



## రంగ రంగ వైభవంగా వేలాదిమంది గ్రామస్తుల మధ్య సారపాక సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన

- గుగులోత్ కిషోర్ శివరాం నాయక్

**బూర్గంపాడు, డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం సారపాక సర్పంచ్ గా ఉమ్మడి జిల్లాలోని అత్యధిక 3013 మెజార్టీ సాధించిన సర్పంచ్ గుగులోతు కిషోర్ శివరాం నాయక్ రంగ రంగ వైభవంగా అందరి సమక్షంలో నేడు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీడీఏ పీఓ అండ్ స్పెషల్ ఆఫీసర్ అయిన రాహుల్ పాల్గొని ప్రమాణ స్వీకారం చేయించారు.ఎంపీడీవో జమలరెడ్డి పాల్గొని 18 మంది వార్డ్ మెంబర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు.మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ ఖాన్, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పంచాయతీ ఈవో మహేష్ , కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, సిపిఐ, సిపిఎం,టి.ఎన్.టి.యు.సి, ఐ.ఎన్.టి.యు.సి,ఐ టి సి ఇండిపెండెంట్ యూనియన్ గోనె దారుగా పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే బహుజన సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొని ఘనంగా సన్మానం చేశారు. అనంతరం వేల మంది గ్రామస్తులకు భోజన ఏర్పాట్లు చేశారు..

అఖండ భూమి

మంగళవారం 23 - 12 - 2025

# నేడు జాతీయ రైతుల దినోత్స వం...

కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** భారత దేశం వ్యవసాయ ఆధారిత దేశం రైతు దేశానికి వెన్నుముక కానీ నేటి పరిస్థితు లు రైతుల ఆత్మహత్యల తో రైతు దైన్యమైన స్థితిలో ఉన్నా రు. చౌదరి చరణ్ సింగ్ రైతు నాయకుడు చౌదరి చరణ్ సింగ్ రైతుల హక్కుల కోసం జీవితాంతం పోరాడారు. వ్యవ సాయంగ్రామీణఅభివృద్ధి,సంస్కరణ లు వ్యవసాయవిధానా లు రైతుల కు మేలుచేసింది. రై తు బలంగా ఉన్నప్పుడే దేశం బలంగా ఉంటుంది అని ఆయ న విశ్వాసం.నేటి కాలం లో రై తులు అనేకసమస్యలనుఎదు ర్కొంటున్నారు.వాతావరణ మార్పులు, అనియత వర్షా లు,కరువులు, వరదలు పంట లనునష్టపరుస్తున్నాయి,పంటల ధరల అస్థిరత రైతు పండిం చిన పంటకు తగిన గిట్టుబాటు ధరలభించడంలేదు,పెరుగుతున్న సాగు ఖర్చులు విత్తనాలు ఎరువులు, పురుగుల మందు లు విద్యుత్ ఖర్చులు పెరుగు తుండగా ఆదాయం మాత్రమే అదే స్థాయిలో ఉంది.యువత వ్యవసాయం నుంచి దూరం కావడం లాభాలు తక్కువగా ఉండడంతో యువత వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాల వైపు వెళుతుంది ఇన్ని సమస్యలు ఉన్నా కూడా కొన్ని సానుకూల మార్పులు కూడా కనిపిస్తున్నాయి ఆధునికసాంకే తిక వినియోగం డ్రిప్ ఇరిగేషన్ సేంద్రీయవ్యవసాయంప్రభుత్వ పథకాలు పంటలబీమా,డిజిట ల్ మార్కెట్లు రైతు ఉత్పత్తి సంఘాలు,రైతుల అభివృద్ధి కి చేయవలసినవి పంటలకు గిట్టుబాటు ధరలు కచ్చితంగా అమలు చేయాలి. వాతావరణం అనుకూల వ్యవసాయం ప్రోత్సహించాలి రైతులకు సాంకేతిక శిక్షణ అందించాలి రుణ వ్యవస్థను సులభతరం చేయాలి




యువతను వ్యవసాయానికి ఆకర్షించే విధానాలు తీసుకురావాలి జాతీయ రైతు దినోత్సవం ఒక వేడుక మాత్రమే కాదు రైతుల జీవితాలపై మన బాధ్యతను గుర్తుచేసే రోజు రైతు సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది చరణ్ సింగ్ గారి ఆశయాలు ఆచరణలో పెట్టి రైతులకు గౌరవం భద్రత ఆదాయం అందించవలసిన బాధ్యత ఉంది రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు కొరివిలను తొలగించాలి ఉచిత విద్యుత్ తో పాటు సబ్సిడీలు అందించుటలో మార్కెట్ సౌకర్యాలు కల్పించడం లో ప్రభుత్వాలు తూతూ మంత్రంగా కాకుండా బాధ్యతగా అమలు చేయాలి నకిలీ విత్తనాల పైన కూడా ఉత్పత్తిదారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలి. రైతులు నకిలీ విత్తనాల వల్ల నకిలీ ఎరువుల వల్ల కూడా తీవ్రంగా నష్టపోతున్నారు పండిన పంట కూడా







సకాలంలో కొనుగోలు చేయక మధ్య దళారీలు ప్రవే శం చేసి రైతులకు తూతూ మంత్రంగా ధర చెల్లిస్తున్నారు. అందరికీ హక్కులున్నాయి కా నీ రైతు దేశానికి వెనుక చెప్పు కుంటున్నాం కానీఅతనికివెన్ను ముకనేమనందిగజారుస్తున్నాం.

# చేనేత రూరల్ మాఫీని వెంటనే అమలు చేయాలి

నేతన్న భీమా పెండింగ్ డబ్బులను విడుదల చేయాలి....

చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట నర్సు డిమాండ్...

**మోత్కూరు డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** ప్రభుత్వం చేనేత కార్మికులకు ప్రకటించిన వ్యక్తిగత చేనేత రుణమాఫీ అని వెంటనే అమలు చేసి, నేతన్న భీమా పెండింగ్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించి దాదాపు సంవత్సరం గడిచిన ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, కార్యదర్శి గంజి మురళీధర్ల నేతృత్వంలో హైదరాబాదులోని నాంపల్లి లో గల చేనేత, జౌళి శాఖ కమిషనర్ కార్యాలయం ముందు నవంబర్ 20న పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించామని గుర్తు చేశారు. ఆందోళన సందర్భంగా ప్రభుత్వం వెంటనే ఆర్థిక శాఖ నుండి చేనేత రుణమాఫీకి సంబంధించిన 32 కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారని చెప్పారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధులు జిల్లా చేనేత కార్యాలయాలకు వచ్చినట్లు జిల్లా చేనేత అధికారులు ప్రకటన సైతం చేశారని తెలిపారు. ఎన్నికల కోడ్ కారణంగా జాప్యం జరిగిందని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే చేనేత కార్మికుల రుణమాఫీ సంబంధించిన డబ్బులను వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోరినట్లు వివరించారు. ఎన్నికల కోడ్ ముగిసినందున వెంటనే చేనేత కార్మికుల రుణమాఫీ సంబంధించిన డబ్బులను వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. నేతన్న బీమా దాదాపుగా సంవత్సరం కాలంగా పెండింగ్లో ఉన్నాయని అన్నారు. వేతన భరోసా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, దేనికి అమలు కాలేదని ఆరోపించారు. తక్షణమే చేనేత సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని



నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ప్రజలే డబ్బులు ఇచ్చి సర్పంచులు గెలిపించారు

ప్రలోభాలను తిప్పి కొట్టి, ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలిచారు...

మునిపంపుల ఆదర్శం ప్రజాస్వామ్యానికి నిదర్శనం....

**రామన్నపేట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయినప్పటి నుండి డబ్బు, మద్యం ప్రలోభాలు తప్పవన్న భావన రాజకీయ వాస్తవంగా మారిన ప్రస్తుత కాలంలో యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామం ఓ అరుదైన ప్రజాస్వామ్య తీర్పు ప్రకటించింది. ఈ గ్రామంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీల మద్దతుదారులు పోటీ చేయగా, సర్పంచ్ ఎన్నికలలో ప్రముఖ పోటీ నెలకొంది. నోట్లు, మద్యం (చుక్క), మాంసాహారం (ముక్క), వెండి ఆభరణాల వంటి ప్రలోభాలకు పాల్పడిన రాజకీయాలను ప్రజలు తిరస్కరించి, నిజాయితీ, ప్రజాసేవనే మూలధారంగా ఉన్న యువ నాయకుడిని స్పష్టమైన మెజార్టీతో గెలిపించి ప్రజాస్వామ్యానికి ఊపిరి ఊదారు. ఎన్నికలలో పోటీ కేవలం ఓట్లకే పరిమితం కాలేదు. ఒకవైపు డబ్బు, మద్యం, బహుమతులు, వెండి ఉంగరాల వంటి ప్రలోభాల రాజకీయాలు ఒకవైపు నడవగా, మరోవైపు ఒక్క రూపాయి కూడా ఓటు కొనడానికి వినియోగించని నిజాయితీ రాజకీయాలు గ్రామంలో సాగాయి. ఈ రెండు దోరల మధ్య ముడిపంపుల ప్రజలు స్పష్టమైన తీర్పును ప్రకటించారు. ప్రలోభాలను పెంచుకోకుండా, ప్రజా సమస్యలు తెలిసి, ప్రజల మధ్య జీవించిన సిపిఐఎం పార్టీ మద్దతుతో బరిలోకి దిగిన యువ నాయకులు బొడ్డుపల్లి వెంకటేశానికి అండగా నిలిచారు. సర్పంచుగా ఎన్నికైన బొడ్డుపల్లి వెంకటేశం రాజకీయ వారసత్వం లేని సాధారణ యువకుడు, విద్యార్థి ఉద్యమాల నుంచి ప్రజా ఉద్యమాల వరకు సాగిన ఆయన పోరాటాలు గ్రామ ప్రజలకు సుపరిచితమే. త్రాగునీరు, ఉపాధి, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సమస్యలపై ఆయన చేసిన నిరంతర పోరాటాలే ప్రజల విశ్వాసానికి ప్రధాన కారణం అయ్యాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అందుకే ఆయన ఈ ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేయలేదు. గ్రామ ప్రజలే ఆయన ప్రచార బృందంగా మారి, ప్రచారాలు చేశారు. ఇంటింటా చందాలు, ప్రచార వ్యయం, ఎన్నికల ఏర్పాట్లు అన్నింటిని ప్రజలే భరించారు. ఓటు కొనకుండా, ప్రజలే డబ్బులు ఇచ్చి తమ అభ్యర్థిని గెలిపించడం ఈ గ్రామంలో కొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలికింది అని బహిరంగంగా చాటిచెప్పారు. ఫలితంగా 4504 ఓట్ల మెజార్టీతో ప్రజలు తమ పీపుల్ స్పష్టంగా ప్రకటించారు. ఇది కేవలం గెలుపు మాత్రమే కాదు, డబ్బు రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన బలమైన చెంపపెట్టు. ఈ పరిణామం భవిష్యత్తు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుంటే మరింత ప్రాధాన్యం సంతరించుకుంటుంది. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీ ఎన్నికలలో కూడా ఇలాంటి ప్రజా స్పృహ అవసరం. డబ్బు, మద్యం తీసుకొని ఓట్లు వేస్తే పాలన ప్రజల చేతుల్లో ఉండదు. ప్రజల కోసం పనిచేసే, ప్రజల మధ్య జీవించిన నాయకులకు అవకాశం ఇచ్చినప్పుడే స్థానిక సంస్థలు నిజమైన అభివృద్ధికి వేదికలు అవుతాయి. ఇలాంటి గ్రామాలు, ఇలాంటి నాయకులు ముందుకు రావాలంటే ప్రజలతోపాటు ప్రభుత్వాల బాధ్యత కూడా అంతే కీలకము అని ప్రజలు అంటున్నారు. నైతిక ఎన్నికలను ప్రోత్సహించే విధానాలు, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే చర్యలు తీసుకుంటే మునిపంపుల వంటి గ్రామాలు రాష్ట్రవ్యాప్తంగా రూపుదిద్దుకొని, ప్రజాస్వామ్యానికి వేదికలుగా నిలుస్తాయి.... ప్రజాస్వామ్యానికి బలం డబ్బులోకాదు, ప్రజల చైతన్యంలోనే ఉందన్న సత్యాన్ని ఈ గ్రామం మరోసారి ప్రపంచానికి చాటి చెప్పింది. మునిపంపుల గ్రామ ప్రజలు ఇచ్చిన తీర్పు ఒక్క గ్రామ కథకు మాత్రమే కాదు, రేపటి రాజకీయాలకు నూతన ఓరవడిక. ప్రజలకు ధైర్యం, పాలకులకు నిర్దేశం చేసిన మునిపంపుల ప్రజల నిజాయితీని దేశవ్యాప్తంగా చాటి చెప్పేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేయాలని పలువురు కోరుతున్నారు. డబ్బు కాదు, అసలైన శక్తి ప్రజలేనని గుర్తించినప్పుడే ఎన్నికల రంగంలో సామాన్యుల సైతం దిగుతారు...

## గ్రామాల అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగాలి

గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారం నిరంతరం ఉంటుంది....

ప్రభుత్వ విప్ బీర్ల...









**ఆలేరు డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గంలో ఎనిమిది మండలాల్లో గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన యాదగిరిగుట్ట మండలంలోని సైదాపూర్, వంగపల్లి, మాసాయిపేట, గౌరాయిపల్లి, రాజపేట మండలంలోని చల్లూరు, మిగత మండలలోని మరో 20 గ్రామల్లో గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పాలకవర్గానికి యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి కండువాలు, లడ్డు ప్రసాదాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే వి జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## రైలు భోగిల ప్రతి రంగుకు ఓ ప్రత్యేకత

**ఆలేరు డిసెంబర్ 22.(అఖండభూమి న్యూస్):** మనకు రైల్వేస్టేషన్లో ఎక్కువగా నీలం రంగు భోగి కనిపిస్తాయి. వీటిని ఐసిఎఫ్ కోచ్ లు అంటారు. ఇది గంటకు 70 నుండి 140 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ప్రధాన ఎక్స్ప్రెస్, లేదా సూపర్ ఫాస్ట్ రైళ్లలో ఉంటాయి. ఎరుపు రంగు భోగిలను ఎల్హెచ్బి కోచ్ లు అని అంటారు. ఇవి జర్మనీ సాంకేతికతతో పంజాబ్ రాష్ట్రంలోని కపుర్తాలలో తయారుచేస్తారు. ఇవి గంటకు 200 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. వీటిని రాజధాని, శతాబ్ది ఎక్స్ప్రెస్ లు అని పిలుస్తారు. ఆకుపచ్చ రంగు గల భోగిలను గరీబ్ రథ్ రైళ్లకు వినియోగిస్తారు.....




## ప్రజల నమ్మకానికి అనుకూలంగా పనిచేయాలి

టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె పిలుపు....









**ఆలేరు డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు గెలిపించుకున్న నూతన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రజల ఆశలకు అనుకూలంగా పాలన చేసి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మంతపురి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు, ఆశయాలకు అనుకూలంగా పనిచేసిన ప్రజాప్రతినిధులను ప్రజలు గుండెలకు హత్తుకుంటారని అన్నారు. ప్రజల మన్ననలు పొంది, గ్రామ అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసుల సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## సర్పంచ్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో విచిత్ర సంఘటన

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన...




**మహబూబాబాద్ డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని దామరవంచలో పోటీ చేసిన వారిలో ఇద్దరు గెలిచినట్లుగా ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారు. సోమవారం నాడు ఇద్దరూ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఏర్పాటు చేసుకున్నారు. ముందుగా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి స్వాతి మూడు ఓట్ల తేడాతో గెలిచినట్లు ఎన్నికల అధికారులు ధ్రువీకరించి, ధ్రువీకరణ పత్రం అందజేశారు. అరగంట అనంతరం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సుజాతను ఒక్క ఓటు తేడాతో విజయం సాధించినట్లు మరోసారి ప్రకటించి, సుజాతకు సైతం ధ్రువీకరణ పత్రం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అందజేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఇద్దరు తమ బంధుమిత్రులను ఆహ్వానించారు. ఈ విషయం తెలవడంతో అధికారులు ఏమి చేయాలో అర్థం కాక నెత్తి పట్టుకున్నారు....

## రాష్ట్ర అభివృద్ధి కోసం సహకరించని మంత్రి కిషన్ రెడ్డి

భువనగిరి ఎంపీ చామల ఆరోపణ....



**ఆలేరు డిసెంబర్ 22.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నయా పైస పనిచేయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై లేఖలు రాయడం సమంజసం కాదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ కిషన్ రెడ్డికి చేతనైతే ఢిల్లీ నుండి రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు తీసుకురావాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి 6 గ్యారంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని చెప్పారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీకి బహిరంగ లేఖలు రాయడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిజెపి పార్టీకి 8 ఎంపీ సీట్లు కట్టబెడితే రాష్ట్రానికి వారు తెచ్చిన నిధులు ఎన్నో బహిరంగ ప్రకటన ద్వారా తెలపాలని డిమాండ్ చేశారు. నిధులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రం అప్పులకుప్పగా మారుతుంటే కేంద్రం ఎందుకు చూస్తూ ఊరుకుందో చెప్పాలని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర వెనుకబాటు ధనానికి బిజెపి ప్రభుత్వం బాధ్యత కాదా అని ప్రశ్నించారు. మెట్రో ఫేస్ 2, మూసి పునర్జీవం, ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టుల గురించి రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, ఎంపీలు ఎందుకు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాల కోసం లేఖలు రాయడం కిషన్ రెడ్డి మానుకొని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కావలసిన నిధులను తెచ్చి, తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. లేకుంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు....

## పల్లె దవఖానకు ఫర్నిచర్ ను అందజేసిన మాజీ సర్పంచ్



**రాజపేట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బొంతుగుల గ్రామంలోని పల్లె దావాఖానకు గ్రామ మాజీ ఇంచార్జి సర్పంచ్ జోలుకుంట్ల రాంగోపాల్ రెడ్డి సోమవారం నాడు ఫర్నిచర్లు అందజేశారు. అనంతరం గ్రామపంచాయతీకి తన తల్లిదండ్రులు జోలుకుంట్ల రాజమ్మ రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్సు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన సిబ్బంది, గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## స్నేహితుడికి ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు



**రాజపేట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని చెల్లూరు గ్రామానికి చెందిన కరుణాకర్ ప్రమాదవశాత్తు బోరు మోటర్ పనిలో విద్యుత్ ప్రమాదానికి గురయ్యారు. హాస్పిటల్లో చికిత్స పొందిన ఆయన తన నివాసానికి వచ్చి, విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న పదవ తరగతి స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు స్నేహితుల ఊదరభావాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.

## రూపాయికే 30 రోజుల నిరంతర సేవలు.




**ఆలేరు డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** కొత్త ఖాతాదారులను ఆకర్షించేందుకు బిఎస్ఎన్ఎల్ తన ఉచిత సిమ్ సేవలను మరోసారి ముందుకు తీసుకువచ్చింది. క్రిస్మస్, కొత్త సంవత్సరం కానుకగా ఒక్క రూపాయి కే 30 రోజులపాటు నిరంతర సేవలను అందిస్తూ, రోజుకు 2జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్ లు అందించనున్నట్లు సంస్థ పేర్కొంది. సిమ్ ఉచితంగా లభించిన రూపాయితో రీఛార్జి చేస్తేనే పై సేవలు పొందవచ్చునని తెలిపింది. ఈ ఆఫర్ వచ్చే జనవరి 5 వరకు అందుబాటులో ఉంటుందని చెప్పింది....

## ప్రజావాణిలో 60 దరఖాస్తులు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి లో మొత్తం 60 దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతున్నదని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, డీడబ్ల్యూఓ (%ఙఔ%), వ్యవసాయం, విద్య, వైద్యం, పెన్షన్ తదితర శాఖలకు సంబంధించిన 60 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జడ్పీ సీఈఓ చందర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ప్రశాంత్



**ఆలేరు డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన అయ్యప్ప మలదారుల సన్నిధానంలో సోమవారం నాడు నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు ఆరే ప్రశాంత్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండపల్లి మహేష్ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మల దారులు, భక్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రశాంత్





**ఆలేరు డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన బెదరబోయిన యాకమ్మ వెంకటేష్, ఉప సర్పంచ్ గొట్టం విజయేందర్ రెడ్డి, వార్డు సభ్యులను సోమవారం నాడు మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు ఆరే ప్రశాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని గొలనుకొండ సర్పంచుగా పదవి బాధ్యతల స్వీకరించిన ఇందూరి యాదిరెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం శారాజిపేట నూతన సర్పంచ్ గా ఎన్నికైన కంతి మధు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి, ప్రజల మనలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోండ్రాజు శివశంకర్, మండల అధ్యక్షులు బండపల్లి మహేష్, నాయకులు చిలుకూరు సురేష్, అబ్బసాని బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు....

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

మంగళవారం 23 - 12 - 2025

# అక్రిడిటేషన్ జీవో జారీ చేసిన ప్రభుత్వం

డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్): రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇచ్చే మీడియా అక్రిడిటేషన్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, 'తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో (%+.ా.వీం.చీశీ%.252) జారీ చేసింది.

కొత్త నిబంధనల ముఖ్యాంశాలు

1. అక్రిడిటేషన్ కమిటీల కాలపరిమితి:
రాష్ట్ర స్థాయి (%ూహీూజ%) , జిల్లా స్థాయి (%ణహీూజ%) అక్రిడిటేషన్ కమిటీల పదవీ కాలం రెండేళ్లుగా నిర్ణయించారు. కొత్త కమిటీలు ఏర్పాటయ్యే వరకు పాతవే కొనసాగుతాయి.

2. అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు:
అక్రిడిటేషన్ కార్డు: ఇది ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా ఉపయోగపడుతుంది.
మీడియా కార్డు: డెస్క్ జర్నలిస్టులకు ఇచ్చే ఈ కార్డులు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం పొందేందుకు మాత్రమే పనికివస్తాయి.

3. డిజిటల్ మీడియాకు తొలిసారి నిబంధనలు:
డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రిడిటేషన్ ఇవ్వాలంటే సదరు వెబ్‌సైట్‌కు గత ఆరు నెలల్లో నెలకు కనీసం 5 లక్షల మంది విజిటర్స్ (%ఖఅఅనబవ ఎఱంఱశీతీం%) ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మీడియా కేటగిరీలో గరిష్టంగా 10 కార్డులు మాత్రమే ఇస్తారు.

4. ఎలిజిబిలిటీ క్రైటీరియా:
న్యూస్ పేపర్లు: కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవుతున్న దినపత్రికలే అక్రిడిటేషన్‌కు అర్హులు. %ూ=+×% రిజిస్ట్రేషన్ తప్పనిసరి.
ఎలక్ట్రానిక్ మీడియా: శాటిలైట్ ఛానళ్లు 50% వార్తా కంటెంట్‌ను కలిగి ఉండాలి. లోకల్ కేబుల్ ఛానళ్లు రోజుకు కనీసం 3 బులెటిన్లు టెలికాస్ట్ చేయాలి. జర్నలిస్టుల అర్హత స్టేట్ లెవల్ అక్రిడిటేషన్ కోసం డిగ్రీ విద్యార్హత లేదా ఐదేళ్ల అనుభవం ఉండాలి. నియోజకవర్గ, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి.

5. ఫ్రీలాన్స్ %ద% వెటరన్ జర్నలిస్టులు:
15 ఏళ్ల అనుభవం ఉన్న ఫ్రీలాన్సర్లు, 30 ఏళ్ల అనుభవంతో పాటు 58 ఏళ్లు నిండిన వెటరన్ జర్నలిస్టులు కూడా కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

కమిటీల నిర్మాణం: రాష్ట్ర కమిటీ (%ూహీూజ%): మీడియా అకాడమీ చైర్మన్ చైర్మన్‌గా, ఐఅండ్‌పిఆర్ కమిషనర్ కో-చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో వివిధ జర్నలిస్ట్ యూనియన్ల ప్రతినిధులు, పీసీఐ సభ్యులు ఉంటారు.
జిల్లా కమిటీ (%ణహీూజ%): జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, డీపీఆర్వో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.
నిబంధనల ఉల్లంఘన జరిగితే: అక్రిడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కార్డులను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. పోగొట్టుకున్న కార్డుల స్థానంలో డూప్లికేట్ కార్డు కోసం రూ.250 చెల్లించాల్సి ఉంటుంది.

## గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న బిక్షమయ్య....




బొమ్మలరామారం డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్): ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి, బొమ్మలరామారం, చౌదర్‌పల్లి, తుర్కపల్లి మండలంలోని మాదాపూర్, గోపాలపూర్, బిలియా తండా సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై నూతన పాలకవర్గాన్ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల ఆశలను అనుకూలంగా గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## యాదగిరిగుట్టలో జరిగే ఆత్మీయ సన్మాన సభలో పాల్గొననున్న మంత్రులు....

ప్రభుత్వ విప్ బీర్ల వెల్లడి....



ఆలేరు డిసెంబర్ 22.(అఖండభూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో గెలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్ లకు మంగళవారం నాడు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో పెద్ద ఎత్తున ఆత్మీయ సన్మాన సభను నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి వేంకట రెడ్డి, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు హాజరుకానున్నారని చెప్పారు. యాదగిరిగుట్ట పట్టణంలోని గోశాల వద్ద నుండి సుమారు 5000 మందితో భారీ ర్యాలీ నిర్వహించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సన్మాన సభలో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు....

## నూతన ఇందిరమ్మ గృహాలను ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...!




మునుగోడు మండలం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్): మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాలను ప్రారంభించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి...గ్రామానికి చెందిన నిరుపేదలైన మారగోని స్వామి అనంత రమేష్ గార్లకు మంజూరైన ఇందిరమ్మ గృహాల నిర్మాణం పూర్తి కావడంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు స్వయంగా వెళ్లి రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు... గౌరవ ఎమ్మెల్యే గారితో పాటు నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు..

## గ్రామపంచాయతీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్....




రాజపేట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో సోమవారం నాడు జరిగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పాల్గొని నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం లో నిర్వహించి, రాజకీయాలకు అతీతంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు....

## దోమకొండ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలి



తెలంగాణ దోమకొండ డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్): ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ఇరవత్ అనిల్ అన్నారు. దోమకొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సోమవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో దోమకొండ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఐరేని నర్సయ్య మాట్లాడుతూ గ్రామంలో ప్రజల శ్రేయస్సు కోసం ఐదు వందసార్లు నిర్వహిస్తామని ,దోమకొండ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి కోసం నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి అభివృద్ధి కృషి చేస్తామని, తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్ , రాష్ట్ర ఖరీఅభివృద్ధి సంస్థ చైర్మన్ ఇరవత్ అనిల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి, కైలాస్ శ్రీనివాసరావు, అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, మాజీ జడ్పీటిసి తిరుమల్ గౌడ్, ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. దోమకొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ఇరవత్ అనిల్

## ఇరుముడితో శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప మాలధారులు




రాజపేట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి మందిరంలో సన్నిధానంలో గల అయ్యప్ప మాలధారులు సోమవారం నాడు ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరారు. గురు స్వామి సంఘం మల్లేశం, సంగిసూరు రాజు, సందెల భాస్కర్ గౌడ్, బెజగం శ్రీనివాసులు, రాగిర్ కుమార్, ఈశ్వర్ తదితరులు ముందుగా శివాలయంలో సాంప్రదాయంగా ఇరుముడి కట్టుకున్నారు. గురు స్వామి పిండం శ్రీనివాసులు మంత్రోచ్ఛారణ చేస్తూ, స్వాములకు ఇరుముడి ప్రధానం చేశారు. శివాలయం తో పాటు గ్రామంలోని పలు ఆలయాలలో పూజలు చేసి, నారికేల సమర్పణ చేసి ప్రదర్శనగా ప్రధాన వీధులలో స్వామివారి నామస్మరణలతో గ్రామ పొలిమేర వరకు పాదయాత్రగా వెళ్లారు. అనంతరం ప్రత్యేక వాహనంలో శబరికి బయలుదేరి వెళ్లారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, గ్రామ అభివృద్ధి కోసం మండల దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప మాలధారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## బంజారా సాంప్రదాయ పద్ధతిలో సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన రాంజీ నాయక్....




రాజపేట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని పుట్టగూడెం గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి నరసింహులు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ ల ఆధ్వర్యంలో సోమవారం నాడు నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గా మూడవ రాంజీ నాయక్, ఉప సర్పంచ్ గా మాలోత్ బద్రి దేవుల నాయక్, వార్డు సభ్యులుగా మాలోత్ కుమార్ నాయక్, భూక్య మోనిక, మాలోత్ విజయ విట్టల్, బంగి నాయక్, భూక్య శివలక్ష్మి, అరుణ్ నాయకులు తమ బంజారా ఆచార్యుల బామన్ శివరాం జాదవ్ గోర్ల సిక్కువాడి పూజాపాట్ తో ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఇక్కడ నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా రాంజీ నాయక్ చౌహాన్ మాట్లాడుతూ తండాను ప్రత్యేక ఆదర్శంగా చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు, సహచర మిత్రులు సహకరించి, గ్రామ అభివృద్ధిలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు....

## ఇచ్చిన మాటకు కట్టుబడిన సర్పంచ్

- లంకమల్లారం సర్పంచ్ పూనెం రమేష్
- గ్రామపంచాయితీలో సొంతంగా వీధి లైట్లు ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు




మణుగూరు, డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్): మణుగూరు మండలం లంకమల్లారం గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో వార్డులతో సహా సర్పంచ్ పదవిని కైవసం చేసుకొని ఆ పంచాయితీలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థుల సైతం తిరుగు లేని విజయం సాధించిన విషయం తెలిసిందే.ప్రస్తుతం సోమవారం గెలుపొందిన అభ్యర్థుల ప్రమాణ స్వీకారం వేడుకల్లో ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే ప్రజలకు కోరిక మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని ప్రజా సేవే తన లక్ష్యం సర్పంచ్ పూనెం రమేష్ తన సొంత ఖర్చులతో గ్రామ పంచాయితీలో వీధి లైట్లు వేయించడం జరిగింది. సర్పంచుగా గెలుపొందిన సందర్భంగా అధికారంలో ఉన్న పంచాయితీలో వెలుగులు వేదజల్లాలని,కారు చీకటిలో మగ్గుతున్న ప్రజలకు వెలుతురు పంచాలని ఈ యొక్క నిర్ణయం తీసుకోవడంతో స్థానిక గ్రామస్తులు, ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తూ.. ముందు ముందు రోజుల్లో మరెన్నో మంచి పనులు చేయాలని, ప్రజలకు అండగా నిలవాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో గనిబోయిన సుధీర్, ములకల సుధీర్, పాయం రవి చంటి,సరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఆటో అడ్డాలను యథావిధిగా ఉంచాలని సబ్ కలెక్టర్ ఏవో%ద%మున్సిపల్ కమిషనర్ లకు వినతి

పాత బస్టాండ్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలి: దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి




బెల్లంపల్లి డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం సీఐటీయు ఆధ్వర్యంలో సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తా వద్ద మంచిర్యాలకు వెళ్లే బస్టాండ్ వెనకాల ఉన్న ఆటో అడ్డాను పరిశీలించడం జరిగింది.అనంతరం సబ్ కలెక్టర్ ఆఫీస్ ఏవో కు అలాగే మున్సిపల్ కమిషనర్ కు సీఐటీయు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ..కాంట చౌరస్తా వద్దనున్న ఆటో అడ్డా గత 20 ఏళ్లుగా ఉందన్నారు.ప్రస్తుతం ఈ అడ్డా మీదా సుమారు వందలాది మంది ఆటో కార్మికులు ఉన్నారు.ప్రతిరోజు వేలాది మంది ప్రజలను వారి గ్రామాలకు తరలిస్తుంటారు.ప్రస్తుతం మున్సిపల్ అధికారులు పబ్లిక్ టాయిలెట్స్ ఇదే ఆటో అడ్డా వద్ద నిర్మిస్తాం అనడం సరైంది కాదన్నారు.పక్కన కూడా (సింగరేణి) ఉచిత టాయిలెట్స్ ఉంది.వాటిని ఉపయోగంలోకి తీసుకొస్తే బాగుంటుందన్నారు.కానీ ఓకే దగ్గర రెండు టాయిలెట్స్ నిర్మించడం ఎందుకని మున్సిపల్ అధికారులు పునరాలోచించి పాత బస్టాండ్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలన్నారు.అదే విధంగా ఆటో కార్మికుల జీవనోపాధిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు,చల్లూరి దేవదాస్ సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు కట్ట రాంకుమార్ ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు,ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రసవించిన వార్డ్ మెంబర్ ను పరామర్శించిన పొదెం వీరయ్య



భద్రాచలం, డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్): దుమ్ముగూడెం మండలం,కొత్త దంతెన గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాగమణి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితురాలై నాగమణి తన 9 వ నెల ప్రసవానికి సుమారు 10 రోజుల ముందు కాంగ్రెస్ పార్టీ తరఫున వార్డు సభ్యురాలిగా నామినేషన్ దాఖలు చేసి,పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఎన్నికల్లో విజయం సాధించడం అభినందనీయమని అన్నారు.ఎన్నికల్లో గెలిచిన మరుసటి రోజే పండంటి బిడ్డకు జన్మనిచ్చిన నాగమణి పట్టుదల,ధైర్యం,కాంగ్రెస్ పార్టీపై ఆమెకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాగమణిని ప్రత్యేకంగా ప్రశంసిస్తూ,ఆమెకు మరియు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల హృదయాలను గెలుచుకుంటూ ముందుకు సాగుతోందని,కార్యకర్తల కష్టానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పొదెం వీరయ్య తెలిపారు.

## చెక్ బౌన్స్ కేసులో ఒకరికి సంవత్సరం జైలు శిక్ష పదిహేను లక్షలు రూపాయల జరిమానా



బెల్లంపల్లి డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో గత 2021 సంవత్సరంలో బంక కుమార్ అనే కాల్టెక్స్ ఏరియాకు చెందిన వ్యక్తి పిర్యాధిదారుకు నేరేస్తుడు దాసరి విజ్ఞాన్ అనే బూడిదగడ్డ బస్తీకి చెందిన అతడు బంక కుమార్ కు ఇచ్చిన 12 లక్షల చెక్ బౌన్స్ కావడంతో జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ బెల్లంపల్లిలో కేసు వేయగా సోమవారం నేరం రుజువు కావడంతో నేరస్తుడు ఐన దాసరి విజ్ఞాన్ కు బెల్లంపల్లి మెజిస్ట్రేట్ జే.ముకేశ్ నేరస్తుడికి సంవత్సరం జైలుశిక్ష అలాగే పది హేను లక్షల రూపాయల జరిమానా విధించినట్లుగా బెల్లంపల్లివన్ టౌన్ ఎస్ హెచ్ఓ కే. శ్రీనివాస్ రావు తెలిపారు...

## మూగ, చెవిటి విద్యార్థులకు ప్రత్యేక పాఠశాల నిర్మాణ పనులు వేగవంతం....



ఆత్మకూరు ఎం డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలలో గత ఆరు మాసాల క్రితం మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులు భవిత భవనం మూగ, చెవిటి వారి కోసం ప్రత్యేక పాఠశాల మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య కూరగా తక్షణమే స్పందించి మంజూరు చేశారు. ఆ భవన నిర్మాణ స్లాబ్ పనులు సోమవారం నాడు పూర్తి అయ్యాయి. ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తవిటి రాములు, ఎద్దు వెంకన్న, గూడపూరి స్వామి, త వెంకన్న, ఎలగందుల స్వామి తదితరులు పాల్గొన్నారు....

## ప్రమాణస్వీకారం చేసిన ఫరీద్ పేట్ గ్రామ సర్పంచ్ జిడిపల్లి నరసింహారెడ్డి..






కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్): కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామ సర్పంచ్ గా జీడిపల్లి నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ గా కోల బాలగౌడ్ 11 మంది వార్డు సభ్యులు సోమవారం గ్రామపంచాయతీ వద్ద పదవి ప్రమాణ స్వీకారం పాల్వంచ మండల ఎంఈఓ అధికారి రామ్మోహన్ రావు చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అందరినీ కలుపుకొని, సహకారంతో అభివృద్ధికి ముందుకు పోతామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు యువత పెద్దలు నాయకులు పాల్గొని అంబేద్కర్, చాకలి ఐలమ్మ, ఛత్రపతి శివాజీ, గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి. భారీ ఎత్తున బాణా సంచి పేల్చి ర్యాలీగా ఊరేగింపు నిర్వహించారు.

## స్మశాన వాటిక ప్రహరీ గోడను కూల్చివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి....

బహుజన స్మశాన వాటికల పరిరక్షణ సమితి డిమాండ్....

భువనగిరి డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల తాతానగర్ స్మశాన వాటిక చుట్టూ మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రహరీ గోడను కూల్చిన వారి పెన్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బహుజన స్మశాన వాటికల పరిరక్షణ సమితి అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మదిరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు మున్సిపల్ కమిషనర్ కు ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాధు విజయకుమార్ లతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాతానగర్ స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడను తొలగించి, అందులోని సమాధులను సైతం తొలగించి, తిరిగి ప్రహరీ గోడ పునర్నిర్మాణం చేపడుతున్న ఎంకర్ల వెంకటేష్, నర్ల నర్సింహారావు, పూస అంజనేయులుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే బహుజన స్మశాన వాటికల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు....

## సిపిఐ లో పలువురి చేరిక...



రాజపేట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలో సిపిఐ జిల్లా నాయకుడు చిగురుల లింగం ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు సోమవారం నాడు చేరారు. ఈ సందర్భంగా చిగుళ్ల లింగం నూతనంగా చేరిన వారి మెడలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం రాజులేని పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. చల్లూరు గ్రామంలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. సిపిఐ పార్టీలో చేరిన వారిలో గుంటి యాదగిరి, షేక్ బికారి సాహెబ్, ఉప్పంతల రామకృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూలపోయిన, నాయమైన వెంట రమేష్, తదితరులు పాల్గొన్నారు....

## విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అధికారులు సూచనలు

-.పాల్గొన్న జిల్లా అధికార యంత్రాంగం
- పలు బృందాలు అవగాహన సదస్సు
కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజ్



భూర్గంపహాడ్, డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మాక్ డ్రిల్ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ విపత్తుల పై ఎస్పీఅవగాహన కల్పించే విధంగా ముందు జాగ్రత్తల పై ప్రసంగించారు.ఎన్.సి.సి విద్యార్థులతో విపత్తుల పై జాగ్రత్తల గురించి మీరు ఏ విధముగా స్పందిస్తారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జాయింట్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ తో పాటు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,మండల తాహసీల్దార్ ప్రసాద్, స్థానిక ఎస్ఐ మేడ ప్రసాద్ , ట్రైనీ ఎస్ఐ దేవ్ సింగ్ తో పాటు ఫైర్ సిబ్బంది,డిడిఆర్ఎఫ్,టి.జి. ఎస్.డి ఆర్.ఎఫ్,ఎన్.సి.సి,టి.జి. ఎస్.పి,ఎన్పిసిబ్బందులు, ఐటిఐ సిబ్బంది అదేవిధంగా జిల్లా,మండల స్థాయి అధికారుల వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు....

రాజపేట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్): జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని జాల గ్రామంలో గల సెయింట్ జేకరయ్యాస్ ఉన్నత పాఠశాల (ఇంగ్లీష్, తెలుగు మీడియం) లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులలో గణితంపై ఆసక్తిని పెంపొందించేందుకు రామానుజన్ గణిత ప్రతిభ పోటీలను నిర్వహించారు. ఈ పరీక్షలకు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణిత శాస్త్ర ప్రాముఖ్యతను, రోజువారి జీవితంలోని గణిత వినియోగాన్ని పాఠశాల కరస్పాండెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి విద్యార్థులకు వివరించారు. పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని వి జ్యోష్న, విజయ బహుమతిని ఎండి జాయేద్ లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ కోఆర్డినేటర్ మున్నే విరయ కుమార్, ఉపాధ్యాయులు భగత్ సింగ్, యాకూబ్, నాగేందర్ రెడ్డి, నాగేశ్వర్, అశోక్, శ్రీనివాసులు, కృష్ణ బాయ్, కళ్యాణి, శైలజ, పల్లవి, రమ్య, శిరీష, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

## బోయపల్లి సురేందర్ గారి అకాలమరణం ఊహించనిది...!

**కుమారుడి ప్రమాణస్వీకారం రోజే తండ్రి మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది**

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్



**చండూరు మండలం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండలం తుమ్మలపల్లి మాజీ గ్రామ సర్పంచ్ బోయపల్లి సురేందర్ గారి అకాల మరణం ఊహించనిదని, కుమారుడు బోయ సురేష్ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసే రోజే తన తండ్రి బోయ సురేందర్,మరణించారన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసిందన్నారు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి...బోయ సురేందర్ మరణించారన్న వార్త తెలియగానే చండూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న సురేందర్ కుమారుడు బోయపల్లి రమేష్ ను, ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన బోయపల్లి సురేష్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు... అకాల మరణానికి చింతిస్తూ మాజీ సర్పంచ్ గా పనిచేసిన బోయపల్లి సురేందర్ కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు.. తన ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి ఎల్లవేళలా సపోర్టుగా ఉంటానన్నారు...ఎమ్మెల్యే తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు...

## నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ లను సన్మానించిన : కురుపాటి గణేష్...!



**చండూరు మండలం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండలం కొండాపురం గ్రామ స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కొండాపురం గ్రామ సర్పంచ్ గా ఘన విజయం సాధించిన గిరి కరుణాకర్ గౌడ్ ను మరియు కొండాపురం గ్రామ ఉపసర్పంచ్ గా గడ్డం యాదయ్య ప్రమాణ స్వీకర మహోత్సవానికి హాజరై... వారిని శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్.... ఈ కార్యక్రమంలో వారితో పాటు శంకర్ నాథ్,మల్లేష్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ గట్టుప్పల్ మండల అధ్యక్షులు భీమనపల్లి లింగస్వామి,చండూరు మండలం ఏఐఎస్ఎఫ్ నాయకులు గడ్డం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## ప్రమాణ స్వీకార సమయంలో ఆందోళన చేసిన వార్డు సభ్యులు, పోలీసు బందోబస్తు మధ్య కార్యక్రమం

**బంధువులు, పోలీసుల బందోబస్తు మధ్య సర్పంచ్, ఉపసర్పంచ్ ప్రమాణస్వీకారం...**



**రాజపేట డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బంధువుల గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సోమవారం నాడు రసభాసగా మారింది. పోలీసుల బందోబస్తు మధ్య ఈ కార్యక్రమం అధికారులు నిర్వహించారు. పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రత్యేక అధికారి ఇంద్రకరణ్ ఖనిత నిర్వహిస్తున్న సమయంలో 9 మంది వార్డు సభ్యులు, పలువురు గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఉప సర్పంచ్ ఆవిడ ఎన్నిక అక్రమం అంటూ వాదించారు. పోలీసుల ప్రమేయంతో స్టేషన్ ఇంచార్జి ఏఎస్ఐ ప్రకాష్ బందోబస్తు మధ్య సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య, ఉప సర్పంచ్ ఆబిద్, మరో ఇద్దరు వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. మిగిలిన 9 మంది ప్రమాణ స్వీకారం చేయబంటు గ్రామపంచాయతీ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేసి, నినాదాలు చేశారు. ఉప సర్పంచ్ గా ఆబిద్ ఎన్నిక ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా జరిగిందని ఆరోపించారు. ఈ విషయమై చర్యలు తీసుకోని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన జరుగుతున్న సమయంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు బాధ్యతలను స్వీకరించారు....

## G.O 252 ను వెంటనే సవరించాలి - ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్



**డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** 'తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్–2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో (%+.ా.వీం.చీశీ%.252) జారీ చేసింది. ఇది పూర్తిగా పని చేసే జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఉందని, దీనిని వెంటనే సవరించాలని ( %×ఖీఔజీ - ుఔజీఖీ% ) ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్లు ఇవ్వడానికి ఆగమేఘాల మీద తీసుకువచ్చిన జీవో చిన్న పత్రికలను చిదిపేస్తూ ములిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు చేసింది ప్రభుత్వం. వెంటనే జీవోను సవరించాలి లేదంటే తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులందరూ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గత రెండు సంవత్సరాల నుంచి చైర్మన్ గా కొనసాగుతూ చిన్న పత్రికల నోట్లో మట్టి కొడుతున్నారని దుమ్మెత్తారు. ఇకనైనా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకొని జీవోను రద్దు చేయాలి. లేదంటే సవరించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో జర్నలిస్టుల ఆవేశాన్ని చవిచూడాల్సి వస్తుందని తెలిపారు.

## భారత మానవ హక్కుల సంస్థ ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు సన్మానం....



**ఆలేరు డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు, శర్బనాపురం గ్రామ సర్పంచులుగా డిసెంబర్ 11న జరిగిన ఎన్నికలలో విజయం సాధించిన జూకంటి అనిల్, మొగులగాని నరసింహులను సోమవారం నాడు భారత మానవ హక్కుల సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారత మానవ హక్కుల సంస్థ జిల్లా కార్యదర్శి మంగ నరసింహులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు రాజకీయాలకు అధికంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బబ్బూరి పోశెట్టి, నాయకులు బండ శ్రీనివాస్, జితేందర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు....

## వెల్మకన్నె లో సర్పంచ్,పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం



**గట్టుప్పల్ మండలం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఈరోజు స్వీకారోత్సవం చేస్తున్న సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మన అభివృద్ధి మన గ్రామాలు ప్రతి ఒక గ్రామంలో ప్రతి సమస్య పైన పరిష్కార మార్గం చూడాలంటూ ప్రతి ఒక్క సర్పంచ్ అభ్యర్థులకు మునుగోడు క్యాంప్ కార్యాలయంలో సర్పంచ్ అభ్యర్థులకు చెప్పడం జరిగినది. అదేవిధంగా వెల్మకన్నె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించిన రావుల స్వప్న ఉప సర్పంచ్ గంగనుబోయిన మహేష్ వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ..వెల్మకన్నె గ్రామంలో ప్రతి సమస్య పైన అందరూ సమన్వయంగా గ్రామ కమిటీ గ్రామ సభలో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ గట్టుప్పల్ మండలంలో వెలమకన్నె గ్రామాన్ని ప్రథమ స్థానానికి తీసుకురావాలని కోరుతున్నాం వెల్మకన్నె ప్రజలు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు...

## నూతన సర్పంచ్లను మరియు పాలకవర్గాన్ని సన్మానించిన : నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!



**మునుగోడు నియోజకవర్గం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం,మునుగోడు మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు మరియు వారి పాలకవర్గం ల ప్రమాణస్వీకార కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసి, హాజరై శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసిన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత... ఈ కార్యక్రమంలో వారితోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## మానవత్వం ఉన్న వాళ్ళకి పదవి ఉండాలి పదవి ఉన్నవాళ్ళకి మానవత్వం ఉండాలి...

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**




**నారాయణపురం మండలం డిసెంబర్ 22 (అఖండ భూమి న్యూస్):** మానవత్వం ఉన్నవాళ్ళకి పదవి, పదవి ఉన్నవాళ్ళకు మానవత్వం ఉండాలని ఇప్పుడే నిష్కల్మషమైన ప్రజా సేవ చేస్తారని అన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...రాష్ట్రంలోనే అత్యధిక రెండవ మెజారిటీతో గెలిపించిన నారాయణపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై, నూతనంగా ఎన్నికైన సర్పంచి ఉపసర్పంచి వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు...అనంతరం ఏర్పాటుచేసిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు.. గెలిచిన ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.. నారాయణపూర్ లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేయడానికి నా పూర్తి సహకారం ఉంటుందన్నారు... పాలకవర్గాన్ని ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన నారాయణపురం ప్రజలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు...

# వ్యవస్థీకృతమైన పోలీసు హింస







దేశంలో జైళ్లు 5.70 లక్షలమంది ఖైదీలతో నిండిపోయాయి. గత దశాబ్దంలో ఖైదీల సంఖ్య 50శాతం కంటే పెరిగిపోగా, అనేక రాష్ట్రాల్లో ఉండాల్సిన దాని కంటే 200 శాతం ఎక్కువగా ఖైదీలు జైళ్లలో... 'దేశంలో జైళ్లు 5.70 లక్షలమంది ఖైదీలతో నిండిపోయాయి. గత దశాబ్దంలో ఖైదీల సంఖ్య 50శాతం కంటే పెరిగిపోగా, అనేక రాష్ట్రాల్లో ఉండాల్సిన దాని కంటే 200 శాతం ఎక్కువగా ఖైదీలు జైళ్లలో మగ్గిపోతున్నారు. నిద్రపోయేందుకు సరైన స్థలం కూడా దాదాపు 31శాతం ఖైదీలకు లభించడం లేదు. మొత్తంగా 20శాతానికి పైగా ఖైదీలు మూడేళ్లకు పైగా విచారణ లేకుండా మగ్గిపోతున్నారు. జైళ్లలో 30శాతం పైగా సిబ్బంది పోస్టులు ఖాళీలు ఉన్నాయి.' మంగళవారంనాడు ఢిల్లీలో విడుదలైన 'ఇండియా జస్టిస్' రిపోర్ట్ సారాంశమిది. మాజీ న్యాయమూర్తులు, న్యాయనిపుణులు, పలు పౌర సంస్థలు కలిసి రూపొందించిన నివేదిక ఇది. దేశంలో నేర న్యాయవ్యవస్థ తీరుతెన్నులను అది వెల్లడించింది. రూల్ ఆఫ్ లా అమలు చేయడంలో భారతదేశం 142 దేశాల్లో 77వ స్థానంలో ఉన్నది! నేర న్యాయవ్యవస్థను అమలు చేయడంలో 89వ స్థానంలో ఉన్నది!! భారతదేశంలో నేరాలను అదుపు చేయడంలో ఫోరెన్సిక్ సైన్స్, కృత్రిమ మేధ (ఏఐ) వంటి టెక్నాలజీలను సమర్థంగా ఉపయోగిస్తున్నామని, ప్రజలకు న్యాయాన్ని సకాలంలో సంతృప్తికరంగా అందించేందుకు కృషి చేస్తున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం నాడు అఖిల భారత ఫోరెన్సిక్ సైన్స్ సమ్మిట్‌లో ప్రసంగిస్తూ అన్నారు. కేంద్ర హోంమంత్రి మాటలకూ, ఆచరణలో కనిపిస్తున్న దానికీ పొంతన లేదు. తాను మాట్లాడిన ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలోనే 50శాతానికి పైగా ఖాళీలు ఉన్న విషయం ఆయనకు తెలియనిది కాదు. జైళ్లు నిండిపోకుండా ఉండాలంటే, ప్రజలకు సకాలంలో న్యాయం అందాలంటే న్యాయ వ్యవస్థ సరిగా పనిచేయాలి. కాని దేశంలో హై కోర్టులు, జిల్లా కోర్టుల్లో 5.1 కోట్ల మేరకు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సగటున మూడేళ్లకు పైగా 61 శాతం కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. 1987లో లా కమిషన్ దేశంలో ప్రతి పదిలక్షల మందికి కనీసం 50 మంది న్యాయమూర్తులు ఉండాలని తెలిపింది. కాని ఏ రాష్ట్రంలోనూ ఈ పరిస్థితి లేదు. ప్రతి పదిలక్షల మందికీ కేవలం 15 మంది న్యాయమూర్తులే ఉన్నారు. జిల్లా కోర్టుల్లో ప్రతి జడ్జిపైనా 2200 కేసుల భారం ఉంది. ఈ పరిస్థితి మూలంగా క్రింది కోర్టుల్లో మూడేళ్లకు మించిన పెండింగ్ కేసులు 25 నుంచి 45 శాతానికి పెరిగిపోయాయి. బిహార్‌లో అయితే క్రింది కోర్టుల్లో 71 శాతం కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. హైకోర్టుల్లో ఈ పరిస్థితి ఇంతకంటే ఘోరంగా ఉన్నది. దేశంలోని 25 హైకోర్టుల్లో అయిదేళ్లకు మించి పెండింగ్‌లో ఉన్న కేసులు 51 శాతానికి పై మాటే. సుప్రీంకోర్టులో అయితే 81వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దేశం అత్యాధునిక ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు పొందాలంటే నేర న్యాయవ్యవస్థ, రూల్ ఆఫ్ లా సక్రమంగా ఉండడం ముఖ్యం. ఒక దేశం అభివృద్ధి చెందిందని చెప్పేందుకు కేవలం ఆర్థిక ప్రగతి మాత్రమే కొలమానం కాదు. సామాజిక శాంతి, అందరికీ సమాన న్యాయం కూడా అభివృద్ధికి కొలమానాలే. కాని ఇక్కడ ప్రజలకు సకాలంలో న్యాయం అందడం అనేది ఒక సుదూర స్వప్నంగా మిగిలిపోయింది. న్యాయం ఆలస్యం కావడం అంటే న్యాయాన్ని నిరాకరించడమే అన్నది ఒక నానుడి. కాని మన నేతలు ఎంత టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నా. కోర్టులు, పోలీసు స్టేషన్లకు వెళ్లిన వారికి మనం ఎన్ని దశాబ్దాలు వెనుకగా ఉన్నామో అర్థమవుతోంది. ప్రజలకు న్యాయం అందడమే కష్టమైనప్పుడు దళితులు, మైనారిటీలు, ఆదివాసీలు అన్న తేడా లేకుండా సమాన న్యాయం అందడానికి మనకు ఎంత కాలం పట్టాలి? దేశంలో పేరుకుపోయిన కేసులన్నీ పరిష్కారం కావాలంటే 324 సంవత్సరాలు పడుతుందని నీతీ ఆయోగ్ ఒక నివేదికలో పేర్కొంది. న్యాయవ్యవస్థలో మహిళలు, దళితులు, ఆదివాసీలు, బీసీల శాతం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. జిల్లా కోర్టుల్లో న్యాయమూర్తుల్లో కేవలం 14 శాతం మంది ఎస్సీలు కాగా హై కోర్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు చెందినవారు అయిదు శాతం మంది మాత్రమే ఉన్నారు. బీసీలు కేవలం 25.6 శాతం మంది మాత్రమే. న్యాయవ్యవస్థ వేగంగా న్యాయం అందించకపోవడానికి న్యాయమూర్తుల సంఖ్య, మౌలిక సదుపాయాలు లేకపోవడం కారణమైతే, ప్రజలు చట్టం, న్యాయం పట్ల నమ్మకం కోల్పోవడానికి పోలీసు వ్యవస్థ కూడా కారణం. భారతదేశంలో పోలీసింగ్ పరిస్థితిపై కామన్ కాజ్, లోక్‌నీతి%-%సీఎస్‌డీఎస్ వారం రోజుల క్రితం విడుదల చేసిన నివేదిక అనేక పచ్చి నిజాలను వెలికితీసింది. దేశంలోని 8వేల మంది పోలీసులను ఈ సంస్థలు ప్రశ్నించి నివేదికను రూపొందించాయి. దేశంలో నేరాలను పరిష్కరించాలంటే చట్టవ్యతిరేకంగా బలప్రయోగం చేయడమే సరైనదని పోలీసుల్లో అత్యధికులు భావిస్తున్నారని ఈ నివేదిక వెల్లడించింది. వారికి రూల్ ఆఫ్ లా అన్నా, నిబంధనలు పాటించడమన్నా లెక్కలేదని తెలిపింది. సమాచారం రాబట్టాలంటే హింస తప్పదని సగానికి పైగా పోలీసులు చెప్పారని వెల్లడించింది. వ్యవస్థ నేరస్థులను రక్షిస్తుందని ఈ నివేదిక తెలిపింది. ప్రజల్లో భయం ఉండాలంటే బలప్రయోగం తప్పదని 55 శాతం మంది పోలీసులు చెప్పారని, సీరియస్ కేసుల్లో థర్డ్ డిగ్రీ ప్రయోగించాల్సిందేనని 30శాతం మంది సమర్థించుకున్నారని, చిన్ననేరాలకు కూడా హింసించకపోతే నిజాలు బయటకురావని 9శాతం మంది పోలీసులు చెప్పారని తెలిపింది. అరెస్టుకు నిబంధనల ప్రకారం వ్యవహరించాలంటే ప్రతిసారీ సాధ్యం కాదని 24శాతం మంది పోలీసులు అంగీకరించారని తెలిపింది. పోలీసుల ప్రతాపానికి గురైన వారిలో అత్యధికులు దళితులు, ముస్లింలు, ఆదివాసీలు, మురికివాడల్లో నివసించేవారే కావడం గమనార్హం. దీంతో చట్టాలు ఎవరికి అనుకూలంగా పనిచేస్తున్నాయో అర్థమవుతుంది. ఎలాంటి ఫోరెన్సిక్ నైపుణ్యం లేకుండానే డాక్టర్లు వైద్యపరీక్షలు చేయడం, మెజిస్ట్రేట్లు తరుచూ మౌన ప్రేక్షకులుగా ఉండిపోవడం సహజ పరిణామం. ఎన్‌సీఆర్‌బీ డేటా ప్రకారమే 2011–2022ల మధ్య పోలీసు కస్టడీలో 1107 మంది మరణించారు. కాని ఒక్క పోలీసు అధికారికి కూడా శిక్షపడలేదు అసలు భారత న్యాయవ్యవస్థనే పోలీసు హింస కమ్మి వేసిందని, టెక్నాలజీ, ఏఐ గురించి ఎంత మాట్లాడుకున్నా ఒక రకంగా పోలీసు హింస అనేది దేశంలో వ్యవస్థీకృతంగా మారిందని వ్యాఖ్యానించింది. భారత రాజ్యాంగం పోలీసు కస్టడీలో హింసాకాండను పూర్తిగా నిషేధించింది. నాగరిక సమాజంలో న్యాయం. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలు ప్రధానం. హింస అనేది ఆటవిక సంస్కృతిని ప్రతిబింబించడమే కాదు, మానవ సంబంధాలను హరించివేస్తుంది. సమాజంలో అన్ని వర్గాలకు చట్టం ?సమరీతిలో వర్తించాలంటే పోలీసులు వృత్తి నైపుణ్యం, జవాబుదారీతనంతో వ్యవహరించాలి. హింసాకాండకు వ్యతిరేకంగా అనేక దేశాలు అంతర్జాతీయ ఒడంబడికలకు అనుగుణంగా చట్టాలు చేసినప్పటికీ మన దేశం మాత్రం ఈ విషయంలో పెద్ద పట్టింపు లేకుండా వ్యవహరిస్తోంది. హింస, చట్టవ్యతిరేక హత్యలకు రాజకీయ వ్యవస్థలు ప్రోద్బలం కలిగించడమే ఇందుకు కారణం. ఈ క్రమంలో మానవ హక్కుల సంఘాలు కూడా కోరలు లేని నామమాత్ర సంస్థలుగా మిగిలిపోయాయి. 1997లో డికె బసు వర్సెస్ ఆఫ్ స్టేట్ ఆఫ్ బెంగాల్ కేసులో సుప్రీంకోర్టు పోలీసు కస్టడీలో హింసాకాండ, మరణాలు పెరిగిపోతున్నాయని పేర్కొంది. పోలీసు కస్టడీలో హింసాకాండ మానవ హక్కులను పూర్తిగా హరించి వేసి మనిషి ఉనికికే ముప్పుగా మారిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఎన్వీ రమణ ఒక సందర్భంలో వ్యాఖ్యానించారు. దాదాపు 19 సంవత్సరాల క్రితం సుప్రీంకోర్టు పోలీసు సంస్కరణలపై సమగ్రమైన తీర్పు నిచ్చింది. కాని ఇంతవరకూ ఈ సంస్కరణలపై ఏ ప్రభుత్వమూ దృష్టి సారించలేదు. ఈ సంస్కరణలు కావాలని సుప్రీంకోర్టులో పోరాడిన ఉత్తరప్రదేశ్ మాజీ డీజీపీ ప్రకాశ్‌సింగ్ పోలీసులు, రాజకీయ నాయకులు పరస్పరం ఆధారపడడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని వ్యాఖ్యానించారు. పోలీసులు లేకుండా రాజ్యం కోరలు లేనిదవుతుందని అన్నారు. రాజకీయ నాయకులు పోలీసులు తమ అడుగులకు మడుగులొత్తాలని, తమ రాజకీయ ఎజెండా అమలు చేయాలని అనుకుంటారని, పోలీసులపై రాజకీయనేతల పెత్తనం లేకుండా కొంత స్వతంత్రత ఏర్పర్చడం అవసరమని అన్నారు. పోలీసుల శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతల నుంచి దర్యాప్తు బాధ్యతలను వేరు చేయాలని చెప్పిన సుప్రీంకోర్టు, వారు జవాబుదారీగా వ్యవహరించేందుకు అనేక ప్రతిపాదనలూ చేసింది. డీజీపీలను తాత్కాలికంగా నియమించకుండా యూపీఎస్సీ ద్వారా నియమించాలని తెలిపింది. డీజీపీలకు నిర్దిష్టంగా రెండేళ్ల కాలపరిమితిని విధించి రాజకీయ జోక్యం లేకుండా చూడాలని, బదిలీలు, పోస్టింగులు పోలీసు ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డుకు అప్పగించాలని, పోలీసులపై ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, కేంద్ర స్థాయిలో జాతీయ సెక్యూరిటీ కమిషన్ నియమించి నియామకాల బాధ్యతలు అప్పగించాలని తెలిపింది. ఈ సూచనలేవీ ప్రభుత్వాలు పాటించడం లేదని, అనేక రాష్ట్రాల్లో నిబంధలను ఉల్లంఘించి పోలీసులను నియమిస్తున్నారని, ఈ నియామకాల్లో తీవ్రమైన అవినీతి జరుగుతోందని ఇటీవల ప్రముఖ న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, దుష్యంత్ దవే సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. తాము మే నెలలో పోలీసు సంస్కరణలపై దృష్టి సారిస్తామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా చెప్పారు. అప్పటికి ఆయన పదవీవిరమణ చేస్తారు. ఆ తర్వాత కొత్త సీజే ఈ తీర్పులపై దృష్టిసారిస్తారో కాలగర్భంలో కలిపివేస్తారో చెప్పలేం. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో కనీసం మూడో స్థానానికి చేరాలనుకుంటున్న భారతదేశం ఆ దేశాల్లో ఉన్న ప్రమాణాలకు అనుగుణంగా న్యాయ, భద్రతా వ్యవస్థలను సంస్కరించుకోకపోతే అభివృద్ధికి అర్థం లేనట్లే.

# ప్రచ్ఛన్న హస్తం కాదు, అది ప్రజల పిడికిలి!








బంగ్లాదేశ్ ఏర్పడిన రోజులు మసకగా అయినా గుర్తున్నవారికి, ఆ దేశపు అర్ధశతాబ్ది స్వతంత్ర ప్రయాణం విచారం కలిగిస్తుంది. బ్రిటిష్ వలసపాలన నాటినుంచి బెంగాల్ మీద ప్రయోగాలు... బంగ్లాదేశ్ ఏర్పడిన రోజులు మసకగా అయినా గుర్తున్నవారికి, ఆ దేశపు అర్ధశతాబ్ది స్వతంత్ర ప్రయాణం విచారం కలిగిస్తుంది. బ్రిటిష్ వలసపాలన నాటినుంచి బెంగాల్ మీద ప్రయోగాలు జరుగుతూనే ఉన్నాయి. మొగ్గ తొడుగుతున్న జాతీయోద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి బెంగాల్‌ను చీల్చినప్పుడు తీవ్రంగా ప్రతిఘటించిన ప్రజలు, తరువాత దేశవిభజన సమయంలో తామే మతప్రాతిపదికగా వేరయ్యారు, నెత్తుటి వరదలుగా కలహించుకున్నారు. పాకిస్థాన్ దుష్పరిపాలన, వివక్షలతో విసిగిపోయిన తూర్పు పాకిస్థాన్ భాషా ప్రాతిపదికన తిరుగుబాటు చేసి బంగ్లాదేశ్ అయింది. దేశం ఏర్పడిన నాలుగేళ్లకే ఆయన సైన్యం చేతిలో హత్యకు గురి అయ్యారు. నాటి నుంచి సైనిక పాలనలు, హత్యలు, అడపాదడపా ఎన్నికలు, తిరిగి కూల్చివేతలతో సంక్షోభంలోనే బంగ్లాదేశ్ ప్రయాణిస్తూ వచ్చింది. వీటన్నిటి మధ్యనే అనేక తరాల ప్రజలు జీవనం సాగించారు, కొంత పురోగతి పొందారు, అప్పుడప్పుడు నిస్పృహ చెందారు, పోరాడారు, అణచివేతలు ఎదుర్కొన్నారు. తాజాగా ఇప్పుడు అక్కడ జరిగిన పరిణామంలో, మొదటిసారిగా, జనసామాన్యం తమ గొంతు బలంగా వినిపించే, తమ అభీష్టాన్ని నెరవేర్చుకునే ప్రయత్నం చేసింది. క్రూరమైన నియంతృత్వాన్ని చెలాయించి, బతుకుజీవుడా అంటూ భారత్‌కు పారిపోయిన షేక్ హసీనా, బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు, బంగబంధు ముజిబుర్ రెహమాన్ కుమార్తె కావడం విషాదం. ఈమె సమకూర్చుకున్న అప్రదిష్ట, తండ్రి స్మారకాల మీద కూడా దాడులకు కారణమయింది. పొరుగింటికి నిప్పు అంటుకున్నప్పుడు, అందులోని మనుషులకు ఏమి జరిగిందో అన్న ఆవేదనతో పాటు, అది తమ ఇంటిని కూడా కాలుస్తుందేమోనన్న భయం కూడా ఇరుగింటివారికి కలుగుతుంది. బంగ్లాదేశ్ పరిణామాల విషయంలో భారత్ కలవరానికి అర్థం ఉంది. హింసా విధ్వంసాలు ఎటు మలుపు తిరుగుతాయో, ఫలితంగా దేశంలోకి శరణార్థులు వెల్లువలా వచ్చిపడతారేమో, అన్న ఆందోళనలు కలగడంలో ఆశ్చర్యం లేదు. ఇక, దక్షిణాసియా, గ్లోబల్ రాజకీయాల నేపథ్యంలో అర్థం చేసుకోవలసిన అంశాలు మరికొన్ని ఉన్నాయి. షేక్ హసీనా భారత్‌తో స్నేహసంబంధాలలో ఉండేవారు. ఆమె చిరకాల ప్రత్యర్థి ఖలీదా జియా భారత్ వ్యతిరేక ధోరణిలో ఉండేవారు. ఈశాన్య భారతంలోని తిరుగుబాటు దారులకు ఖలీదా ఆశ్రయం ఇచ్చి ప్రోత్సహించేవారు. పాకిస్థాన్, చైనా, అమెరికాలతో స్నేహంగా ఉండేవారు. మిలిటెంట్ ఇస్లామ్ వాదం ప్రభావం బంగ్లాదేశ్ మీద కూడా పడింది. ఆ వైపు నుంచి కూడా భారతదేశానికి సమస్య ఏర్పడింది. మిలిటెంట్లను హసీనా అదుపు చేసినంతగా, ఖలీదా చేయలేదు. బలహీనంగా ఉన్న బంగ్లాదేశ్‌ను తమ అదుపులోకి తెచ్చుకోవడానికి చైనా చిరకాలంగా ప్రయత్నిస్తోంది. తానే బలహీనపడిపోయి ఉన్న పాకిస్థాన్ ఇంకా పాత పరాభవాన్ని మరచిపోలేక, సైన్యం ద్వారా, కొన్ని రాజకీయ మత సంస్థల ద్వారా తన ప్రభావాన్ని వేస్తోంది. చైనా, పాక్ ఈ విషయంలో పరస్పరం సహకరించుకుంటున్నాయని భారత్ భావిస్తోంది. సుదూరాన ఉన్న అమెరికాకు, దక్షిణాసియా ఎంతో కీలకమయిన ప్రాంతం. చైనాను అదుపు చేసే స్నేహాల కోసం, స్థావరాల కోసం వెదుకుతూ వస్తోంది. తమ సైనిక కేంద్రం పెడతామని అమెరికా అడిగిందని, అందుకు తాను అంగీకరించలేదని హసీనా ఈ మధ్య అన్నారు. చైనాను బలహీనపరచాలనే అమెరికా ప్రాజెక్టులో చేతులు కలపడానికి ఉత్సాహపడుతున్నప్పటికీ, ఉపఖండ భూభాగం మీద అమెరికాకు చోటు ఇచ్చే ప్రతిపాదనకు మాత్రం భారత్ అంగీకరించదు. మరి బంగ్లాదేశ్ విషయంలో భారత్ ఏమి కోరుకుంటోంది? అక్కడి ప్రజలకు రుచించని సాహస నిర్ణయాలేవీ తీసుకోవాలనుకోదు. హసీనాకు తాత్కాలిక ప్రాతిపదికన ఆశ్రయం ఇచ్చాము కానీ, ఆమెను ఇక్కడే కొనసాగించే ఉద్దేశం లేదని భారత విదేశాంగ మంత్రి సూచిస్తూనే ఉన్నారు. అక్కడి పరిస్థితులు చక్కబడాలని కోరుకోవడంతో పాటు, కొత్తగా ఏర్పడే తాత్కాలిక ప్రభుత్వంలో భారత వ్యతిరేక శక్తులది పైచేయి కాగూడదని ఆశిస్తోంది, బహుశా అందుకు ప్రయత్నం కూడా చేస్తూ ఉండవచ్చు. ఇక్కడ భారత వ్యతిరేక శక్తులంటే, జమాతే ఇస్లామీ, ఖలీదాజియా నాయకత్వంలోని బిఎన్‌పి, అక్కడి సైన్యంలోని చైనా, పాకిస్థాన్ అనుకూల అధికారులు! అవామీలీగ్ కార్యకర్తలుగా, నాయకులుగా ఉన్న హిందువులు రాజకీయ కారణాల వల్లే లక్ష్యంగా మారారు. హింసను విరమించుకోవాలని ఉద్యమనాయకులు, వివిధ రాజకీయనేతలు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు. హసీనా వ్యతిరేక పోరాటంలో ముందుభాగాన ఉన్న విద్యార్థి నాయకులు, సైనిక పాలనకు తాము వ్యతిరేకమని, విశ్వసనీయత ఉన్న ప్రజారంగ వ్యక్తి ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరడం విశేషం. వారు కోరినట్టుగానే నోబెల్ బహుమతి గ్రహీత, సూక్ష్మపొదుపు ఉద్యమాన్ని నిర్వహించిన మహమ్మద్ యూనస్ బంగ్లా ప్రభుత్వ బాధ్యతలు చేపట్టబోతున్నారు. హసీనా ప్రభుత్వం వల్ల తీవ్రమైన వేధింపులను ఎదుర్కొన్న యూనస్ పశ్చిమదేశాలకు అనుకూలుడని చెబుతారు. భారత్‌తో సత్సంబంధాలు ఎంతటి కీలకమైనవో యూనస్‌కు తెలుసును కాబట్టి, ఆయన వైఖరి సానుకూలంగా ఉండవచ్చునని భారత్ ఆశిస్తోంది. భారత్‌తో స్నేహంగా ఉండడంతో పాటు, షేక్ హసీనా హయాం లౌకిక విధానాలతో కొనసాగింది. మత ఉద్రిక్తతలు చాలా తక్కువ. వస్త్ర పరిశ్రమకు ప్రపంచంలో మార్కెట్‌ను విస్తరింపజేసి, దేశంలో ఉపాధిని పెంచారు. దీర్ఘకాలం 'సుస్థిరత' కొనసాగింది. ఇవన్నీ నిజమే కావచ్చు. కానీ, 17 కోట్ల జనాభాలో 3 కోట్లమంది నిరుద్యోగులు. బంగ్లాదేశ్ కరెన్సీ 'టాకా' విలువ 28 శాతం తగ్గింది. మూడేళ్లలో విదేశీమారక నిల్వలు 44 శాతం తగ్గాయి. 2021లో 5.51 శాతం ఉన్న ద్రవ్యోల్బణం 2024లో 9.73 శాతానికి చేరింది. వీటన్నిటి ప్రతిఫలనాలు జనజీవనంలో వ్యక్తమయ్యాయి. ప్రజలు తమ అవసరాలను, అసమ్మతిని చెప్పుకోవడానికి ఆస్కారం లేకుండా పోయింది. ప్రతిపక్షం అణగారిపోయింది. నిర్బంధం తారస్థాయికి చేరింది. అక్రమనిర్బంధాలు, చట్టవ్యతిరేక కాల్చివేతలు ప్రపంచ ప్రఖ్యాతి పొందాయి. తమ అసహనానికి ప్రాతినిధ్యం వహించే రాజకీయ శక్తే లేకపోయిన ప్రజలు తామే వీధుల్లోకి వచ్చారు. ఇందుకు ఏ కుట్రా, ప్రచ్ఛన్నహస్తమూ అవసరం లేదు. హసీనా, బంగ్లా పాలకవర్గాలూ చేజేతులా తెచ్చుకున్న దుస్థితే ఇది. భారత ప్రతిపక్షాలు బుధవారం నాడు పార్లమెంటులో బంగ్లా పరిణామాలు ఇస్తున్న రాజకీయ సందేశాన్ని వక్కాణించాయి. భారతదేశంలోని రాజకీయార్థిక పరిస్థితులను బంగ్లా పరిణామాలతో పోల్చారు. పైపైన అంతా బాగానే కనిపిస్తున్నా, లోలోపల ముదురుతున్న సంక్షోభాన్ని గుర్తించకపోతే, భారత ప్రభుత్వానికి కూడా ముప్పు తప్పదన్నట్టు వారు హెచ్చరించారు. మరి ఎందుకు, ఘనత వహించిన ప్రసార, సమాచార సాధనాలు, బంగ్లాదేశ్‌లో జరుగుతున్నదంతా భారత్‌కు వ్యతిరేకంగానే అన్నట్టుగా, హసీనా అపరాధం ఏమీ లేనట్టుగా చిత్రిస్తున్నాయి? ఇస్లామిస్టు అరాచకశక్తుల ఇష్టారాజ్యం నడుస్తోందని, హిందువుల మీద హత్యాకాండ జరుగుతోందని ఇంటెలిజెన్స్ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ చానెళ్లు ఎందుకు ప్రసారాలు చేస్తూ భయపెడుతున్నాయో తెలియడంలేదు. యూనస్ చేతికి ప్రభుత్వం వచ్చినంత మాత్రాన, మంత్రం వేసినట్టు పరిస్థితి మారిపోదు. రేపటికి పరిస్థితులు మారి, విచ్ఛిన్న శక్తులు దేశాన్ని అతలాకుతలం చేసే హింసకు పాల్పడవచ్చు, చెప్పలేము. కానీ, ఇప్పటికి అయితే, బంగ్లాదేశ్‌లో చాలా వేగంగా పరిస్థితులు కుదురుకుంటున్నాయి. గురువారం నాడు తాత్కాలిక ప్రభుత్వం ప్రమాణం తరువాత, శాంతిభద్రతలు సాపేక్షంగా మెరుగుపడే ఒక వాతావరణం ఏర్పడుతుంది. మౌలిక జీవన పరిస్థితులు మెరుగుపడితే తప్ప, అశాంతి తగ్గదు. ఆ దిశగా ప్రయాణం మొదలయిందని ఒక సూచన వ్యక్తమైతే ప్రజలు సహనంతో ఎదురుచూస్తారు. తమ బెంగాలీ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి పాకిస్థాన్‌తో తెగదెంపులు చేసుకున్నవారు బంగ్లాదేశీయులు. వారి జాతీయ గీతం 'అమర్ సోనార్ బంగ్లా' కర్త రవీంద్రనాథ్ ఠాగోర్. హసీనాకు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆందోళనకారులకు ప్రేరణ, ఉత్సాహం ఇచ్చిన పద్యం ద్విజేంద్రలాల్ రాయ్ 20వ శతాబ్ది తొలిసంవత్సరాలలో రాసిన "ధనో ధాన్యో పుష్పో భరా" అన్న బెంగాలీ గీతం. "ధనధాన్యాలతో, పుష్పాలతో నిండిన మాతృభూమీ, స్వప్నాలలో పుట్టి, స్మృతులతో నిండిన తల్లీ, నీవంటి నేల ఇంకెక్కడన్నా ఉందాబీ నా మాతృభూమీ, రాజ్యాలన్నిటికీ రాణీ".. అంటూ కీర్తించే ఈ పాటలో మాతృదేశం ఆనాటి ఉమ్మడి భారతదేశం. ఇప్పుడు బంగ్లాదేశ్‌ను ఉద్దేశించి కూడా అక్కడి పోరాటవాదులు అదే పాడుకుంటున్నారు. భాషతో, నేలతో ముడిపడిన ఆ మమకారాన్ని బంగ్లాదేశ్ కొనసాగించి తీరుతుంది!ప్రచ్ఛన్న హస్తం కాదు, అది ప్రజల పిడికిలి!